26-01Pg1fBV:Layout 1 1/1/02 7:16 AM Page 1


**రిపబ్లిక్ డే శుభాకాంక్షలు**

గణతంత్ర దినోత్సవం
సందర్భంగా
మా పాఠకులు, ప్రకటన
కర్తలు, ఏజెంట్లు,
శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ,
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 356, పేజీలు : 12 వెల : 6.50


**రాహుల్ గాంధీపై కేసు సిఐడికి బదలీ** 2లో

**కుటుంబ పార్టీలను ఓడించండి: ప్రధాని మోడీ**






## రూ.3,119 కోట్లతో సెల్ టవర్లు

### గిరిజన శివారు ప్రాంతాలకు నెట్‌వర్క్ విస్తరణ: సిఎం జగన్



**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన,ఆదివాసీ ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లో 300 4జి సెల్‌టవర్స్‌ను క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్ గురువారం ప్రారంభించారు గిరిజన.ఆదివాసి శివారు ప్రాంతాల్లో సమర్ధవంతమైన టెలికాం సేవలు అందించేందుకు ఎయిర్‌టెల్ ఆధ్వర్యంలో 136,జియో ఆధ్వర్యంలో 164 టవర్లు ఏర్పాటు చేసారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 246,పార్వతీపురం మన్యం జిల్లాలో 44,ప్రకాశం జిల్లాలో 4,ఏలూరులో 3,శ్రీకాకుళంలో 2,కాకినాడలో 1 టవర్ ఏర్పాటయ్యాయి.ఈ సందర్భంగా వర్చువల్ సమావేశంలో గిరిజన ప్రాంతాల జిల్లా కలెక్టరేట్‌లనుంచి,ఇతర ప్రాంతాలను సిఎం జగన్ ఇంట్రాక్ట్ అయ్యారు.పలువురు తమకు టెలికమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినందుకు సిఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.సిఎం జగన్ మాట్లాడుతూ ఇవాళ 300టవర్లు,జూన్‌లో 100 టవర్లు ఏర్పాటు చేసారన్నారు.దాదాపు రూ.400 కోట్లు ఖర్చు ఇందుకు చేసారన్నారు. 400టవర్లు ఏర్పాటు ద్వారా 2.42లక్షల మందికి ఉపయోగకరమన్నారు ఇవాళ ఏర్పాటుచేసిన టవర్లుద్వారా 2లక్షల మందికి ఉపయోగం అన్నారు. మొత్తంగా కలిపి 2887 టవర్లును ఏర్పాటు చేస్తున్నారు.మొత్తంగా రూ.3,119 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.టవర్లు అవసరమైన భూములను వెంటనే అప్పగించడం జరిగిందన్నారు. 5,549 గ్రామాలకు పూర్తిమెబైల్ టెలికాం సేవలు అందుతాయన్నారు. అత్యంత మారుమూల ప్రాంతాల నెట్‌వర్క్‌పరిధిలోకి వస్తాయన్నారు. సమాచార సంబంధాలు బాగా మెరుగు పడతాయన్నారు.ఈ ప్రాంతాలకు పథకాల అమలు మరింత సులభతరం అవుతుందన్నారు.వేగంగా,పారదర్శకంగా పనులు ముందుకు సాగుతాయన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకెలు, ≫2



చిరంజీవి వెంకయ్యనాయుడు ఉమామహేశ్వరి

## 132 మందికి 'పద్మ' పురస్కారాలు

### చిరంజీవి, వెంకయ్యలకు పద్మవిభూషణ్

### 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ

**న్యూఢిల్లీ, జనవరి 25:** వివిధరంగాల్లో సేవలందించిన నిష్ణాతులకు కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులుప్రకటించింది. కళలు, సాంస్కృతికం, ప్రజావ్యవహారాలు, వైద్యరంగం సామాజిక సేవల రంగాల్లో అనితరసాధ్యమైన సేవలందించినందుకుగాను వివిధ రంగాల ప్రముఖులకు ఈ అవార్డులు లభించాయి. గణతంత్ర దినోతనసవం వేళ కేంద్ర ప్రభుత్వంపద్మపురస్కారాలను కూడా ప్రకటించడం విశేషం. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతోపాటు ఐదుగురిని కేంద్రం పద్మవిభూషణ్‌తో గౌరవించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పురస్కారాలు ప్రకటించగా వీటిలో ఐదుగురికి పద్మవిభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. దేశ అత్యున్నత పురసానకరమైన భారత రతన్నను బీహార్ జననాయక్ మాజీ సీఎం కర్పూరిఠాకూర్‌కు మరణానంతరం ప్రకటించిన సంగతి తెలిసిందే. పద్మవిభూషణగా తమిళనాడునుంచి వైజయంతిమాల బాలి, ఎపి నుంచి కొణిదెల చిరంజీవి కళారంగంలోను, ≫2



గురువారం కాకినాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

## బాబు, జగన్‌ల వల్లే ఈ దుస్థితి

### పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్రం ఇలా అభివృద్ధి లేకుండా దయనీయ స్థితిలో ఉంది అంటే చంద్రబాబు, జగన్ అన్నే కారణమని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రమైన కాకినాడలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నా కుటుంబాన్ని చీల్చింది అని పెద్ద మాటలు మాట్లాడారు జగన్ ≫2

## మన వారసత్వ సంపద 'అయోధ్య'


### గణతంత్ర దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 25:** చరిత్రాత్మకమైన అయోధ్యరామమందిర ప్రారంభోత్సవంభారత నాగరికత వారసత్వ సంపదకు చిహ్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే కాకుండా న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి కూడా ఈ అయోధ్య రామమందిర నిర్మాణం స్పష్టంచేస్తుందన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి జాతికి సందేశం ఇచ్చారు. ప్రపంచదేశాలన్నింటికంటే నేడు భారత్‌లో సొంత ఇల్లులేని ≫2

## 27 నుంచి సిఎం జిల్లాల పర్యటన

**విజయవాడ జనవరి 25 ప్రభాతవార్త :** మొత్తం 26 జిల్లాలకు కలిపి ఐదు బహిరంగ సభల ఏర్పాటు. భీమిలిలో తొలి బహిరంగ సభ ఏర్పాటు. ఫిబ్రవరి 10లోపు అన్నిసభలు పూర్తయ్యేలా షెడ్యూల్ ఖరారైనట్లు పార్టీ వర్గాల వెల్లడి. సిఎం జగన్మోహన్ రెడ్డి 27నుంచి జిల్లాల్లో పర్యటించనున్నారు. బహిరంగ సభల్లో పాల్గొనడంతోపాటు కేడర్‌తో సమావేశాలు నిర్వహిస్తారు. కొన్ని జిల్లాలకు కలిపి ఒకే చోటు బహిరంగ సభఏర్పాటు చేయడం అనంతరం జిల్లాల వారీగా కార్య కర్తలతో సమావేశమయ్యేలా జగన్ పర్యటన షెడ్యూల్ ఖరారుచేశారు. 27న ఉత్తరాంధ్రలోని భీమిలిలో తొలి బహిరంగ సభ జరుగుతుంది. మొత్తం 26జిల్లాలకు కలిపి అయిదుచోట్ల బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 10లోగా అన్ని సభలను పూర్తి చేసేలా షెడ్యూల్ ఖరారైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



గణతంత్ర దినోత్సవంకోసం ఢిల్లీలో రిహార్సల్స్ నిర్వహిస్తున్న దృశ్యం

# 31న మంత్రిమండలి సమావేశం

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రి మండలి సమావేశం ఈ నెల 31వ తేదిన బుధవారం 11గంటలకు జరుగుతుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులకు యువో నోటు ద్వారా సమాచారం తెలిపారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.పలు సంక్షేమ పథకాలు.,నూతన పథకాలపై

ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు.వచ్చే నెల మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అంశంపైన ఈ సమావేశంలో చర్చకు రావొచ్చు,ఇప్పటికే ప్రభుత్వ శాఖలన్నింటి నుంచి ఆర్దికశాఖ ప్రతిపాదనలను కోరింది.అమలవుతున్న సంక్షేమ పథకాల చివరి విడుత చెల్లింపు తేదిలపైన మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తారు.

# రాహుల్ గాంధీపై కేసు.. సిఐడికి బదలీ

**గువాహాటి, జనవరి 25:** కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అస్సోంలో నిర్వహించిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో ఇటీవల ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం విదితమే. దీంతో రాహుల్ సహా ఇతర నేతపై రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా దీన్ని సిఐడికి బదిలీ చేశారు. ఈ వ్యవహారంలో సమగ్రమైన దర్యాప్తు కోసం కేసును సిఐడికి అప్పగిస్తున్నట్లు రాష్ట్ర డిజి వెల్లడించారు. ఇటీవల రాహుల్ యాత్ర గువాహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా ఈ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో ఈ యాత్ర చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అందుకు బదులుగా బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. ఈ క్రమంలోనే యాత్ర నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు బారికేడ్లను అడ్డుపెట్టారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో పోలీసులు, పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. సమూహాన్ని రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. యాత్ర పేరుతో అస్సోంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడమే కాంగ్రెస్ ఉద్దేశమని, లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీని అరెస్టు చేస్తామని సిఎం పేర్కొన్నారు.

# బాబు, జగన్‌ల వల్లే ఈ దుస్థితి

≫ అన్న దేవుడే గుణపాఠం చెప్తారు, ఇవ్వాళ వైఎస్ఆర్ కుటుంబం చీలింది అంటే అది చేతులారా చేసుకున్నది జగన్ అన్న గారే అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్‌రెడ్డి పార్టీ ఇబ్బందిలో ఉంటే 18 మంది రాజీనామాలు చేసి జగన్ అన్న వైపు నిలబడితే అధికారంలోకి వచ్చాక మంత్రులను చేస్తా అన్నారు. ఇవ్వాళ వాళ్లలో ఎంతమంది మంత్రులుగా ఉన్నారు అని షర్మిల ప్రశ్నించారు. వాళ్ళ రాజీనామాలు చేస్తే అమ్మ, నేను వాళ్ళ కోసం తిరిగాం. వాళ్ళ గెలుపు కోసం పాటు పడ్డాం. వాళ్ళను గెలిపించాం. వైఎస్ఆర్సీపీ కష్టాల్లో ఉందని నన్ను పాదయాత్ర చేయమన్నారు. నా ఇంటిని, పిల్లలను పక్కన పెట్టి ఎండనక, వాననక రోడ్ల మీదనే ఉన్నా ఆ తర్వాత సమైక్య యాత్ర కోసం అడిగితే ప్రజల బాగు కోసమే కదా అని ఆ యాత్ర కూడా చేశా.. తెలంగాణలో కూడా ఓదార్పు యాత్ర చేశా.. ఎప్పుడు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడ కుండా అడగగా నిలబడ్డా ఎందుకు అని అడగకుండా, స్వలాభం చూడకుండా, నిస్వార్థంగా ఏది అడిగితే అది చేశా .మిమ్మల్ని గెలిపించా. జగన్ మోహనరెడ్డి ముఖ్య మంత్రి అయ్యారు. ఆ తర్వాత జగన్ మోహనరెడ్డి వేరే మనిషిగా మారిపోయాడు అని షర్మిల ఆవేదన వ్యక్తంచేశారు. నాకువ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా భరించాను అనుకున్నాను. తాను మంచి ముఖ్యమంత్రి అయితే చాలు. వైఎస్ఆర్ పేరు ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్నా. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ బిజెపికి బానిసలుగా మారారు. బిజెపికి ఒక్క ఎమ్మెల్యే లేదు, ఎంపి లేదు అయినా ఏపీలో బిజెపి రాజ్యం ఏలుతుంది. జగన్ ఆయన పార్టీని, రాష్ట్రాన్ని బిజెపి దగ్గర తాకట్టు పెట్టాడు. పోలవరం ప్రాజెక్టు వైఎస్ఆర్ డ్రీమ్ ప్రాజెక్టు అంతకుముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైఎస్ఆర్ చేశారు. వైఎస్సార్ 2004లో ముఖ్యమంత్రి అయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారు. వైఎస్సార్ హయాంలో 4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారు. 8లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 12 లక్షలఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్సార్ మరణించిన తర్వాత టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశాయని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదాఇచ్చింది. బాబు అధికారంలోకి వచ్చాక అంచనా వ్యయం 30వేల కోట్లకు పెంచారే తప్ప ఉపయోగం లేదని వైఎస్సార్ పనితీరు మీలో కనిపిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారు.వైఎస్సార్ ప్రజల మనిషి. ప్రజల మధ్యే బ్రతికారు ఇప్పుడు ఉన్నది ఒక నియంత. పెద్ద పెద్ద కోటలు కట్టుకున్నారు. ప్రజలకు కనపడరు. ఎమ్మెల్యేలను కలవరు. మీరా రాజశేఖరరెడ్డి వారసులు అని షర్మిల జగన్‌ను పరోక్షంగా ప్రశ్నించారు.ఎంతో మంది త్యాగాలు చేస్తే మీరు ముఖ్యమంత్రి అయ్యారు. నా అనుకున్న వాళ్లను అందర్నీ దూరం చేశారు.నన్ను నాకు నిర్ణయించింది ప్రజల మధ్య ఉండాలని. నన్ను కాంగ్రెస్ ఏపికి వెళ్ల మంటే పని చేయాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ బిజెపి చేస్తున్న తెరవెనక రాజకీయాలను చూస్తు కున్నా. ప్రజలకు జరుగుతుంది అన్యాయం కాబట్టి నేను ఇక్కడ పని చేయాలని అనుకున్నా. ఇది వ్యక్తి గత నిర్ణయం కానే కాదు. నా వ్యక్తిగత నిర్ణయం అయితే 2019లోనే తీసుకున్న ఈ నిర్ణయంతో నేను టార్గెట్ అవుతా అని తెలుసు. నన్ను ఎటాక్ చేస్తారని తెలుసు. నా కుటుంబం నిట్ట నిలువునా చీలుతుంది అని తెలుసు. అయినా నేను తీసుకున్న నిర్ణయం ప్రజల కోసమేనని షర్మిలారెడ్డి అన్నారు.



గురువారం ఓటర్లు దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# ప్రజాస్వామ్య పరిరక్షణ అస్త్రం ఓటు

## గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జనవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటు అనేది విలువ కట్టలేని పరికరమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఈ సాధనంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సుస్థిరమై ఆలోచన విధానంతో ఓటును వినియోగించుకోవడం వల్ల, మనం ఆశించిన ప్రయోజనాలను సాధించవచ్చునన్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారితో ఆయన ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగం నిర్దేశించిన ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.పలువురు యువ ఓటర్లుకు గుర్తింపు కార్డులు,నమోదు ప్రక్రియపై విశేషంగా అవగాహన కల్పించిన కృష్ణాజిల్లా కలెక్టర్ ఢిల్లీరావుతో సహా పలు ఉన్నతాధికారులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీరు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి గమనాన్ని నిర్దేశించడంలో పౌరులంతా బాధ్యతను నెరవేర్చాలన్నారు. సామాజిక ఆర్దిక ప్రగతిని నిర్దేశించే విధానాలు సక్రమంగా ఉండాలంటే పౌరులు తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు అనేది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సద్వినియోగం చేసుకోవాల న్నారు. రాజ్యాంగ నిర్దేశిత పౌర బాధ్యత కలిగి ఉండాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ట పునాదులు కలిగిఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ జాతి నిర్మాణంలో ఓటు కీలకమైన అంశమని తెలిపారు.ఏపీలో 4.08 కోట్ల మంది ఓటర్లు ఉన్నారన్నారు.2024 తుది జాబితా నాటికి 18-19 ఏళ్ళ వయస్సున్న కొత్త ఓటర్లు 5.07లక్షలని వివరించారు.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమన్నారు. ఓటరుగా నమోదు కావడం ఎంత ముఖ్యమో,ఆ హక్కును వినియోగించకుకోవడం అత్యంత కీలకమన్నారు.యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# 'పద్మ' పురస్కారాలు

≫ ప్రజావ్యవహారాలపరంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, బీహార్‌కు చెందిన సామాజిక సేవకుడు బిందేశ్వర్‌పాఠక్, తమిళనాడునుంచి కళారంగంలో పద్మసుబ్రహ్మాణ్యంలు ఎంపికయ్యారు. అలాగే పద్మభూషణులుగా కేరళనుంచి ఎం ఫాతిమా బీవీ, సాహిత్యం విద్య జర్నలిజంలో మహారాష్ట్రకు చెందిన హర్మస్‌జీ ఎన్‌కామా, బెంగాల్‌నుంచి కళారంగంలో మిథున్ చక్రవర్తి, వాణిజ్యం పరిశ్రమలనుంచి కర్ణాటకకు చెందిన సీతారామ్ జిందాల్, తైవాన్‌కు చెందిన యువాంగ్ లీయు, మహారాష్ట్రకు చెందిన అశ్విన్ బాలచంద్‌మెహతా, ప్రజావ్యవహారాల్లో సత్యబ్రత ముఖర్జీ బెంగాల్‌నుంచి ఎంపికయ్యారు. ముఖర్జీకి మరణానంతరం ఈ పురస్కారం అందిస్తున్నారు. మహారాష్ట్రనుంచి ప్రజావ్యవహారాల్లో రామ్‌నాయక్, వైద్యపరంగా గుజరాత్ నుంచి తేజస్ మధుసూధన్‌పటేల్, కేరళనుంచి ఓలంచేరి రాజగోపాల్, మహారాష్ట్రనుంచి దత్తాత్రేన యఅంబాదాస్‌మయాలు, లడ్డాక్‌నుంచి తోగ్దాన్ రిన్‌పోచే, మహారాష్ట్రనుంచి ప్యారేలాల్‌శర్మ, బీహార్‌నుంచి చంద్రేశ్వర్‌ప్రసాద్ ఠాకూర్, ప్రముఖగాయని ఉషా ఉతప్, మరణానంతరం ప్రముఖ తమిళనటుడు కెప్టెన్ విజయ్‌కాంత్, మహారాష్ట్రకు చెందిన జర్నలిస్టు కుందన్ వ్యాస్‌కు లభించాయి. కాగా తొలుత అన్‌సంగ్ హీరోస్‌పేరిట 34 మందికి పద్మశ్రీ అవార్డులుప్రకటించగా వీరిలో తెలుగు రాష్టాలకు చెందిన పలువురు కళాకారులున్నారు. ఎపిలోని తూర్పుగోదావరిజిల్లా కపిలేశ్వరపురానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి, తెలంగాణలో నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన బుర్రవీణ వాయిద్యకారుడు దాసరి కొండప్ప, జనగామకు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డుల వరించాయి. పద్మశ్రీ అవార్డుల జాబితా విడుదలయ్యాయి. కళారంగంలో పద్మశ్రీ అవార్డులపరంగా డి.ఉమామహేశ్వరి(ఎపి, తెలంగాణనుంచి గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప రా.స్థాన్‌కు చెందిన జానకీలాల్, ఒడిశాకు చెందిన గోపీనాథ్ స్వైన్, త్రిపురకు చెందిన స్మృతిరేఖచక్మా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఓంప్రకాష్‌శర్మ, కేరళనుంచి నారాయణన్ ఈపీ, ఒడిశానుంచి భాగబత్‌ప్రధాన్, పశ్చిమబెంగాల్‌నుంచి సనాతన్‌రుద్రపాల్,తమిళనాడునుంచి భద్రప్పన్ ఎం, సిక్కింనుంచి మచిహన్‌సాసా ,బీహార్‌నుంచి శాంతిదేవీ పాసవాన్, శివన్‌పాసవాన్, బెంగాల్‌నుంచి రతన్‌కహార్, బీహార్‌నుంచి అశోక్‌కుమార్ బిశ్వాస్, కేరళనుంచి బాలకృష్ణన్ సాథనమ్ పుథియ వీతిల్, ఉత్తరప్రదేశ్‌నుంచి బాబూరామ్ యాదవ్, బెంగాల్‌నుంచి నేపాల్‌చంద్రసూత్రదార్‌లు ఎంపికయ్యారు. ఇక సామాజిక సేవారంగంలో కర్ణాటకనుంచి సోమన్న, అస్సాంనుంచి పార్బతి బారువా, ఛత్తీస్‌గఢ్‌నుంచి జగేశ్వర్‌యాదవ్, జార్ఖండ్‌నుంచి చామి ముర్మ, హరియాణానుంచి గుర్విందర్‌సింగ్, పశ్చిమబెంగాల్‌నుంచి దుఖు మాఝీ, మిజోరంనుంచి సంగ్థాన్‌కిమాలు ఎంపికయానయరు. ఇక వైద్యరంగంలో ఛత్తీస్‌ఘడ్‌నుంచి హేమచంద్ మాంఝీ, గుజరాత్‌నుంచి యజ్దీమాణెక్‌షా ఇటాలియా, కర్ణాటకనుంచి ప్రేమ్‌ధన్‌రాజ్, మహారాష్ట్రనుంచి ఉదయ్‌విశ్వనాథ్‌దేశ్‌పాండేలు ఎంపికయ్యారు. ఇతర రంగాలపరంగా యనుంగ్ జామెహ్‌లెగో, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాంనుంచి సర్వేశ్వర్ బాసుమతరి, కేరళనుంచి సతనయనారాయణ బెలేరి, అండమాన్ నికోబార్‌నుంచి కె.చెల్లమ్మాళ్‌లు ఎంపికయ్యారు.

# రూ.3,119కోట్లతో సెల్ టవర్లు

≫ విలేజీ క్లినిక్స్, ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ఇవన్ని కుడా గ్రామ రూపురేఖలను మారుస్తాయన్నారు.ఈ ప్రాంతంలో టెలికాం సేవలు కారణంగా ఇవి మరింత బలోపేతంగా నడుస్తాయన్నారు. భవిష్యత్తులో 4 జీ సేవలను 5 జీసేవలుగా రిలయెన్స్ అప్‌గ్రేడ్ చేస్తుంది,ఆయా పల్లెల్లో గ్రామ సచివాలయాలు, ఆర్డీకేలు,విలేజీ క్లినిక్స్, ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికి మరింత కనెక్టివిటీ మెరుగైన నాణ్యతత్తో అంతర్జాల సేవలు అందుతాయి. దీంతో పాటు విద్యార్థులకు ఇ-లెర్నింగ్ అందుబాటులోకి వస్తాయి.ఆరోగ్య సేవలు మరింత మెరుగ్గా అందుతాయి.ఆర్థికంగాను ఆయా ప్రాంతాలకు మరింత లబ్ది చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో సెల్ సర్వీసులు లేని 5,459 ఆవాసాలకు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖలతో మాట్లాడుకుని, మార్గదర్శకాలను సులభతరం చేసుకుని, సెల్‌టవర్లు ఏర్పాటు కార్యక్రమాన్ని వేగవంతం చేసే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఈ వ్యవస్థకు అవసనమైన మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ వ్యవస్థలో అంతర్భాగంగానే టవర్స్‌ను ఏర్పాటు చేసి 4జీ సేవలను గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వచ్చిన సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ అందరికి అభినందనలు తెలిపారు, కేంద్ర ప్రభుత్వ టెలీ కమ్యూనికేషన్స్ విభాగానికి, జియోకు,ఎయిర్‌టెల్,బీఎస్ఎన్ఎల్ అందరికి సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా,వైద్యం,వ్యవసాయం,పారిశ్రామిక రంగాల్లో మనం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు.మహిళలందరి సంక్షేమానికి చర్యలు తీసుకున్నామన్నారు.ఈ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించాలంటే సాంకేతికంగా మనం అభివృద్ధి సాధించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు.అందుకే ఎక్కడో శివారుల్లో ఉన్న గ్రామాల్లో సైతం ప్రతి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో అంతర్జాల సేవలు విస్తరించామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కడ ఎటువంటి మార్కెటింగ్ డిమాండ్ ఉందో గుర్తించ వచ్చునన్నారు.

# మన వారసత్వ సంపద 'అయోధ్య'

≫ కుటుంబాలు అత్యంత తక్కువగా ఉండటం మనకు గర్వకారణమని సంక్షేమపథకాలు ప్రపంచంలో ఏదేశంలోనూ లేనివిధంగా అమలు అవుతున్నాయని గుర్తుచేసారు. భారత రత్న అవార్డు పొందిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు మూర్మునివాళులర్పించారు. సామాజిక న్యాయంకోసం ఆయన అవిశ్రాంతంగాపోరాడారని కొనియాడారు వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జీవితం అంకితంచేసిన నేత ఠాకూర్ అని అన్నారు. భారత దేశం ప్రజాస్వామ్యానికి తల్లివంటిదని పేర్కొన్న రాష్ట్రపతి పాశ్చాత్యప్రజాస్వామ్య భావన కంటే భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పురాతనమైనదని అన్నారు. భారత్ ప్రస్తుతం అమృత్‌కాల్‌దశలో ఉన్నదని పేర్కొన్న ముర్ము దేశాన్ని కొత్తశిఖరాలకు తీసుకెళ్లే సువర్ణావకాశం దేశప్రజలకు ఉన్నదన్నారు. మనలక్ష్యాలను సాధించడంలోప్రతిపౌరుడి సహకారం చాలా కీలకమని ఆమె అన్నారు. కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్‌పైనా రాష్ట్రపతి ప్రస్తావించారు. టెక్నాలజీ మన జీవితంలో ఎలా సింహభాగం అయిందో కూడా చెప్పారు. అమృత్‌కాల్ కాలం అపూర్వమైన సాంకేతిక మార్పుల కాలం అని పేర్కొన్న ద్రౌపదిముర్ము కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్ వంటిసాంకేతిక పురోగతులు మన దైనందిన జీవితంలో కీలకభాగం అవుతున్నాయన్నారు. యువత కొత్త సరిహద్దులను అన్వేషిస్తోందని వారి మార్గంనుంచి అడ్డంకులు తొలగించేందుకు పూర్తిసామర్థ్యం వెలికితీసేందుకు మనం చేయగలిగినంతా చేయాలని యువతను మరింతగా ప్రోత్సహించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వర్ధమాన్ మహావీర్,సామ్రాట్ అశోక, మహాత్మాగాంధీల భోదనలను ప్రతి ఒక్కరూ మననంచేసుకోవాలని కోరారు. అయోధ్యరామమందిరం ప్రనారంభోతనసవం భవిష్యత్తు చరిత్రకారులకు కరదీపికగా ఉంటుందని అన్నారు. ప్రపంచదేశాలకుధీటుగా ప్రతిష్టాత్మకంగా భారత్‌లో జి20 సదస్సును నిర్వహించామని, వ్యూహాత్మక భాగస్వామ్యంతోపాటు దౌత్యబంధాలను కూడా మరింత పటిష్టంచేసుకోగలిగామన్నారు. దక్షిణాదిప్రపంచ వాణిగా భారత్ నిలిచిందని, ఆఫ్రికా ఖండానికి జి20 కూటమిలో భాగస్వామ్యం భారత్ వేదికగానే జరిగిందని పేర్కొన్నారు. సంక్షేమపథకాలను అమలుచేయడమే కాకుండా కేంద్రప్రభుత్వం వాటి అమలును మరింత విస్తరించిందని అన్నారు. అభివృద్ధిపథంలోభారత్ శరవేగంగా ముందుకుపోతున్నదని, మన స్థూల దేశీయోత్పత్తి వృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. 2024లో భారత్ అగ్రరాజ్యాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకున్నదన్నారు. నిరుపేదలసంక్షేమానికి ప్రాధాన్యత పెరిగిందని, 81 కోట్లమందికి ఐదేళ్లపాటు ఉచిత బియ్యం పంపిణీ దేశంలోని సంక్షేమపథకాల్లో అత్యంత పెద్దది అని ఆమె కొనియాడారు. ఇంటింటికి కుళాయి పథకం కింద దేశంలో రక్షితమంచినీటిని అందించగలుగుతున్నారని, ప్రజల కనీస అవసరాలు తీరిస్తే అభివృద్ధి మొదలవుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం వల్ల డిజిటల్ విభనను ఏకీకృతంచేస్తుందని, దేశవ్యాప్తంగా ఒకేవిధమైన విద్యావ్యవస్థను తీసుకువస్తున్నదన్నారు. దీనివల్ల విద్యకు నోచుకోని వర్గాలకు సైతం చేరువచేస్తున్నట్లయిందన్నారు. ఆయుష్మాన్ భారత్ స్కీం కింద అందరు లబ్దిదారులకు ఒకే గొడుగు కిందకు తెచ్చామని అందువల్ల కార్పొరేట్ వైద్యం పేదలకు సైతం చేరువ అయిందన్నారు. స్వేచ్ఛ సమానత్వం అనేది ఇపుడు సుసాధ్యం అవుతున్నదని, ఆదిత్య ఎల్‌వన్, చంద్రయాన్ వంటివిచేపట్టి మన అంతరిక్ష శాస్త్రపరిశోధనలు ప్రపంచంలోని అగ్రదేశాలకు ధీటుగా నిలిచాయని అన్నారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నారీశక్తి వందన్ అభియాన్ చట్టంతో మహిళా సాధికారతకు పరిపూర్ణత ఏర్పడిందన్నారు. సుపరిపాలన, సుస్థిర పాలనలో ఇపుడు మహిళల భాగస్వామ్యం కూడాపెరుగుతున్నదన్నారు. మహిళా భాగస్వామ్యం పెరుగుతున్న కొద్దీ అన్నిరంగాల అభివృద్ధిపరంగా మరింత ముందుకు పోతామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టంచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 26-01-2024, శుక్రవారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, పుష్య మాసం, ఉత్తరాయనం హేమంత ఋతువు, బహుళపక్షం బ.పాడ్యమి రా. 1.20,పుష్యమి ఉ.10.27, వ.రా. 12.37-2.23,దు.ఉ.9.04-9.49 2) మ.12.50-1.35, శ్రావణ కార్తె శుభసమయం ఉ.9.45-10.15 రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ తెలివితేటలు నైపుణ్యం ప్రదర్శించటానికి ఒక చక్కని అవకాశము మీ ముందుకు వస్తుంది.

**వృషభం :** కొనుగోలు అమ్మకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగ యత్నాలపై దృష్టిని సారిస్తారు.

**మిథునం :** ప్రశాంతంగా ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం వలన ఆర్థికంగా లాభపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లోటు పాట్లు తప్పక పోవచ్చు. వస్తులాభాలు.

**సింహం :** అనుకున్న కొన్ని కార్యక్రమాలు వాయిదా వేసుకోవలసి వస్తుంది. ధనలాభం.

**కన్య :** రావలసిన బాకీలు సమయానికి అందుతాయి. స్నేహితులతో కాలక్షేపం చేస్తారు.

**తుల :** మీ తెలివి తేటలు మీకన్నా ఇతరులకు ఎక్కువగా ఉపకరిస్తాయి. వైరాగ్య ధోరణిని అవలంబిస్తారు.

**వృశ్చికం :** మీ అనుభవం, సమర్థత మీ వృత్తి ఉద్యోగాలకు చక్కగా ఉపకరిస్తాయి. వాహన కొనుగోలు.

**ధనుస్సు :** బంధువుల నుండి ఆశించిన ఒక ఋణం గురించి వ్యతిరేక వార్తను వినవలసి ఉంటుంది. దైవదర్శనం.

**మకరం :** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలలో అనుకూలత బాగుంటుంది. రుణాలు తీరుస్తారు

**కుంభం :** సాధించింది కొంతైనా ఎంతో సాధించారనే ప్రచారం అధికంగా ఉంటుంది.

**మీనం :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు వెన్నుదన్నుగా నిలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:25/01/24

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:223 | DAY - KUIL SERIES Dr No:223 |
| 1st Prize Rs.100000/- 718707 | 1st Prize Rs.100000/- 544545 |
| 2nd Prize Rs.7000/- 11232 | 2nd Prize Rs.7000/- 37015 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00000 04336 20120 24606 37307 | 03224 09239 11422 23427 26770 |
| 39540 40970 58573 81674 97142 | 38267 50268 73180 76970 98582 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0361 0598 1238 4838 6152 6178 6888 | 0325 0627 4419 4589 4863 6735 7506 |
| 7570 7601 9283 | 7517 7617 9172 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0891 1677 2659 3635 4251 6213 7846 | 1268 1516 3812 4700 6231 6385 7144 |
| 8222 8322 9857 | 7200 8150 8367 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0209 1320 3366 4463 5734 7049 8398 | 0245 1673 3120 4452 6584 7746 8902 |
| 0373 1472 3424 4479 5753 7215 8417 | 0392 1803 3151 4493 6603 7846 8931 |
| 0409 1499 3559 4619 5946 7242 8467 | 0465 1851 3218 4732 6995 7865 8942 |
| 0696 1547 3667 4656 6146 7274 8474 | 0513 2069 3231 4841 7016 8055 8987 |
| 0838 1578 3668 4666 6402 7292 8832 | 0570 2146 3467 4963 7059 8093 9011 |
| 0839 1872 3673 4783 6447 7310 8948 | 0592 2266 3611 5028 7215 8227 9019 |
| 0950 2318 3684 4957 6453 7402 8987 | 0682 2302 3640 5666 7259 8297 9027 |
| 0955 2367 3782 4977 6559 7442 9227 | 0930 2380 3711 5946 7324 8310 9580 |
| 1040 2407 3975 5179 6595 7673 9343 | 0937 2402 3899 5968 7477 8363 9926 |
| 1075 2434 4000 5260 6603 7706 9677 | 1059 2430 3947 6024 7526 8487 9950 |
| 1094 2674 4008 5313 6614 7714 | 1172 2489 4092 6347 7553 8533 |
| 1117 2699 4199 5336 6794 7716 | 1317 2502 4149 6415 7562 8559 |
| 1122 2809 4364 5379 6797 7813 | 1480 2911 4163 6468 7594 8768 |
| 1267 3009 4379 5677 6821 7917 | 1549 2919 4322 6533 7628 8801 |
| 1270 3229 4383 5731 7042 8193 | 1616 3023 4441 6538 7684 8874 |

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:25/01/24

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:223 | DAY - DEAR SERIES Dr No:223 |
| 1st Prize Rs.100000/- 379573 | 1st Prize Rs.100000/- 273570 |
| 2nd Prize Rs.7000/- 28716 | 2nd Prize Rs.7000/- 76822 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04462 30103 42552 47784 66305 | 00893 08512 09994 14854 42431 |
| 69689 70258 72868 74623 87091 | 62441 65852 69857 72556 95950 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0212 1142 2046 2842 4484 6550 7190 | 0055 0110 0776 2882 4726 4871 6650 |
| 7220 8086 8982 | 6850 7504 7579 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0288 0822 1190 1290 2964 4338 4734 | 0213 0940 4629 5735 5919 6446 6514 |
| 8017 8445 9234 | 7987 8159 9708 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0070 1950 2980 4902 6246 7568 8666 | 0012 1658 2942 3899 5528 6968 8919 |
| 0102 2069 3006 4922 6285 7611 8702 | 0124 1807 3014 4002 5558 7163 8997 |
| 0322 2196 3044 5056 6328 7663 8842 | 0228 1835 3019 4038 5624 7200 9001 |
| 0541 2329 3269 5243 6338 7690 8986 | 0503 1963 3038 4099 5797 7221 9059 |
| 0578 2373 3337 5280 6416 7755 9170 | 0517 2110 3055 4204 5822 7279 9106 |
| 0651 2436 3350 5283 6574 7955 9230 | 0581 2127 3066 4431 5995 7303 9150 |
| 0788 2466 3351 5394 6694 8000 9706 | 0668 2270 3328 4511 6087 7340 9278 |
| 1051 2594 3364 5469 6954 8085 9842 | 0685 2346 3418 4840 6140 7393 9374 |
| 1100 2616 3474 5827 7006 8233 9927 | 0894 2393 3476 4946 6216 7567 9498 |
| 1289 2719 3579 5892 7118 8306 9938 | 0975 2581 3553 4983 6285 7589 9823 |
| 1365 2790 3642 5894 7228 8325 | 1087 2640 3592 5005 6422 7814 |
| 1422 2848 3876 5896 7470 8406 | 1372 2752 3665 5090 6647 7856 |
| 1697 2873 4093 5913 7475 8413 | 1412 2820 3855 5133 6829 8102 |
| 1702 2911 4535 6041 7518 8418 | 1510 2848 3866 5358 6891 8734 |
| 1735 2942 4879 6170 7567 8505 | 1617 2913 3867 5455 6928 8838 |

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:25/01/24

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:223 | DAY - VAIRAM SERIES Dr No:82 |
| 1st Prize Rs.100000/- 914176 | 1st Prize Rs.50000/- 173701 |
| 2nd Prize Rs.7000/- 05282 | 2nd Prize Rs.7000/- 81611 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05729 10904 25304 31740 38293 | 30535 31233 41590 41850 46483 |
| 46598 62932 74130 91570 93619 | 51155 53228 79407 87203 98303 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0838 1102 1350 2854 4717 4956 5670 | 1261 1580 2184 2851 3656 5166 5425 |
| 5999 6360 7902 | 5826 6446 7183 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3160 3599 3909 4336 4693 5577 6045 | 0950 1062 1280 1518 1578 2826 3185 |
| 6692 7324 9879 | 4896 6787 7261 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0122 1693 3241 4396 5396 6440 8509 | 0062 1669 3267 4445 5858 7422 9308 |
| 0242 1719 3588 4415 5552 6487 8622 | 0213 1678 3419 4684 6058 7794 9344 |
| 0374 1823 3604 4528 5649 6763 8732 | 0476 1813 3585 4734 6186 7864 9440 |
| 0389 1847 3632 4627 5691 6946 9192 | 0480 1815 3643 4778 6309 7945 9684 |
| 0420 1930 3663 4629 5694 7092 9458 | 0484 1820 3734 4902 6454 7968 9705 |
| 0586 2015 3810 4633 5748 7361 9502 | 0684 1995 3999 5063 6492 8275 9871 |
| 0661 2214 3825 4681 5797 7424 9655 | 0687 2068 4012 5113 6546 8296 9891 |
| 0675 2234 3930 4793 5808 7544 9672 | 0758 2415 4056 5147 6577 8403 9907 |
| 0706 2248 3933 4999 6030 7611 9842 | 1004 2441 4117 5173 6963 8860 9924 |
| 0830 2380 3954 5031 6078 7688 9881 | 1060 2713 4159 5215 7079 8916 9957 |
| 0958 2511 3960 5066 6174 7920 | 1183 2732 4172 5240 7086 8919 |
| 1246 2906 4141 5110 6213 7940 | 1460 2752 4177 5395 7098 9008 |
| 1327 3075 4157 5233 6226 8200 | 1500 2859 4247 5447 7255 9080 |
| 1328 3224 4200 5248 6241 8206 | 1538 3099 4404 5452 7332 9197 |
| 1660 3238 4319 5262 6334 8414 | 1562 3110 4414 5761 7367 9224 |

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:25/01/24

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:223 | DAY - MANI SERIES Dr No:82 |
| 1st Prize Rs.50000/- 633259 | 1st Prize Rs.50000/- 449387 |
| 2nd Prize Rs.7000/- 57439 | 2nd Prize Rs.7000/- 90448 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05441 09309 20171 30431 32263 | 00109 01460 07013 25388 64769 |
| 41842 53355 72408 74492 99810 | 64989 71412 71530 83909 99562 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0030 1869 3194 4417 6695 7767 9069 | 0110 0558 5451 5498 6367 6849 7614 |
| 9489 9844 9882 | 7790 8699 9441 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0112 1246 1288 1512 2027 2375 6094 | 0737 2059 2326 2367 4168 5884 6551 |
| 6413 7382 9468 | 7603 8185 9007 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1992 3300 5363 6842 8131 9432 | 0226 2387 4420 5582 6742 7762 9530 |
| 0069 2261 3353 5594 7088 8139 9502 | 0234 2478 4534 5741 6789 7767 9541 |
| 0090 2317 3387 5685 7091 8163 9558 | 0318 2795 4587 5777 6811 7800 9599 |
| 0176 2388 3512 5815 7105 8181 9569 | 0359 2805 4607 5881 6815 7853 9600 |
| 0292 2423 4048 5970 7207 8337 9593 | 0402 2957 4639 5929 6825 7861 9674 |
| 0378 2493 4300 6147 7295 8414 9699 | 0577 3096 4916 5998 6953 8558 9889 |
| 0435 2627 4433 6206 7619 8493 9704 | 0807 3110 4952 6014 6956 8862 9909 |
| 0483 2661 4434 6344 7665 8574 9747 | 0912 3311 4967 6019 7190 8933 9969 |
| 0552 2928 4437 6348 7911 8657 9873 | 1161 3482 5171 6020 7320 8976 9976 |
| 1123 2966 4586 6415 8006 8774 9990 | 1685 3531 5192 6025 7402 9077 9999 |
| 1145 3024 4594 6451 8017 9022 | 1745 3897 5341 6026 7408 9097 |
| 1204 3026 4772 6456 8029 9105 | 1844 4004 5368 6209 7533 9182 |
| 1251 3050 4925 6523 8030 9130 | 1889 4093 5394 6308 7598 9187 |
| 1669 3127 4946 6539 8120 9150 | 1997 4224 5477 6436 7628 9245 |
| 1894 3230 5084 6774 8130 9395 | 2327 4315 5504 6532 7629 9438 |

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:25/01/24

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:223 | DAY - VISHNU SERIES Dr No:223 |
| 1st Prize Rs.50000/- 923989 | 1st Prize Rs.50000/- 437506 |
| 2nd Prize Rs.7000/- 54627 | 2nd Prize Rs.7000/- 67919 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02175 25225 49695 53799 59334 | 03595 08670 13481 44330 51371 |
| 65512 67704 70662 72798 76005 | 56308 72125 85727 86170 89224 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0402 0990 3199 3494 4084 4949 6055 | 1441 2511 2980 3335 5704 6017 8000 |
| 6998 8051 8479 | 8538 9212 9861 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0054 0090 2338 2627 2906 3095 4156 | 1653 1886 1887 3987 4663 5750 7061 |
| 4908 4922 9555 | 7730 8713 9779 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1292 3194 5233 6824 8026 8826 | 0010 2456 3710 4471 6176 7803 9366 |
| 0116 1430 3331 5297 6859 8181 9103 | 0043 2583 3856 4494 6278 8019 9437 |
| 0168 1570 3388 5334 7005 8196 9229 | 0156 2657 3957 4659 6487 8151 9489 |
| 0320 1791 3408 5341 7087 8227 9230 | 0181 2761 3975 4662 6504 8191 9503 |
| 0330 1880 3460 5441 7127 8265 9291 | 0350 2849 3989 4800 6682 8209 9598 |
| 0349 1900 3509 5497 7196 8272 9381 | 0396 2920 4042 4844 6782 8497 9619 |
| 0766 1910 3804 5660 7329 8310 9462 | 0762 2967 4072 4912 6796 8589 9639 |
| 0822 2189 3935 5812 7607 8389 9561 | 0811 3001 4075 5059 6834 8598 9659 |
| 0846 2231 3967 5991 7669 8439 9918 | 1236 3009 4207 5088 6982 8935 9832 |
| 0869 2301 4318 6024 7706 8458 9966 | 1241 3305 4245 5096 6987 8988 9959 |
| 0888 2370 4414 6033 7822 8515 | 1366 3352 4268 5156 7192 9041 |
| 0988 2484 4492 6351 7857 8556 | 1416 3449 4363 5214 7355 9146 |
| 1037 2660 4800 6396 7877 8640 | 1591 3515 4402 5348 7407 9197 |
| 1143 3064 4808 6612 8002 8751 | 1791 3625 4456 5831 7606 9255 |
| 1234 3138 5116 6654 8024 8777 | 2259 3707 4463 5936 7693 9339 |

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:25/01/24

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:223 | DAY - LION SERIES Dr No:82 |
| 1st Prize Rs.50000/- 241501 | 1st Prize Rs.50000/- 262100 |
| 2nd Prize Rs.7000/- 74121 | 2nd Prize Rs.7000/- 51148 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17283 28663 39694 41936 52843 | 16618 27137 38527 38622 49821 |
| 63525 74637 85504 96170 96830 | 51973 62374 73959 84643 95199 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0877 1073 1179 1522 2477 3462 4958 | 1209 2547 3014 3171 3563 4740 5669 |
| 5377 6081 9326 | 5914 6375 8703 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0553 1092 1154 2117 3331 4417 4530 | 0914 1641 2221 2566 5069 6743 8230 |
| 5235 6410 9026 | 8913 9720 9881 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0175 1201 2927 4157 6026 7479 8843 | 0170 1612 2750 3748 5429 6880 8785 |
| 0349 1320 2974 4178 6028 7506 9235 | 0291 1635 2854 3860 5618 6983 8864 |
| 0365 1321 3059 4644 6334 7591 9414 | 0295 1770 2857 3898 5661 7225 8954 |
| 0370 1403 3069 4682 6361 7627 9436 | 0372 1844 2881 3938 5920 7393 9266 |
| 0392 1448 3114 4687 6380 7632 9453 | 0383 1907 3108 4012 5999 7521 9380 |
| 0617 1503 3130 4690 6441 7814 9688 | 0683 2054 3114 4131 6048 7575 9387 |
| 0716 1666 3295 4697 6585 7890 9714 | 0760 2095 3145 4216 6054 7727 9627 |
| 0763 1671 3371 4790 6819 7955 9843 | 0810 2131 3165 4415 6071 7752 9730 |
| 0773 1813 3428 4888 6824 7963 9865 | 0864 2140 3204 4489 6132 7777 9797 |
| 0786 1881 3437 4912 6972 8316 9914 | 1003 2321 3232 4572 6326 7795 9858 |
| 0832 2207 3713 4994 7076 8338 | 1066 2354 3435 4859 6385 7875 |
| 0850 2291 3847 5380 7121 8387 | 1275 2477 3455 5122 6516 8192 |
| 0857 2446 3892 5748 7204 8419 | 1400 2512 3525 5250 6623 8233 |
| 0960 2636 3992 5821 7441 8474 | 1554 2610 3545 5263 6766 8253 |
| 1150 2889 4154 6007 7442 8700 | 1572 2647 3713 5346 6851 8540 |

# పాడిపరిశ్రమ వృద్ధి రంగంలో స్త్రీలకు ప్రాధాన్యం

## 'వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో బీమా సౌకర్యం: సిఎం జగన్



**విజయవాడ, జనవరి25, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ అనుబంధరంగాల్లో స్త్రీల భాగస్వామ్యం వృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. వ్యవసాయంతో పాటుగా పాడిపరిశ్రమ,ఇతర అనుబంధ శాఖల్లో స్త్రీల కనబరిచే ఆసక్తిని ప్రభుత్వం గుర్తించింది.అందుకు అనుగుణంగా సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా జీవన క్రాంతి పథకంలో గ్రామీణ మహిళలను చేర్చనున్నది.సీఎం జగన్మోహనరెడ్డి ఈ అంశంలో అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన వ్యవసాయంలో రైతులు కీలక పాత్రను పోషిస్తున్న వాస్తవాన్ని గుర్తించాలని స్పష్టం చేసారు.వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లుగానే జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశంమన్నారు.రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు,సీఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబందించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పిస్తారు. మొత్తం మూడు విడతలుగా జీవన క్రాంతిపథకాన్ని అమలు చేస్తారు.ఇప్పటికే ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుంది.మరింత మంది లబ్ధిదారులను ఈ పథకం తీసుకుని రావాలని సీఎం జగన్ ఉద్దేశం.గతంలో వ్యవసాయ అనుబంధరంగాలపై ఇప్పటి వరకు ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించారని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వ హయంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయినట్లు ఆయన అధికారులకు వివరించారు.వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. చిత్తశుద్దితో పథకాలు చేపడితే ఎలా ఉంటాయన్న అనే అందుకు ఉదాహరణంగా మనం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశం అన్న విషయాన్ని గమనించాలన్నారు,వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా.. రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ధి వస్తుందనా న్నరు గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని ఉద్దేశంగా నిర్లక్ష్యం చేశాయని ఆయన పలు పర్యాయాలు ప్రస్తావించారు,. జగనన్న జీవక్రాంతి పథకాన్ని అమూల ఒప్పందం చేసుకోవడం ద్వారా పాడి రైతులకు, మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు. జగనన్న జీవక్రాంతి' పథకం ప్రారంభించామన్నారు..

మహిళలకు ఆర్థిక వనరులు పెరగాలని.చేయూత, ఆసరా పథకాల ద్వారా ప్రతి ఏటా ఇంచుమించుగా రూ.6000వేల కోట్లుకుపైగా అందిస్తున్నామన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పశువుల పెంపకంపై శిక్షణా కేంద్రాలు.తూర్పు గోదావరి జిల్లాలో అల్లానా ఫుడ్స్ కేంద్రం ఏర్పాటు చేయనున్నామన్నారు.రాష్ట్రంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్‌పై అల్లానా ఆసక్తిని కనబరుస్తోందన్నారు. వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు పశుకిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. మూడు విడతల్లో గొర్రెలు, మేకల యూనిట్లు పంపిణీ చేస్తాం. పశువుల సంరక్షణ బాధ్యత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉంటుంది. జగనన్న క్రాంతిపథకం అత్యంత తృప్తినిచ్చే పథకం అన్నారు. వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. కరువు,కాటకాలు వచ్చినా అవి ఆదుకుంటాయన్నారు. రైతన్నలకు అక్క చెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు.

# 29నుండి విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై బహిరంగ విచారణ



**తిరుపతి,జనవరి 25ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్‌పిడి సిఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన ఆర్థిక అవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 29వతేదీ నుండి 31వరకు మూడురోజులు రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ /ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. విశాఖపట్నంలోని ఏపిఇడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుండి ఈనెల 29,30,31 తేదీల్లో ఉదయం 10,30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ప్రత్యక్ష కార్యక్రమాన్ని వినియోగదారులు /అభ్యంతరదారులు లైవ్‌స్ట్రీమింగ్ లింక్‌ను సంప్రదించాలి. హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. ఎపి ఈఆర్‌సి.గవ్.ఇన్. కామ్/ఎపిఇ ఆర్‌సి పబ్లిక్‌హియరింగ్ ద్వారా వీక్షించవచ్చని తెలిపారు. ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టీస్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతర దారులు తమకు సమీపంలోని ఏపిఎస్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుండిగానీ, డివిజనల్ కార్యాలయాల నుండి పాల్గొనవచ్చన్నారు.టారిఫ్ ప్రతిపాదనలపై సలహాలు తెలియ జేయవచ్చన్నారు.

# కొండపై కల్యాణకట్టలో అనధికార తనిఖీలు



**తిరుమల,జనవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని ప్రధాన కల్యాణకట్టలో ఏక్‌నిరంజన్ తనకు సంబంధంలేని విభాగంలో తలదూర్చి పెత్తనం చలాయించడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. తోటి ఉద్యోగులను కించపరిచే విధంగా అక్కడ విధుల్లో ఉన్న వారిని తనిఖీల పేరుతో బెంబేలెత్తించారు. ఇంతకీ ఆ ఏక్‌నిరంజన్ కల్యాణకట్టలో పెత్తనం చేయాల్సిన అవసరం ఏముందనేది కూడా సంచలనంగా మారింది. ఈ ఏక్‌నిరంజన్ పెత్తనంతో టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెలుగుచూసింది. టిటిడిలో సీనియర్ అసిస్టెంట్‌గా చలామణి అవుతున్న ఏక్‌నిరంజన్ 2019లో జరిగిన ఉద్యోగుల బ్యాంకు ఎన్నికల్లో ఓడిపోయాడు. దీంతో ఆయన తన పెత్తనం లేకపోయిందని తన నాయకత్వంతో ఉద్యోగులపై పట్టుకోసం పాకులాడుతున్నాడు. సీనియర్‌అసిస్టెంట్ హోదాలో ఉన్న ఆ ఉద్యోగి తన క్రింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందితో కుటుంబసభ్యునిలా మెలగి, వారి సంక్షేమాన్ని పట్టించుకోవాల్సిన ఉద్యోగి ఏకంగా తన ఆధిపత్యం చలాయించడం కోసం తిరుమలలో తనకు సంబంధంలేని విభాగంలో తలదూర్చాడు. ఏకంగా అక్కడ విధుల్లో ఉన్న క్షురకులను పైకి లేపి తనిఖీలు చేయడంతో ఒక్కసారిగా ఉద్యోగులు బెంబేలెత్తిపోయారు. చేసేది ఏమీలేక ఆయన వికృతచేష్టలతో కల్యాణకట్టలో నాయీబ్రాహ్మణులను భయభ్రాంతులకు గురిచేశాడు. ఏడుకొండలవాడా గోవిందా గోవింద నామంతో తిరుమలకు వచ్చి తమ మొక్కులు తీర్చు కోవడంలో భాగంగా తలనీలాలు సమర్పించే భక్తులు తమకు తోచినంత గౌరవప్రదంగా ఇచ్చుకునే నగదుపై కన్నేశాడా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**
**రోడ్లు మరియు భవనముల శాఖ**

నిట్ నం.82/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 19.01.2024

(R&B) డివిజన్‌లో 1 పని నిమిత్తం రూ.20.00 లక్షల మొత్తానికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ చేయుటకు తేది: 25.01.2024 @ మ.3.00 గం. నుండి 31.01.2024 మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), విశాఖపట్నం @ అనకాపల్లి

DIPR.No.12592/CL/Advt/1/1/2022-23, తేది: 25.01.2024



**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 05th February 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 24-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VISAKHAPATNAM | ADARI POLI MALI SATYANARAYANA | 4085502 | 1 | 134248.59 | 36 |
| 2 | VISAKHAPATNAM | MUTTA SRINIVAS RAO | 7399573 | 1 | 81091.79 | 16.6 |
| 3 | GAJUWAKA | MAMIDI SRINIVASARAO | 4607747 | 2 | 691719.71 | 146.4 |
| 4 | CHODAVARAM | BAGGU SATYA CHANDRA SEKHAR | 4417161 | 3 | 318990.76 | 72.62 |
| 5 | CHODAVARAM | PAMU RAMESH | 4419668 | 1 | 46044.19 | 9.42 |
| 6 | CHODAVARAM | PALLA KALYAN | 4545615 | 5 | 665087.6 | 146.27 |
| 7 | CHODAVARAM | GUMMUDU DEVI VARA LAKSHMI | 7532108 | 2 | 536712.53 | 110.65 |
| 8 | CHODAVARAM | PILLA JAGADEESH | 7715564 | 1 | 12699.44 | 2.8 |
| 9 | PEDAGUMMALURU - ADDAROAD | VADAMADULA TATARAO | 7399917 | 4 | 563592 | 119.8 |
| 10 | SABBAVARAM | DESETTY LEELA CHINNA SRIDHAR RAO | 4088297 | 1 | 285149.86 | 58.1 |
| 11 | SABBAVARAM | BOBBARI KANNARAO | 4371767 | 2 | 658875.28 | 135.9 |
| 12 | SABBAVARAM | MADABATHULA SUSHMA | 4399968 | 1 | 100071.84 | 20.3 |
| 13 | SABBAVARAM | SAMMANGI LAXMI PARAVATHI | 4619587 | 1 | 133616.39 | 28.3 |
| 14 | SABBAVARAM | PALISETTY SURESH RAJ KUMAR | 7600032 | 1 | 148200.12 | 31.4 |
| 15 | SABBAVARAM | VOMMI SURI APPARAO | 7655563 | 4 | 284042.96 | 59.2 |
| 16 | VADLAPUDI | VIJJYPU SATYANARAYANA | 7718751 | 1 | 225221.77 | 45.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

VISHAKHAPATNAM | 26 January 2024


# ఇకపై జగన్ కుటుంబ సభ్యులకూ భారీ భద్రత

**విజయవాడ,జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి** :ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల కోసం ఏపీలో ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువచ్చారు.దీని కోసం తీసుకొచ్చిన ఏపీ స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ యాక్ట్ 2023కు ఆమోదముద్ర వేయడంతో చట్టరూపం దాల్చింది.చట్టం అమల్లోకి వచ్చినట్టు హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్తా నోటిఫికేషన్ విడుదల చేశారు.ప్రస్తుతం ఉన్న సీఎం సెక్యూరిటీ వింగ్ తో పాటు అదనంగా సీఎం భద్రత కోసం స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ద్వారా ముఖ్యమంత్రి,భార్య, భర్త,తల్లితండ్రులు, పిల్లలకు పూర్తిస్థాయి భద్రత కల్పిస్తారు.సీఎం నివాసం వద్ద,రోడ్డు,రైలు,వాయు,జల మార్గాల్లో ప్రయాణించేటప్పుడు,నడక సమయంలో వారికి భద్రత ఉంటుంది.ఇతర రాష్ట్రాల్లో ఉన్నప్పుడే కాకుండా విదేశాల్లో ఉన్నప్పుడు కూడా భద్రత కల్పిస్తారు.ప్రస్తుతం జగన్ కుమార్తెలు విదేశాల్లో చదువుతున్నారు.ఈచట్టం ప్రకారం విదేశాల్లో ఉన్న జగన్ కుమార్తెలిద్దరికీ అక్కడ భద్రతను కల్పిస్తారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చును భరిస్తుంది.

# 'ఎన్నికలకు సిద్ధం' టైటిల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి బొత్స, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి సుబ్బారెడ్డి




**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి** సార్వత్రిక ఎన్నికల సమరానికి వైఎస్సార్ సిద్ధమైంది. ఈనెల 27 నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ సందర్భంగా భీమిలిలో తొలిక్యాడర్ సమావేశం గురువారం నిర్వహించారు. ఎన్నికల శంఖారావం సభను సిద్ధం టైటిల్‌తో అభివర్ణించారు. సిద్ధం టైటిల్ పోస్టర్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి వైవీ సుబ్బారెడ్డిలు ఆవిష్కరించారు. దీంతోపాటు సిద్ధం థీమ్ పాటను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న భీమిలిలో సీఎం జగన్‌తో తొలిక్యాడర్ సమావేశం జరగబోతోందన్నారు.ఎన్నికల వేళ మొదట ఉత్తరాంధ్రలో ఉన్న పార్టీ కేడర్‌ను సమయాత్తం చేస్తున్నామన్నారు. సిఎం జగన్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. రాష్ట్రంలో ఉన్న దుష్ట శక్తులను ఎలా ఎదుర్కోవాలో ఈ సభలో సీఎం చెబుతారన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ఎంత అభివృద్ధి చేశామో, సంక్షేమం కార్యక్రమాలు చేశామో వివరిస్తారని ఆయన తెలిపారు. సీఎం మాట చెబుతున్నానను, మేము చేసిన మంచిని చూసే మళ్లీ మాకు అవకాశం ఇవ్వండి అని చెప్పారన్నారు. ఏ రాజకీయ నాయకుడు ఇలా చెప్పడం చూడలేదన్నారు. ఓటు లేని వ్యక్తులు ఈ రాష్ట్రంలోకి వచ్చి రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ రాష్ట్రానికి సంబంధంలేని వాళ్లు ఎలా ఉద్ధరిస్తారని చెబితే ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఎన్నికలలో భాగంగా 34 నియోజకవర్గాల కార్యకర్తలు, గృహ సారథులు పాల్గొంటారని పార్టీ సమన్వయకర్త వైవీ .సుబ్బారెడ్డి చెప్పారు. 27న జరిగే సభలో ఈనాలుగున్నర ఏళ్లల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేసిన పాలనను కార్యకర్తలకు తెలియజేస్తామన్నారు. ఎన్నికల తరుణంలో సీఎం జగన్ పై , ప్రభుత్వంపై పక్క రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చేస్తున్న కుట్రలను కార్యకర్తలకు తెలియజేయడానికి ఈ సభలను ఏర్పాటు చేస్తున్నామనా న్నరు. మొదట సభను ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఈ ప్రాంతంలో ఎక్కుకవగా ఉన్నారనే బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సభకు రెండున్నర లక్షల నుంచి మూడు లక్షల వరకు కార్యకర్తలు హాజరవుతారని అంచనా వేస్తున్నామని ఆయన చెప్పారు. వైస్సార్ చనిపోయినప్పుడు ఉన్న పరిస్థితులు అందరికీ తెలుసునని, అలాంటి పార్టీలో షర్మిల ఉందని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాంటి కాంగ్రెస్‌లో ఉండి విమర్శలు చేయడం సరైనది కాదని ఆయన హితవు పలికారు. కుటుంబ విషయాలను ఇలా సమావేశాల్లో పెట్టడం ఆమెకే తెలియాలని, చంద్రబాబు స్క్రిప్ట్ చదవి అబద్ధాలు చెబుతున్నారని ఆయన విమర్శించారు.



# ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జనవరి 25 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తూర్పు రాయలసీమ ( చిత్తూరు,ప్రకాశం, నెల్లూరు) పట్టభద్రుల ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఎన్నికయా ్యరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అసోసియేషన్‌లో 300కు పైచిలుకు కాలేజీలు సభ్యత్వాలు పొంది ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తమ అసోసియేషన్ తగు సలహాలు, సూచనలు అందిస్తుందన్నారు.ప్రైవేట్ ఇంజపీరింగ్ కాలేజీ యాజమాన్యాల సమస్యలపై ప్రభుత్వంతో సమన్వయకర్తగా అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. ఈ పదవి ద్వారా తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. సభ్యుల సహకారంతో రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్ను కున్నందుకు సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అధైర్యపడొద్దు.. కార్యకర్తల కుటుంబాలను ఓదార్చిన నారా భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 25, ప్రభాతవార్త:** టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. చంద్రబాబు అరెస్టుతో తట్టుకోలేక చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబాలను ఓదార్చేందుకు తలపెట్టిన ఈ యాత్ర జిల్లాలో ఏవిధమైన హంగామా లేకుండా బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్యపడొద్దని కుటుంబ సభ్యుల కెప్పుడూ పార్టీ అండగా ఉంటుందని ఆయా కుటుంబాలకు భరోసా ఇచ్చారు. అమలాపురం, పి.గన్నవరం, రాజోలు, మండపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ యాత్ర నిర్వహించి, చనిపోయిన కార్యకర్తల చిత్ర పటాల వద్ద పూలు సమర్పించి వారి మృతికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తమ వంతు సహాయంగా ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపేణా అందజేశారు. అమలాపురం నియోజకవర్గ పరిధి ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో కార్యకర్త సలాది విశ్వనాథం కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో గతేడాది అక్టోబర్ 20న గుండెపోటుతో విశ్వనాథం ( 58) మరణించినట్లు వెల్లడించారు. కన్నీరు మున్నీరైన విశ్వనాథం కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలు అడిగి భువనేశ్వరి తెలుసుకున్నారు. అలాగే అల్లవరం మండలం రెల్లుగడ్డ గ్రామంలో కార్యకర్త నడిపల్లి పల్లంరాజు కుటుంబాన్ని కూడా ఆమె పరామర్శించారు. పల్లంరాజు (77) అక్టోబర్ 1వ తేదీన మరణించారు. అంతకుముందు పి.గన్నవరం నియోజకవర్గం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి అయినవిల్లి మండలం ఎస్.మూలపొలంలో టిడిపి సీనియర్ నాయకుడు, ఎస్.మూలపొలం ఉపసర్పంచ్ మోరంపూడి మీరా సాహెబ్ మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

# 'కోటి' మెట్రిక్ టన్నుల బెరైటీస్ నిల్వల విక్రయానికి జగన్ సర్కార్ నిర్ణయం

**రాజంపేట అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కడప జిల్లాలోని బెరైటీస్ గనుల్లో గత కొన్నేళ్లుగా విస్తారంగా నిల్వ ఉన్న ఒక కోటి మెట్రిక్ టన్నుల బెరైటీస్ ఖనిజాన్ని విక్రయించేందుకు జగన్‌సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ(ఎపిఎండిసి) టెండరు నోటిఫికేషన్ తాజాగా జారీ చేసింది. 2021లో కూడా 75 లక్షల టన్నుల ఖనిజాన్ని విక్రయించేందుకు ఇదేవిధంగా ఎపిఎండిసి టెండర్లు పిలిచినా బయ్యర్లు ఆసక్తి చూపకపోవడంతో ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో తాజాగా ఎపిఎండిసి సి అండ్ డి గ్రేడ్ ఖనిజంతో పాటు వృథా వ్యర్థాలను కలిపి కోటి మెట్రిక్ టన్నులు మంగంపేట గనుల నుంచి తొలగించేందుకు నిర్ణయించి టెండర్లు పిలిచినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అత్యంత విలువైన ఏ గ్రేడ్ బెరైటీస్ ఖనిజం నిల్వలు అతి తక్కువ కాలంలోనే గనుల్లో పూర్తయ్యే పరిస్థితులు కనిపిస్తున్న తరుణంలో వందలాది ఎకరాల విస్తీర్ణంలో కొండలు కొండలుగా పడి ఉన్న సి, డి గ్రేడ్ ఖనిజాన్ని విక్రయించడం ద్వారా వీలైనంత ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ఎపిఎండిసి భావిస్తోంది. గత యేడాది పశ్చిమాషియా దేశాలకు ఇదే విధంగా కొంతమేరకు ఖనిజాన్ని ఎగుమతి చేయడం ద్వారా ఎంపిడిఎంసికి భారీగానే ఆదాయం లభించింది. ఈ నేపథ్యంలో మంగంపేట ప్రాజెక్టులో ఉన్న సి, డి ఖనిజం లిక్విడేషన్ చేయాలని విధాన నిర్ణయం తీసుకుంది. అయితే పెద్దఎత్తున నిల్వలు విక్రయించేందుకు నిర్ణయించిన నేపథ్యంలో బిడ్డింగ్‌లో కఠినమైన షరతులను విధించింది. టెండర్లో పాల్గొనాలంటే 25 లక్షల వాపసులేని దరఖాస్తు చేసి చెల్లించాల్సి ఉంటుంది. 90 కోట్ల రూపాయల ఇఎండి కూడా దరఖాస్తుదారుడు ఇఎండిగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం 80 లక్షల మెట్రిక్ టన్నుల సి అండ్ డి ఖనిజం సిద్ధంగా ఉంది. మరో 90 లక్షలు కూడా సిద్ధం చేయనుంది. ఐదేళ్లలో టెండరు దక్కించుకుంటున్న సంస్థలు ఈ ఖనిజాన్ని తరలించాల్సి ఉంటుంది. 2021లో సి అండ్ డి ఖనిజం టన్ను 1600 రూపాయలు రేటు పెట్టారు. గత యేడాది జరిగిన టెండర్లలో ఏ గ్రేడ్, బి గ్రేడ్ ఖనిజంతో పాటు సి అండ్ డి వేస్ట్ ఖనిజం 1670 రూపాయలు ఎపిఎండిసి రేటు నిర్ణయించగా జిఎస్‌టి ఇతర పన్నులతో కలిపి 2108 రూపాయలు అవుతుంది. కాదంటే తాజాగా ఖనిజాన్ని పూర్తిగా లిక్విడేషన్ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఖనిజం ధర అటు ఇటుగా బయ్యర్లకు ఇచ్చే అవకాశాలు కూడా లేకపోలేదు.


28వ వర్ధంతి
26 జనవరి 2024



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 28వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE (Non-Govt. Public Charitable Trust)

## ఘనంగా ప్రపంచ ఓటర్ల దినోత్సవం



హుకుంపేట, జనవరి 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక తహశీల్దార్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతులకు బహుమతులు అందించారు. మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వృద్ధులకు ఓటర్ల సీనియర్ సిటిజన్‌గా సమీడా నారాయణమ్మ, కొండబాబులను సన్మానించారు. అనంతరం నూతనంగా మంజూరైన ఓటరు కార్డులను పివిటిజి కుటుం బాలకు పంపిణి చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో 33 పంచాయితీలకు చెందిన 45 వేల63 మందినీ ఓటర్లన్నీ ఇప్పటివరకు గుర్తించడం జరిగిందన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా అదనంగా కొత్తవారిని 1186 మందిని సిబ్బంది. ద్వారా డోర్ టు డోర్ వెళ్లి నమోదు చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. 18సం.లు నిండి ఓటు హక్కు కలిగిన వ్యక్తి ఓటు హక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిటి కృష్ణారావు, రీసర్వే డిటి రామ్మూర్తి, సీనియర్ అసిస్టెంట్ మోహన్‌రావు, ఆర్ఐ సీతమ్మ, వీఆర్వో డి.కొండబాబు, ఎంపీటీసీ కొమ్మరమ, వైఎస్ ఆర్‌సీపీ గౌరవ అధ్యక్షులు జి.చిన్నసత్యం, వైఎస్ సర్పంచ్ గోవిందు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో 278 నూతన టవర్లు

### వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి



పాడేరు, జనవరి25, ప్రభాతవార్త

మారుమూల గిరిజన గ్రామాలకు నెట్ వర్క్ సదుపాయాలు కల్పిస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పాడేరు మండలం సలుగు పంచాయితీ, ఈదులపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వర్చువల్ కార్యక్రమం ద్వారా తాడేపల్లిలోని ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్య మంత్రి వర్చువల్ విధానంలో 278 సెల్ టవర్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత జూన్ నెలలో 100 సెల్ టవర్లను ప్రారంభించామని, ఇప్పుడు మరో 278 సెల్ టవర్లను ప్రారంభిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, గిరిజన గ్రామాలకు సెల్ టవర్లు ఏర్పాటు చేయటంలో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవటం, గిరిజన ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి తోడ్పాటును అందించటం గిరిజనులు ఎప్పటికీ గుర్తుంచు కుంటారని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజనులపై ముఖ్య మంత్రికి ఉన్న ప్రత్యేక అభిమానంతోనే, గిరిజనులకోసం ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడమే కాకుండా, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. గిరిజన ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనతో పాటు సాంకేతికను పూర్తిస్థాయిలో విస్తృతం చేసేందుకు గత నాలుగున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారని భాగ్యలక్ష్మి తెలిపారు. సెల్ టవర్లు ఏర్పాటు చేసి గిరిజనులను సమాజానికి దగ్గర చేయటంలో సంతోషాన్ని వ్యక్త పరిచిన ఓ.చిట్టమ్మ ముఖ్యమంత్రితో వర్చువల్ విధానంలో మాట్లాడుతూ, ప్రతి చిన్న అవసారానికి సిగ్నల్ కోసం ఎత్తైన కొండలపైకి వెళ్లి ఫోన్ చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు మా గ్రామం చుట్టుపక్కల నాలుగు సెల్ టవర్లు రావటం వల్లనే ఈ క్షణం నేరుగా ముఖ్యమంత్రి తోనే మాట్లాడ గలుగుతున్నామని సంతోషం వ్యక్తపరిచారు. అంటే కాకుండా ఇదివరకు అత్యవసర సమయంలో అంబులెన్స్‌కు కాల్ చేయాలన్నా ఇబ్బంది పడేవారమని, ఇప్పుడు ఆ ఇబ్బంది లేదని చెప్పారు. గతంలో కష్టకాలంలో కూడా ఫోన్ చేసి సమాచారం చేర వేయలేక ఇబ్బంది పడేవారమన్నారు. మా బాధలు తీర్చే ముఖ్యమంత్రిగా ఎప్పటికీ మీరే ఉండాలని ఆమె ఆశించారు. అల్లూరి జిల్లాలో రూ.400 కోట్లతో 2161 సెల్ టవర్లు ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించందనీ, దీంతో జిల్లాలోని మారు మూల ప్రాంతాలకు సెల్ సిగ్నల్ వ్యవస్థ మెరుగుపడుతుందనీ, ప్రతి మూడు నెలలకు ఒకసారి సెల్ టవర్లను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించడానికి ముందడుగు వేస్తున్నామని, అందుకు సెల్ టవర్ల సిగ్నల్స్ ఎంతో ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుహిన్ సిన్హా, సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, సలుగు సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ, ఎంపీటీసీ దూసూరు మీనా, దేవాపురం సర్పంచ్ కిళ్ళు పరమేశ్వరి, వట్ల మామిడి సర్పంచ్ పాంగి రాంబాబు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం ర్యాలీ



చోడవరం, జనవరి 25, ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో స్థానిక ఉషోదయ కళాశాల డీన్‌ఎస్‌వి వాసు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవంలో భాగంగా గురువారం కళాశాల విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ డీన్ వెంకట వాసు హెచ్‌డిటి లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారి డి.లక్ష్మీనారాయణ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటగిరి జూనియర్ అసిస్టెంట్ పి.వెంకటేష్, కృష్ణారావు వీఆర్వోలు ఉషోదయ ఎన్ఎస్ఎస్ యూనిట్ పి అప్పలనాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పేదింటిలోనూ సీయం జగన్ పెద్ద కొడుకై వెలిశాడు : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

### చీడికాడ గ్రామంలో గడప గడపకు పర్యటించిన మంత్రి.. తారురోడ్లు ప్రారంభం



చోడవరం, జనవరి25, ప్రభాతవార్త


ప్రతి పేదవాడి ఇంటికి, బిడ్డలకు భరోసాగా ప్రతి ఒక్కరి ఇంటిలో సీఎం జగన్ పెద్ద కొడుకై అండదండగా ఉండి, సంక్షేమ ఫలాలతో గడప గడపకు చేరుకుంటున్నారని డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు తెలిపారు. చీడికాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి ఇంటింటికి కలిసి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. భారతరత్న బి.ఆర్.అంబేద్కర్, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను గుర్తించి వారిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మనబడి నాడు నేడు పథకం ద్వారా రూ.25 లక్షలతో ఆధునీకరణ నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. చీడికాడ నుండి కొండలివీడి వరకు రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించిన తారురోడ్డును, చీడికాడ నుండి కోణం వి.ఆర్.ఆర్ పేట రోడ్డు వయా సిరిజాం వరకు రూ.90 లక్షలతో నిధులతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటి కుళాయి లపనులకు రూ.4 కోట్లతో ఏర్పాటు కాగా వాటి జలుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కొండవీధిలో నివాసం ఉంటున్న వారి నీటి అవసరాల నిమిత్తం నిర్మిస్తున్న 20 వేల లీటర్ల మంచి నీటి వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి లాలం జానకి, ఎంపిపి కురచా జయమ్మ, వైసిపి జిల్లా మహిళ విభాగం అధ్యక్షులు అనూరాధ, రైతు విభాగం అధ్యక్షులు ఎర్ర అప్పారావ్, పార్టీ అధ్యక్షులు రాజుబాబు, యువజన విభాగం అధ్యక్షులు స్వామి నాయుడు, గ్రామ, మండలస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## సీతంలో డాక్టర్ రెడ్డీస్ ప్రాంగణ నియామకాలు

మాధవధార, జనవరి 25, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ సంస్థ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ ప్రాంగణ నియామకాలలో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. వీరికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. అందులో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ రెండు ప్రక్రియలో ఎంపికైన వారిని ఎస్.ఎమ్.టీగా నియమించుకున్నారు. ఈ ప్రాంగణ నియామకాలకు సుమారు 500 మంది హాజరవ్వగా అందులో 120 మందిని ఎంపిక చేశారు. ఈ ఎంపిక ప్రక్రియకు రెడ్డి సంస్థకు చెందిన లీడ్ ఎంప్లాయి రిలేషన్స్ అధికారి డి.లక్ష్మి దీపక్, ఎల్ అండ్ డి మేనేజర్ శ్రీలక్ష్మిదుర్గ ఆధ్వర్యంలో జరిగాయి. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ వారు వంద మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఈ సంవత్సరంలో ఇది మూడవసారి ప్రాంగణ నియామకాలు జరిగాయని ఈ సందర్భంగా తెలియజేశారు. డాక్టర్ రెడ్డీస్ సంస్థ ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ గ్రామీణ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్స్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, ఎన్.సి.సి. విభాగం పర్యవేక్షణలో జరిగాయి.



చోడవరం టౌన్ కోనం గెస్ట్ హౌస్, యర్ర వీధిలో జలజీవన్ మిషన్ ఇంటింటికి కుళాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ (చోడవరం, ప్రభాతవార్త)

## పాడేరు టిక్కెట్ ఎవరికి ఇచ్చినా గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం



పాడేరు,జనవరి25, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ సీనియర్లలో పాడేరు టీడీపీ టిక్కెట్ ఎవ్వరికిచ్చిన గెలుపే ధ్యేయంగా పని చేస్తామని మాజీ మంత్రి మణి కుమారి, కొట్టగుళ్లి సుబ్బారావు, బొర్రా నాగరాజు, ఎం.వి.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. గురువారం పాడేరులో 5 మండలాల్లో తెలుగుదేశం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సీటు ఎవరికిచ్చిన గెలిపించి తీరుతామని సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఐదు మండలాల్లో తెలుగుదేశం సీనియర్ నాయకులు కూడా ఇదే నినాదాలు చేశారు. గతంలో కూడా పాడేరు తెలుగుదేశం ఎమ్మెల్యే సీట్ పోగొట్టుకున్నామని ఇది పునరావృత్తం కాకుండా అధిష్టానం ఆలోచన చేసి తెలుగుదేశం పార్టీ సీనియర్లు గుర్తించి టిక్కెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చింతపల్లి ఏఎంసీ చైర్మన్ దుచ్చేరి చిట్టిబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ బొర్రా విజయ రాణి, మాజీ జడ్పీ చైర్మన్ కొయ్యూరు జి.శ్రీరామ్ మూర్తి, బి.బాలరాజు, మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్, ఎం.మత్సరాజు మండల పార్టీ ప్రెసిడెంట్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉల్లి రామారావు, బేరా సత్యనారాయణ మండల పార్టీ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ వి.పిన్నయ్య దొర, మాజీ సర్పంచ్ కిముడు నారాయణ, సమిరెడ్డి నాగబ్బాయి, జి.మాడుగుల, కిముడు లక్ష్మయ్య, చింతపల్లి, లోతా భీమరాజు, కొయ్యూరు, బీసీ నాయకులు పూసర్ల గోపి, టిఎన్ఎస్ఎఫ్ వినోద్, ఎం.కొండబాబు, పీవీటిజి నాయకులు, బీసీ నాయకులు కొణతాల ప్రశాంత్, కించే రమణ, పాడేరు నియోజకవర్గం సీనియర్ నాయకులు పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తిపై కారు దూసుకుపోయిన సంఘటనలో అక్కడికక్కడ మృతి చెందాడు. ఎస్సై ఎ.విభీషణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉద్దండపురం జాతీయ రహదారిపై మండలంలోని న్యాయంపూడి గ్రామానికి చెందిన ఆకేటి లక్ష్మయ్య (40) రోడ్డు దాటుతుండగా పాయకరావుపేట నుంచి యలమంచిలి వైపు వస్తున్న ఏపీ 31 సిజెడ్ 66 24 నెంబర్ కలిగిన కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్సై ఎ.విభీషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటు అందరి హక్కు - ఓటేయడం అందరి బాధ్యత : కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

### ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం -వయోవృద్ధ, దివ్యాంగ ఓటర్లకు సన్మానం -ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, అధికారులు



అనకాపల్లి, జనవరి 25, ప్రభాతవార్త

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఉన్న మనం, 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ వోటరుగా నమోదు చేసుకోవాలని, కోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఎన్టీఆర్ మైదానం నుండి రోటరీ క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు పొందడం మన హక్కని అలాగే ప్రతి ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు వినియోగించుకోవడం మన బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూల స్తంభాలని చెప్పారు. దేశానికి దిశా నిర్దేశం చేసే చట్టసభలను మనం ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు అనేక చర్యలను చేపట్టి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఓటును సద్వినియోగం చేస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులందరూ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించుకోవడమే కాకుండా వారు అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఓటర్లందరూ స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చున్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కావద్దని ఆలోచించి తమకు నచ్చిన ప్రతినిధిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి.సూర్య ప్రకాష్‌రావు మాట్లాడుతూ దేశ చరిత్రలో అనకాపల్లికి ప్రత్యేకమైన స్థానం ఉందని 1989 ఎన్నికలలో అనకాపల్లి నుండి పోటీ చేసిన ఎంపీ అభ్యర్థి కేవలం 7 ఓట్ల మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించారని చెప్పారు. ఎన్నికల సమయంలో మన దేశ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కు పార్లమెంటరీ, ఎగ్జిక్యూటివ్, న్యాయపరమైన 3 అధికారాలు ఉంటాయన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా మన దేశంలో జన్మించిన ప్రతి పౌరుడికి 18సం.లు దాటిన తర్వాత ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. తరువాత జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి అందరి చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రోటరీ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రసంగాన్ని ఎల్ఈడి తెరపై ప్రదర్శించారు. 80సం.లు దాటిన ఆడారి బంగారమ్మ కొణతాల అప్పల నరసమ్మ అనే వద్ద ఓటర్లను, పి.వీరూ యాదవ్, ఎం చంద్రశేఖర్, వై.రవి అనే దివ్యాంగ ఓటర్లను సన్మానించారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఎన్టీఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరినీ అలరించాయి.జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అడిషనల్ ఎస్పీ బి.విజయ భాస్కర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, డిఆర్వో బి.దయానిధి, వివిధ శాఖల అధికారులు రెవెన్యూ పోలీస్ ఇతర శాఖల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదబోదుగల్లం హైస్కూలులో ఓటరు దినోత్సవం



నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో గురువారం ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఓటు హక్కు సద్వినియోగం వలన కలిగే ఉపయోగాలను ఉపాధ్యాయులు వివరించారు. ర్యాలీ నిర్వహించి చైతన్యం కలిగించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు విద్యార్థులు, తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.ఫల్గుణరావు, చిన్నారావు, రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఏపీ యుటిఎఫ్ మండల శాఖ ముంచంగిపుట్టు

### ఓట్ ఫర్ ఓపి ఎస్ పోస్టర్ ఆవిష్కరణ



ముంచంగిపుట్టు, జనవరి 25, ప్రభాతవార్త

28న ఆదివారం రాజమండ్రి పాత పెన్షన్ సాధనకై యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు ఎస్ రాజు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం అయినది. పాత పెన్షన్ సాధనకై అన్ని రాజకీయ పార్టీల వైఖరి తెలియపరచాలని, వారి మేని ఫెస్టోలలో 30 శాతం ఐఆర్ గురించి తెలియపరచాలని పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం ధర్మారావు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసమూర్తి, త్రినాధం, రాజేంద్రప్రసాద్, చిన్నబ్బాయి, కృష్ణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో జాతీయ ఓటరు దినోత్సవం



మాధవధార, జనవరి 25, ప్రభాతవార్త

స్థానికగాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, ఎన్.సి.సి క్యాడెట్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కులను తెలుసుకుని ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ మనమందరం ఓటుహక్కును వినియోగించుకొని సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని తద్వారా దేశం అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.డి.వి.ఎ.నాయుడు, ఎన్‌సిసి అధికారులు లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్.ప్రశాంత్, పిడి మహేష్, అధ్యాపకులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



గాజువాక జనవరి 25,ప్రభాతవార్త

పాతకర్నవానిపాలెం బీజేపి కార్యాలయంలో పేదలకు కేంద్ర ప్రభుత్వ ఉజ్వల పథకం ద్వారా ఉచితంగా వంట గ్యాస్ స్టవ్ సిలిండర్ రెగ్యులేటర్లుని బుధవారం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతులమీదుగా అందజేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశంలో గల పదకొండు కోట్ల డబ్బై ఐదు లక్షల మంది పేద మహిళలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్లు ఉజ్వల పథకంగా ద్వారా ఇచ్చారని అన్నారు. గాజువాక ఇరవై వార్డుల్లో గల పేద మహిళలకు తమ కార్యాలయం ద్వారా ఐదు వందల మందికి ఉచితంగా అందజేసామని అన్నారు. రోహిణి, నాగేశ్వరరావు, రామస్వామి, సిరసపల్లి అప్పారావు, డెలివరీ బాయ్ దాసు, లబ్ధిదారులు దేవుడమ్మ, నాగమణి పాల్గొన్నారు.



స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి సన్నిధిలో పుష్య శుద్ధ పౌర్ణమి గురువారం సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం సహస్రనామ కుంకుమార్చన మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. చోడవరం, ప్రభాతవార్త


### ఓటు సామాన్యుడి వజ్రాయుధం.. వృద్ధ మహిళలకు సత్కారం

## ఘనంగా ఓటరు దినోత్సవం



నక్కపల్లి, జనవరి25, ప్రభాతవార్త

ఓటు సద్వినియోగంతోనే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందని, సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా ఉంటుందని తహశీల్దార్ అంబేద్కర్ అన్నారు. గురువారం స్థానిక హైస్కూలులో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటర్లు, పాఠశాల, కళాశాల విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కొత్తగా 18 ఏండ్లు దాటి ఓటుహక్కు పొందిన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేశారు. దేశభవిష్యత్తును మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉంటుందని, ఓటు విలువను ప్రతీఒక్కరూ గుర్తించాలన్నారు. ఓటర్లందరిచే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేలా ఓటును సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్లను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ఆ ఓటే మనిషి జీవితాలను మార్పు చేస్తుందని అన్నారు. కావున దానిని సద్వినియోగం చేసుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు. ఓటుహక్కును దుర్వినియోగం చేసుకుంటే మనలను మనం మోసం చేసుకున్నట్లేనన్నారు. ఓటుహక్కు వినియోగంలో డా.బి.ఆర్. అంబేడ్కర్ సూచించిన వాక్యాలను తెలిపారు. అర్హులందరూ ఓటుహక్కు పొందాలన్నారు. వృద్ధ మహిళలను తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఏవో దెందుకూరు సీతారామరాజుల చేతుల మీదుగా సత్కరించారు. అర్హత కలిగి ఓటు కార్డు పొందిన వారికి పంపిణీ చేశారు. ముగ్గులపోటీలను నిర్వహిం చారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసాపత్రాలను రామకృష్ణ నానాజీల చేతుల మీదుగా చేతులమీదుగా అందజేశారు. డిప్యూటీ తహశీల్దార్ నీరజ ఎం.వి, హెచ్.ఎం.రాణీలలిత, ఎన్నికల డీటీ.తాతాచార్యులు, ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, రెవెన్యూ సిబ్బంది సత్య బంగారుపాప, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, ఉపాధ్యాయులు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు గంట తిరుపతిరావు, ఈవో పీవీపీ రాజశేఖర్, సచివాల సిబ్బంది వెంకటేష్, హేమ, ఇంచార్జ్ ఆర్ఐ కన్నబాబు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని గౌరవించడమే నిజమైన గణతంత్ర దినోత్సవం....



నక్కపల్లి, జనవరి 25, ప్రభాతవార్త

భారత రాజ్యాంగాన్ని గౌరవించడమే నిజమైన గణతంత్ర దినోత్సవ వేడుకలని విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ ఎస్టీ (పిఓఏ)సభ్యులు ఎం.అప్పలరాజు, రేబాక మధుబాబు అన్నారు. గురువారం స్థానిక బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా పలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 26 జనవరి 1950న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి కొన్ని ముఖ్యమైన ఘట్టాలను వారి వివరించారు. ప్రభుత్వం 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందదాయకమని అన్నారు. విద్య ద్వారా మాత్రమే జ్ఞానం లభిస్తుందని జ్ఞానం ద్వారా అధికారం వస్తుందని తద్వారా సంపద చేకూరుతుందని వారు వివరించారు. కార్యక్రమాన్ని నిర్దేశించి వైస్ ప్రిన్సిపల్ వి.విజయలక్ష్మితోపాటు కళాశాల సూపరింటెండెంట్ రేబాక రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు. దళిత సేవా పరిరక్షణ (డిఎస్‌పి) నాయకులు రేబాక ఇంద్ర కుమార్, మల్లవరపు సతీష్ కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.

## సార్వత్రిక ఎన్నికల్లో రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటా : సివేరి

ముంచంగిపుట్టు, జనవరి 25, ప్రభాతవార్త



కులాలకు మతాలకు అతీతంగా ఉన్న వారికి ఆదరించండి తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ రెబల్ అభ్యర్థి అబ్రహం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటానని సీవేరి అబ్రహం తెలిపారు. ముంచింగి పుట్టు మండలం దారేల పంచాయతీ పలు గ్రామాల్లో అబ్రహం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కులాలకు మతాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేస్తున్న నాయకులను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేస్తారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నా కుటుంబాన్ని న్యాయం చేస్తానని ఆనాడు హామీ ఇచ్చారని ఆ మేరకు ఆనాడు పార్టీ ఓటమి అనంతరం నుండి నేటి వరకు కష్టపడి పార్టీని నడిపించామని ఈరోజు వేరే పార్టీల నుండి వచ్చిన వారిని టికెట్ కేటాయిస్తున్నామని అరుకు సభలో ప్రకటించడం బాధాకరమని వారు అన్నారు. పార్టీ కోసం ఏమాత్రం కష్టపడకుండా రోజుకొక పార్టీ మారుస్తూ తెలుగుదేశం పార్టీలో ప్రజలకు కనీస సేవ కూడా చేయని వారికి టికెట్లు కేటాయించడం వల్ల పార్టీకి తీరని నష్టం జరుగుతుందని అబ్రహం ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో రెబల్ అభ్యర్థిగా నిలబడి గెలుపొంది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి అరుకు నియోజకవర్గ బహుమతిగా అందిస్తామని అబ్రహం అన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి కావాలంటే చదువుకున్న విద్యావేత్తలు రాజకీయాల్లో రావాలని ప్రజలు జరగబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే అరుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు నిజం గెలవాలి.. చంద్రబాబు నిర్దోషిగా బయటికి రావాలి అనే కార్యక్రమంలో ఏనాడు బాబు కోసం ఆందోళన పోరాటాలు చేయనివారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్యే సీట్ల కోసమే వచ్చిన వారి వల్ల తెలుగుదేశానికి ఏ మాత్రం ఉపయోగం లేదని వారు అన్నారు బాబు కోసం న్యాయం కోసం పోరాటాలు పోరాటాలు నిర్వహించిన వారికి గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు రాబోయే ఎన్నికల్లో అరుకు నియోజకవర్గ రెబల్ అభ్యర్థి అబ్రహం గెలుపొందడం చంద్రబాబుకి బహుమతిగా ఇవ్వడం ఖాయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్ర హుకుంపేట మాజీ సర్పంచ్ కామేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు కిముడు రామదాసు కొచ్చో రామదాసు ధనుంజయ బూత్ ఇన్చార్జులు చిరంజీవి లైకోన్ కిషోర్ కుమార్ రాము పార్టీ సీనియర్ నాయకులు దేవేంద్రుడు మాణిక్యం బొల్లు మధు, కృష్ణ పాత్ర అర్జున్ పుండరీకాక్షుడు గోపాల్ నాగేష్ గోపాల్ సోనాదర్ కామేష్ సిద్దు ధనేశ్వరరావు మహిళలు లక్ష్మి జానకమ్మ బాబి నరేష్ తదితరులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## దళిత కుటుంబాన్ని ఆదుకున్న తెలుగుదేశం



గొలుగొండ, జనవరి 25, ప్రభాతవార్త

మండలంలో పాకలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని కుటుంబాన్ని ఆదుకున్న మాజీ మంత్రి అయ్యన్న. గ్రామంలో నివాసముంటున్న గున్నంపల్లి పెద్దింట్లు చనిపోవడంతో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గురువారం స్థానిక మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు సహాయం అందించారు. చనిపోయిన రోజు కర్మకాండలకు కొంత సహకారంతో పాటు పెద్ద కర్మ సందర్భంగా కొంత నగదును అందించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన దగ్గర నుండి నేటివరకు తెలుగుదేశం పార్టీ వీరాభిమానిగా పెద్దింట్లు కొనసాడని ఈ నేపథ్యంలోనే వైసిపి ప్రభుత్వం కక్షసాధింపులో భాగంగా ఆయన వృద్ధాప్య పెన్షన్ రాకుండా చేశారన్నారు. భవిష్యత్తులో ఆయన కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థిని వేధించి గాయపరిచిన గ్రామ వాలంటీర్

### పలు సెక్షన్ల కింద కేసు నమోదు

గొలుగొండ, జనవరి 25, ప్రభాతవార్త

గ్రామాల్లో గ్రామ వాలంటీర్ల ఆగడాలు రోజు రోజుకి వికృతంగా మారుతున్నాయి. ఒక్కో గ్రామంలో ఒక్కో సంఘటన వెలుగు చూస్తూ వస్తున్న క్రమంలో గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో గ్రామ వాలంటీర్ డిగ్రీ విద్యార్థిని వేధించి గాయపరిచిన సంఘటన మండలంలో వెలుగు చూసింది. చోద్యం గ్రామంలో గ్రామ వాలంటీర్‌గా పనిచేస్తున్న ఎం.శివరాజు అదే గ్రామానికి చెందిన విద్యార్థిపై దాడికి పాల్పడ్డాడు. డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై వేధింపుకు పాల్పడ్డమే కాకుండా తీవ్రంగా గాయపరిచాడు. విద్యార్థికి తండ్రి లేకపోవడం ఒంటరి కుటుంబం కావడంతో గ్రామ వాలంటీర్ గత కొంతకాలంగా వేధిస్తూ వస్తున్నాడని విద్యార్థి తెలిపింది. ఈ సంఘటన ఒక్కసారిగా చంచలనం రేపింది అని చెప్పవచ్చు. దీంతో విద్యార్థి గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో చేసింది. ఈ సంఘటనపై గొలుగొండ ఎస్సై ఎం.నారాయణరావు అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. గ్రామ వాలంటీర్‌గా పనిచేస్తున్న శివరాజు ప్రభుత్వ పథకాల పేరుతో తను వేధించడమే కాకుండా కొట్టి గాయపరిచారని ఫిర్యాదుల పేర్కొన్నట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుపై నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని శివరాజును అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## సత్య కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం



మాధవధార, జనవరి 25, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును వినియోగించుకోవాలని, రాజ్యాంగ ప్రవేసికను ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కులు గురించి తెలుసుకోవాలని, ఓటు హక్కును సక్ర మంగా వినియోగించుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయిదేవమణి మాట్లాడుతూ మన అందరం ఓటు హక్కును వినియోగించుకొని సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని తద్వారా మన దేశం అభివృద్ధి చేసుకోవచ్చునని అన్నారు. కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్య వేణి, ఎం ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి సూరపునాయుడు, అధ్యాపక అధ్యపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ వైస్సార్సీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొత్స ఝాన్సీని కలిసిన
# 87వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు

గాజువాక జనవరి25,ప్రభాతవార్త



జీవిఎంసీ 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో విశాఖ వైస్సార్సీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నూతనంగా నియమితులైన బొత్సఝాన్సీరాణిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో బొకేతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్లు అసెంబ్లీ ఎలక్షన్లో వైఎస్ఆర్సిపి అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మా అందరి మీద ఉందని రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పాటుకి కష్టపడి పనిచేసి విజయానికి కృషి చేస్తామని బొత్స ఝాన్సీ రాణికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవిందం, దుగ్గు దానప్పలు, ఎన్నేటి రమణ, సిహెచ్ వి రమణ, కొండా గోవిందరాజులు, ఆదారి శ్రీను, ముద్దు దామోదర్, పూడి ఆనంద్, పిన్నింటి సంతోష్, కరణం లక్ష్మి, కాంగ్రేసుల కనక, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో ఫుడ్ ఫెస్టివల్



గాజువాక, జనవరి 25,ప్రభాతవార్త

భోజన ప్రియులకు నోరూరించే రుచికరమైన ఆహార పదార్థాలతో గాజువాక గ్రీన్ ఆపిల్ హోటల్‌లో అరేబియన్ మండీ పేరుతో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేస్తున్నట్లు హోటల్ జనరల్ మేనేజర్ సెబాస్టియన్ ఏజె తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు నచ్చేలా విభిన్న రుచులతో, పసందైన వంటకాలతో నెలరోజుల పాటు ఫెస్టివల్ కొనసాగుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన చెఫ్‌లతో రుచికరమైన ఆహార పదార్థాల ద్వారా భోజన ప్రియులకు మెరుగైన సేవలు అందించాలన్నదే తమ ఉద్దేశ్యమని చెప్పారు. అంతా ఒకే చోట కూర్చొని మండీ ఆహారాన్ని భుజించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. కార్యక్రమంలో చెఫ్‌లు ఎస్ కె బారిక్, సయ్యద్ గుల్బార్, ఎస్ కె నయీముద్దీన్, అసిస్టెంట్ ఇన్‌చార్జ్ గౌతమ్ పాల్గొన్నారు.

# దేశంలో మార్పు ఓటుతోనే సాధ్యం

గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త



దేశంలో మార్పు ఓటు వెయ్యడం ద్వారానే సాధ్యపడుతుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ సమావేశంలో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం అని అన్నారు. ఓటును అంత సక్రమంగా, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించాలని, ఓటును అమ్ముకుంటే అసమర్థులు, అవినీతిపరులు, స్వార్థపరులు రాజ్యం ఏలుతారని అన్నారు. అటువంటి పాలనలో అభివృద్ధి కనపడదని, ప్రజల జీవితాలు దుర్భరం అవుతాయని ఆమె అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, ఎన్.నదియా, వి.అంజలీదేవి, ఎ.సంధ్యారాణి, వాలంటీర్లు, ఎన్.సి. సి.కేడెట్లు మాట్లాడారు. అనంతరం అంతా ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తప్పక ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# మన ఓటు ప్రజాస్వామ్య పునాదులను ప్రతిష్టం చేస్తుంది
## బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక,జనవరి 25,ప్రభాతవార్త



దువ్వాడ విజ్ఞాన్ కాలేజీలో జాతీయ ఓటరు దినోత్సవం బీజేపి యువ మోర్చా జిల్లా కార్యదర్శి విశ్వతేజ అధ్యక్షతన జరిగింది. ప్రధాని మోదీ నూతన యువ ఓటర్లు విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు విజ్ఞాన్ కాలేజీ కాన్ఫెరెన్సు హాల్ లో విద్యార్థులతో కలిసి ప్రధాని మోదీ ప్రసంగం లైవ్ లో వీక్షించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఐదు వేల కాలేజీలు యూనివర్సిటీల్లో యువ మోర్చా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామని చెప్పారు. దేశ ప్రగతికి ప్రతి యువకులు కృషి చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని అన్నారు. యువతకు అనేక ఉపాధి, వ్యాపార అవకాశాలు స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఎమ్.ఎస్.ఎమ్.ఇ వంటి ఎన్నో పథకాల ద్వారా ప్రధాని మోదీ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రపంచం మన భారతదేశం వైపు చూస్తుందని, యువత తమ శక్తి సామర్థ్యాన్ని వినియోగించాలని 2047కి భారతదేశాన్ని ఆర్థికంగా మొదటి స్థానానికి తీసుకొని రావాలని ప్రధాని మోదీ అన్నారని చెప్పారు. అందుకు అనుగుణంగా అందరూ కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని అన్నారు. మన ఓటు ప్రజాస్వామ్య పునాదులను ప్రతిష్టం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళామోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.రోహిణి, జిలకర్ర భువనేశ్వరి, బొండా యల్లాజీరావు, నాగేశ్వరరావు, జిలకర్ర రమణ, వెన్నా శ్రీరామమూర్తి, రాజశేఖర్, కాలేజీ ప్రొఫెసర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎం.ఇ.ఒగా వి.వి.లక్ష్మీనారాయణ

వి.ఆర్.పురం,జనవరి 25, ప్రభాతవార్త



ఉత్తమ ఎం.ఇ.ఒగా, వి.ఆర్.పురం ఎం.ఇ.ఒ వివి లక్ష్మీనారాయణ ఎంపికయ్యారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని, నేడు జిల్లా కేంద్రం పాడేరులో కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోనున్నారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు మండలాల్లో ఒకటైన, మారుమూల ప్రాంతంలోని వి.ఆర్.పురం మండలంలో విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ, ఆ శాఖకు ఉత్తమ సేవలు అందించారు. అతి మారుమూల ప్రాంతంలోని పాఠశాలల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు. వారి సేవలను గుర్తించిన ఉన్నత స్థాయి అధికారులు, లక్ష్మీనారాయణను ఉత్తమ ఎం.ఇ.ఒగా సిఫార్సు చేశారు. దీంతో నేడు లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. ఎం.ఇ.ఒ లక్ష్మీనారాయణ ఉత్తమ ఎం.ఇ.ఒగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనుండటంతో, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిపి కారం లక్ష్మి,జడ్.పి.టి.సి వాళ్ల రంగారెడ్డిలు అభినందనలు తెలిపారు.

# కొత్త ఓటరు సమ్మేళనం



పీఎం పాలెం, జనవరి 25, ప్రభాతవార్త

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్త ఓటరు సమ్మేళనం కార్యక్రమం సాంకేతిక విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఇండిపెండెంట్ డైరెక్టర్ నాగి కాశీ విశ్వనాథరాజు హాజరై విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఓటు ఎందుకు వినియోగించుకోవాలి, ఓటు, ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. మరొక అతిథి షిప్పింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్ కెవెన్ పి వర్రవర్ణ కూడా విచ్చేసి ఈ రోజు ఓటు ఏ విధంగా దుర్వినియోగం అవుతుందో, డబ్బుకి అమ్ముడు పోకుండా ఓటుని ఆయుధంగా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలి, ఓటు వేయకపోవడం ఒక సామాజిక నేరమని తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ఎన్ని అనిల్, ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ మధుభట్, కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు, బోధనా సిబ్బంది, పెద్దఎత్తున విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి ఉపన్యాసాన్ని అందరూ ఆసక్తిగా తిలకించారు.

# రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

పీఎం పాలెం, జనవరి 25, ప్రభాతవార్త



రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు ఎన్జీజీవోస్ కాలనీ, రైల్వే న్యూ కాలనీ, కొబ్బరితోటలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను సందర్శించి, జగనన్న ఆరోగ్య సురక్ష ఫ్లోర్, కేస్ షీట్లను పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు, డెంటల్ తో సహాప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్లు గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్తోపెడిక్, డెంటల్కు సంబంధించి చూస్తారని తెలిపారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలు గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్లద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అందచేస్తారని తెలిపారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జూన్ వరకు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, స్థానిక వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపీహెచ్ఈఓ పాల్గొన్నారు.



చోడవరం టౌన్ ఎడ్లవీధిలో జరిగే నూతన సచివాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ (చోడవరం, ప్రభాతవార్త)

# పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలి



హుకుంపేట, జనవరి 25, ప్రభాతవార్త

పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూకురు సర్పంచ్ సత్యవతి కోరారు. హుకుంపేట మండలం సూకూరు గ్రామపంచాయితీ సచివాలయ కార్యాలయంలో గురువారం ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెస్ సొసైటీ సహకారంతో ఎస్‌హెచ్‌జి, వివోఏస్‌లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా 90 శాతం సబ్సిడీ ఋణసౌకర్యం కల్పిస్తూ లబ్ధిదారుడికి వ్యాపార అభివృద్ధి కావలసిన ఆధునిక పరికరాలు అందిస్తుందన్నారు. దీనికి సంబంధించిన 19 రకాల ప్రాథమిక ఉత్పత్తులకు ప్రాసెసింగ్ ఎలా చేయాలనే దానిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అయితే 18 సంవత్సరములు నిండిన వారు దీనికి అర్హులవుతారని లబ్ధిదారులు సంబంధిత రిసార్ట్స్ పర్సన్ అని లేదా జిల్లా అధికారుల్ని సంప్రదించి పూర్తి వివరాల అందజేయాలన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని వినియోగించుకుని రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ ప్రియాంక, బి ఎం ఎఫ్ఎంఈ, డిఆర్ పి సింహాచలం, సీఈవో నాగమణి, స్థానిక వీఆర్వో రాజేశ్వరి, హార్టికల్చర్ అసిస్టెంట్ కృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా హరి నియామకం



నర్సీపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా హరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన పి.రమణయ్య, బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో హరి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇదివరలో కేడీపేట, వడ్డాది, మాడుగుల, మునగపాక పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసేవారు. ఇప్పుడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈ ప్రాంతానికి వచ్చారన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలిసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈయన 2009 బ్యాచ్‌కి చెందిన వారు.

# నర్సీపట్నం ఆర్డీవో జయరాం ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన ర్యాలీ

నర్సీపట్నం, జనవరి 25, ప్రభాతవార్త




జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం నర్సీపట్నం ఆర్డీవో జయరాం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటు అనే హక్కును ప్రజలందరూ ఉపయోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. తమకు నచ్చిన నాయకుడును ఎన్నుకునే వజ్రాయుధం ఓటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అన్నాజీ రావు, ఎలక్షన్ డిటి సుధావాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కదం తొక్కిన గిరిజనులు రోడ్డు నిర్మించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ ర్యాలీ
## 77 ఏళ్ల స్వాతంత్ర భారతావనిలో రోడ్డు కనీస మౌలిక సదుపాయాలు లేదని ఆవేదన
## -తక్షణమే స్పందించకుంటే కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని వెల్లడి



గూడెంకొత్తవీధి,జనవరి 25 ప్రభాతవార్త

మండలం దామనాపల్లి పంచాయితీ పిప్పలదొడ్డి, గొడుగుమామిడి గ్రామాల గిరిజనులు కదం తొక్కి ముందుకు కదిలారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని నినాదాలతో ర్యాలీ చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్, బిజెపి అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కెరి ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గొడుగుమామిడి గ్రామం నుండి పిప్పలదొడ్డి బ్రిడ్జి వరకు ప్లాకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు దుక్కెరి ప్రభాకర్ మాట్లాడుతూ 77 సం.గా దామనపల్లి పంచాయితీలో పిప్పలదొడ్డి, గొడుగు మామిడి గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. గ్రామానికి తారు రోడ్డు మంజూరు అయ్యిందని రోడ్డులో కంకర వేసి వదిలేశారని దీంతో లింగవరం గ్రామం నుండి పిప్పలదొడ్డి, గొడుగు మామిడి, మోదుగ బంధ, నల్లబెల్లి, దామనాపల్లి లంక వీధి గ్రామాలకు చేరుకోవాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయని ద్విచక్ర వాహనాలు వెళ్ళటానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటివరకు అనేకసార్లు ద్విచక్ర వాహనాల ప్రమాదాలకు గురై ఆసుపత్రులకు చేరాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.రోడ్డుకు కంకర వేసి వదిలేయడంతో ఆటోలు ఇతర వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిప్పలదొడ్డి గ్రామానికి చెందిన యువకుడు ఇమ్మానియేల్ మాట్లాడుతూ తారు రోడ్డు నిర్మించాలని కోరుతూ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, సర్పంచ్‌కు అనేకసార్లు విన్నవించుకోవడం జరిగిందని కానీ వారి నుండి సరైన స్పందన రాలేదని, అందుకే పాత్రికేయుల ముఖంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి పత్రికల రూపంలో అధికారులకు క్షణం తెలియజేసే కార్యక్రమం ఏర్పాటు చేశామని ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తారు రోడ్డు నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు స్పందనలో కోరిన రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గర్భిణులు, ఇతర అనారోగ్య సమస్యలతో ఉన్న వారిని ఆసుపత్రికి తీసుకొని వెళ్ళటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేకుంటే పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దీక్ష చేపడతామని హెచ్చరించారు. అలాగే గొడుగుమామిడి గ్రామం నుండి మహిళలు మాట్లాడుతూ తమ గ్రామానికి ప్రభుత్వం సరైన మౌళిక సదుపాయాలు కల్పించలేదని, రోడ్డు, డ్రైనేజీ, త్రాగునీటి సౌకర్యం సమకూర్చాలని డిమాండ్ చేశారు. గొడుగుమామిడి గ్రామానికి ఒకే వాటర్ ట్యాంక్ ద్వారా నీటి పంపిణీ ఇబ్బంది ఏర్పడుతుందని, దీనివల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మిస్తామని హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయటంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని, గిరిజనుల పట్ల ఇలాంటి నియంతృత్వ పోకడ సరైనది కాదని హెచ్చరించారు. గొడుగు మామిడి గ్రామ యువకులు మాట్లాడుతూ రహదారి నిర్మాణం కొరకు ఇంజనీరింగ్ అధికారులను అడిగితే కాంట్రాక్టర్‌తో మాట్లాడమని అంటున్నారని, అంతేతప్ప కాంట్రాక్టర్‌తో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇవ్వటం లేదని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి లింగవరం నుండి తిప్పలదొడ్డి గొడుగుమామిడి మీదుగా దామనపల్లి లంక వీధి వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే గొడుగుమామిడి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్, బిజెపి అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కెరి ప్రభాకర్, గ్రామపెద్దలు సాగిన రామచంద్రరావు,ముర్ల చిన్నారావు, ఓనికేరి ఇమ్మానియేల్, సాగిన చిన్నయ్య పడాల్, సాగిన శ్రీహరి, పడసల చెంచుపడాల్, మర్రి రవి,పాంగి కృష్ణ, సిందేరి రాజు, మర్రి అప్పలరాజు, పాంగి సన్యాసి రావు, నందిని, శ్రీను, కమల తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి : జేసి కార్తీక్



పాడేరు,జనవరి25, ప్రభాతవార్త

ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు తన ఓటును సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసి మాట్లాడుతూ ఓటు అత్యంత శక్తివంతమైందని, తద్వారా మన భవిష్యత్తును మనమే తీర్చిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఓటరు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కుండా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించి తనకు నచ్చిన అభ్యర్థిని గెలిపున్చుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే అది దుర్వినియోగం అవుతుందని, మనకు నచ్చని అభ్యర్థి గెలుపొందే అవకాశం ఉందన్నారు. తద్వారా మన ఆశలు, మన ఆశయాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. కనుక ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎవరూ ఇష్టం లేకపోయినా నోటాకు ఓటు వేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా 80సం.ల పైబడిన ఓటర్లను, ట్రాన్స్ జండర్ ఓటర్లను, పివిటిజి ఓటర్లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 18, 19 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లకు ఎపిక్ ఓటరు కార్డులను అందజేశారు. అనంతరం కలక్టరేట్‌లో అందరిచేత మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వివి రమణ, ప్రత్యేక ఉప కలెక్టర్లు పి.అంబేద్కర్, పి మురళి కృష్ణ, వివిఎస్ శర్మ, తహశీల్దార్ త్రినాధా రావు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రింతాడ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి
## పదిమంది అరెస్టు 88,320 నగదు స్వాధీనం -చట్ట వ్యతిరేక
## కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవు : ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి, జనవరి 25 ప్రభాతవార్త



చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన పేకాట కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జీకేవీధి సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి అన్నారు. గురువారం జీకేవీధి సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరికి పేకాట నిర్వహిస్తున్నారనే ముందస్తుగా అందిన సమాచారం మేరకు తమ బృందంతో రింతాడ గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడి చేసి పదిమంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 88,320 నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అసాంఘిక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్ఐ హెచ్చరించారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్‌లో జరగనున్న 75వ గణతంత్ర దినోత్సవ పరేడ్ రిహార్సల్స్, ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డి.జి.పి.పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ పర్యవేక్షించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విశాఖ నగర ఆర్మడ్ రిజర్వు పెరేడ్ గ్రౌండ్‌లో నగర పోలీస్ బలగాలు నిర్వహించిన పరేడ్ రిహార్సల్‌ను, సన్నాహక కార్యకలాపాలను సీపీ ప్రత్యక్షంగా పరిశీ లించారు. ముందుగా సీపీ గౌరవ వందనం స్వీకరించి, అనంతరం ఎన్సీసీ స్టూడెంట్స్, ఇతర విభాగాల పరేడ్‌ను కూడా పరిశీలించి దోషరహితం లేకుండా చేసేందుకు పలు సూచనలను సూచించారు. అనంతరం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించడంతో పాటుగా ఇతర ఏర్పాట్లను పరిశీలించి నేడు జరగనున్న గణతంత్ర వేడుకలు ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతముగా జరిగేలా తగు చర్యలను తీసుకున్నారు. రిపబ్లిక్ డే వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మంచినీటి సదుపాయం, రవాణా అండ్ పార్కింగ్ సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచలను తెలిపారు. ఈ కార్యక్రమానికి డిసిపి-2 కె.ఆనంద రెడ్డి, డిసిపి(క్రైమ్స్) పి.వెంకట రత్నం, ఎడిసిపిలు, ఏ.సి.పి-1(ఏ.ఆర్) ఐ.మోహన్ కుమార్, ఏ.సి.పి-2(ఏ.ఆర్) ఎ.రాఘవేంద్ర రావు, ఆర్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులకు అండగా నిలబడాలన్నదే జగన్ తపన
## జి.మాడుగులలో వైఎస్సార్ ఆసరా సంబరాలలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,జనవరి25,ప్రభాతవార్త



నిరంతరం గిరిజనులను ఆదుకోవాలని వారికి అండగా నిలవాలని వారి పురోభివృద్ధికి కృషి చేయాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తపన పడుతూ ఉంటారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలంలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ సంబరాల్లో భాగ్యలక్ష్మి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాలుగో దఫా 0వడ్డీ రుణాలను డ్వాక్రా అక్కాచెల్లెమ్మలకు అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గిరిజనుల ఆర్థిక పురోభివృద్ధి గురించి గిరిజన ప్రాంతంలో మౌళిక వసతులు కల్పన గురించి సాంకేతిక పరిజ్ఞాన విస్తృత గురించి నిరంతరం ఆలోచన చేస్తూ ఉంటారన్నారు. పేదలైన గిరిజనులను ఏ రకంగా ఆదుకుంటే బాగుంటుందని నిరంతరం ఆలోచన చేస్తూ ఉంటారన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా చేయాలని ఆలోచనతోనే 0 వడ్డీ, వైఎస్సార్ చేయూత, స్త్రీనిధి వంటి పథకాలను తీసుకొచ్చారని చెప్పారు. తాను గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జి.మాడుగుల మండలంలో 17 పంచాయతీల్లో తిరగడం జరిగిందని ఆ క్రమంలో అనేకమంది మహిళలు తన వద్దకు వచ్చి జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాల రూపంలో వచ్చినటువంటి డబ్బులతో పిండి మిల్లులు, కిరాణా షాపులు, కుట్టు మిషీన్లు, మేకలు వంటివి కొనుక్కొని ఆర్థికంగా స్థిరపడేటువంటి పరిస్థితిని చూడగలుగుతున్నామని చెబుతున్నప్పుడు తనకు ఎంతో సంతోషం వేసిందన్నారు. మనకు అందరికీ అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డికి మనమంతా మద్దతునివ్వాలని సార్వత్రిక ఎన్నికల్లో ఆయన్ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామన్న మాట నిజమా? కాదా? అని ఆమె డ్వాక్రా అక్కాచెల్లెమ్మలను అడిగారు. ఎన్నికల్లో గెలిచి డ్వాక్రా రుణాలు మాఫీ చేయకుండా మోసం చేస్తే దానికి పరిష్కారం కోసం నాలుగు దఫాల్లో ఆ రుణాలు మాఫీ చేస్తానని జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మాఫీ చేశారన్నారు. జి. మాడుగులకు సంబంధించి 63 గ్రూపులకు గానూ 637 మంది సభ్యులు ఉన్నారని వారికి రూ.12 లక్షల 35 వేల వరకు మీరు చెల్లించాల్సిన 0 వడ్డీ కింద ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిముదు రాంబాబు, స్థానిక ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, మండల అధ్యక్షులు సుర్మని మత్స్య కొండం నాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మత్స్యరాస గాయత్రి, లువ్వాసింగి ఎంపిటిసి గబ్బాడి సన్యాసిదొర, సర్పంచులు, వైసిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా డొక్కా నాగభూషణం
## నియామక పత్రాన్ని అందజేస్తున్న బుద్ధ, పప్పల, ప్రగడ

మునగపాక,జనవరి 25 ప్రభాతవార్త



మునగపాక గ్రామానికి చెందిన దళిత నేత డొక్కా నాగభూషణంను రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ మేరకు మునగపాకలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు నియామక పత్రాన్ని అందజేశారు. తెలుగుదేశం పార్టీలో అంకిత భావంతో పని చేస్తూ పార్టీ ఆవిర్భావం నుండి విశేషమైన సేవలు అందిస్తున్న భూషణమును గుర్తించి రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడం ఎంతో అభినందనీయమని వారు అభినందించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేవరకు రాష్ట్రవ్యాప్తంగా దళితులందరూ కలిసి అంకితభావంతో పనిచేస్తామని, దళిత వ్యతిరేకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష దొడ్డి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షు రాలు ఆడారి మంజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి ముసలి నాయుడు, నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగరావు, ఆడారి జనార్ధన్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజయ్యపేటలో విషాదం... గోతిలో కూలిపోయి యువకుడు మృతి
## కన్నీరు మున్నీరుగా విలపించిన కుటుంబం....



నక్కపల్లి,జనవరి 25, ప్రభాతవార్త

ఒక ఇంటికి సెప్టిక్ ట్యాంక్ కోసం గొయ్యి తవ్వే ప్రయత్నంలో గోతిలో ప్రమాదవశాత్తు పడిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో రాజయ్యపేట గ్రామం అంతా విషాదఛాయలు అలముకున్నాయి కుటుంబం అంతా కన్నీరు మున్నీరై విలపించింది వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం గ్రామానికి చెందిన రంగాల జగదీష్(35) గ్రామంలో ఒకరింటికి సెప్టిక్ ట్యాంకు గొయ్యి తవ్వేందుకు ముగ్గురితో కలిసి వెళ్ళాడు గొయ్యి తవ్విన అనంతరం ఆ సెప్టిక్ ట్యాంకులో తూరలు దించారు. రెండు దించిన తర్వాత ఒక్కసారిగా పక్కనే ఉన్న ఇసుక మ్యాటలు తనపై పడడంతో ప్రమాదవశాత్తు ఆ గోతిలో కూరుకు పోయాడు ఊపురాడకపోవడంతో మృతి చెందాడు. జెసిబి సహాయంతో మృతదేహాన్ని బయటికి తీశారు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్సై ఏ.విభీషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో ఇటువంటి సంఘటన జరగడంతో ఒక్కసారిగా గ్రామం అంతా విషాదఛాయలు అలముకున్నాయి. జగదీష్ భార్య ఐదు నెలలు గర్భవతి చికెన్ సెంటర్‌లో పనిచేస్తూ అప్పుడప్పుడు ఇటువంటి పనులకు వెళుతుంటాడు. అలాంటిది ప్రమాదవశాత్తు సంఘటన జరగడంతో కుటుంబాన్ని ఓదార్చడం ఎవరి తరం కాలేదు కన్నీరు వినిపిస్తున్నారు.

# "కి"లేడి అరెస్ట్
## పుట్టిన బిడ్డను ఇప్పిస్తానని నమ్మించి వైనం -కేజీహెచ్ తీసుకొచ్చి రూ.80 వేలు తీసుకొని పరారు - పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు -నిందితురాలను జైలుకు పంపిన పోలీసులు

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

డబ్బు కోసం పిల్లలు లేని వారిని టార్గెట్‌గా చేసుకొంది. పుట్టిన బిడ్డను ఇప్పిస్తానని నమ్మించి నగదు తీసుకొని ఉడాయించింది. పోలీసుల రంగప్రవేశంతో ఆ కిలేడీ ఆటకట్టింది. పోలీసుల సమాచారం మేరకు కాకినాడకు చెందిన వేణు కోటి కృష్ణవేణి(35)కు పదేళ్ల క్రితం వివాహమైందని, అయితే ఆమెకు పిల్లలు లేరు.దీంతో ఆమె నిరాశకు గురైంది. ఇదిలా ఉండగా కృష్ణవేణి వాళ్ల అత్తను కలుసుకుని తన సమస్యను చెప్పుకుంది, దానిపై ఆమె పిల్లల కోసం విశాఖపట్నం నగరంలోని గాజువాకలోని ఆసుపత్రులలో చికిత్స చేసుకోమని సలహా ఇచ్చింది. అయితే గత నెల 20న, ఆమె తన అత్తతో కలిసి బస్సులో విశాఖపట్నం వైపు వెళుతుండగా, అన్నవరం చేరుకున్నప్పుడు, ఆ సమయంలో ఒక తెలియని మహిళ తన అత్త పక్కన కూర్చున్న బస్సులో ఎక్కింది. ఆ మహిళ వారి సమస్యను తెలుసుకుంది. చట్టబద్ధత ప్రకారం నవజాత శిశువును ఇస్తానని వారిని నమ్మించింది. ఆమె మాటలు నమ్మి కృష్ణవేణి అత్త, తెలియని మహిళతో కలిసి గత నెల 21న కేజీహెచ్‌కు వచ్చారు. ఆ సమయంలో గుర్తు తెలియని మహిళ వారి నుండి రూ.80,000 లు తీసుకొని పిల్లల వార్డుకు వెళ్లి పుట్టిన బిడ్డను తీసుకువస్తానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో కృష్ణవేణి, ఆమె అత్త కెజి హాస్పిటల్‌కి వెళ్లి తెలియని మహిళ గురించి ఆరా తీయగా వాళ్ళు మోసపోయినట్టు గ్రహిబిచారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రంగంలోకి దిగిన వన్ టౌన్ పోలీసులు నిందితురాలు ఏలూరుకు చెందిన దొంగ వాణి(31)గా గుర్తించారు. అనంతరం ఆమెను ఈ నెల 25న అరెస్టు చేశారు. నిందితురాలు కేవలం డబ్బు సంపాదించడం కోసమే ఈ నేరానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేల్చారు.అయితే శిశువులను విక్రయించడం, కొనడం కోసం ఆమెకు ఎలాంటి ఇతర ఫార్వర్డ్ లేదా బ్యాక్‌వర్డ్ లింక్‌లు లేవని కూడా వెల్లడైంది.



14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆర్ఓ రామలక్ష్మి సారధ్యంలో తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో అవగాహన రాలిని నక్కపల్లిలో నిర్వహించారు వీసం రామకృష్ణ నానాజీ ఏవో దెందుకూరు సీతారామరాజు అల్లాడ కొండబాబు తదితరులు ఉన్న దృశ్యం (నక్కపల్లి -ప్రభాతవార్త)

# చిరువ్యాపారులకు దిక్సూచి ఫిన్సోర్స్ క్యాపిటల్

## ప్రముఖ అంకాలజీ చీఫ్ కన్సల్టెంట్ డా.రమావత్‌దేవ్




విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

అధిక వడ్డీరేటులతో బాధపడే చిరువ్యాపారులకు దిక్సూచి ఫిన్సోర్స్ క్యాపిటల్ ఇండియా అని ఫిన్సోర్స్ హోల్డింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్రకుమార్ అన్నారు. విశాఖ సీతమ్మధారలో ఫిన్సోర్స్ క్యాపిటల్ ఇండియా ఎన్‌బిఎఫ్‌సి నూతన కార్యాలయాన్ని ప్రముఖ వైద్యులు అంకాలజీ చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ రమావత్ దేవ్ డాక్టర్ డివిఎస్‌కె సాహిత్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఫిన్సోర్స్ కాపిటల్ ఇండియా తన శాఖలను దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే ఎన్‌బిఎఫ్‌సి గా సర్టిఫికేషన్ పొంది తమ కేంద్ర కార్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటుచేసుకొని వివిధ రాష్ట్రాల్లో శాఖలను విస్తరిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 5శాఖలు ఏర్పాటు చేశామన్నారు. 6నెలల వ్యవధిలో ఫిన్సోర్స్ ద్వారా 3వేల కుటుంబాలకు ఋణాలను మంజూరు చేసామని రాబోయే 6నెలల్లో 15000కుటుంబాలకు రుణాలను మంజూరు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. వందలమంది స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇండియా లోన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ కావూరి రామారావు మాట్లాడుతూ ప్రజలందరూ వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రాకేష్ అలమండ, లోన్స్ హెడ్ కావూరి రామారావు, జనరల్ మేనేజర్స్ జగన్మోహన్, వివి గణపతి షేక్ బాషా ఏరియా మేనేజర్ ఎం వెంకటనాయుడు, శ్రీకర సొసైటీ వైస్ చైర్మన్ పి సాంబశివరావు ప్రముఖ వ్యాపారవేత్త సౌందర్య షాపి ఎండి, సంకా మృతుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునికతను అర్థం పట్టే రీతిలో రంగీత స్టోర్

## ప్రముఖ నటి మేఘనలోకేష్ ప్రశంస

అల్లిపురం, జనవరి 25, ప్రభాతవార్త



రంగీత ఫ్యాషన్ బ్రాండ్స్‌తో అందాల ముద్దుగుమ్మలు ప్రేక్షకులను మెప్పించే రీతిలో క్యాట్‌వాక్ నిర్వహించి అందరినీ అలరించారు. రిపబ్లిక్ డే పురస్కరించుకొని రంగీత తమ స్టోర్‌ను కాకినాడ ఎస్‌ఆర్‌ఎంటి మాల్ నందు గురువారం ప్రారంభించారు. భారతీయ నటి మేఘనా లోకేష్ చేతుల మీదుగా జరిగిన ఈ ఫ్యాషన్ బ్రాండ్ రెండవ అంతస్తులో ప్రారంభించిన ఈ స్టోర్ రాష్ట్రంలో తమ రెండవ కేంద్రమని స్టెల్లారో బ్రాండ్ సీఈవో హిమాన్షు చక్రవర్తి తెలిపారు. స్టెల్లారో బ్రాండ్స్ క్రింద డైరెక్ట్ టు కన్స్యూమర్ భారతీయ ఫ్యాషన్ బ్రార్డ్ రంగీత, తన రెండవ ప్రత్యేకమైన బ్రాండ్ అవుట్‌లేట్‌ను గ్రాండ్ ఓపెనింగ్ ప్రకటించిందన్నారు. దాని ముద్రను ఏపీలో కాకినాడకు విస్తరించిందన్నారు. విశాఖలోని గాజువాకలో దాని మొదటి స్టోర్ అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాల ఫ్యాషన్ అవసరాలను తీర్చడం ద్వారా తన భౌతిక ఉనికిని విజయవంతంగా విస్తరించిందన్నారు.

# వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

అగనంపూడి, జనవరి 25, ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ పరవాడ గ్రామంలో సంతబయలు వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ ఆసరా నాల్గోవ విడత కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెందుర్తి శాసన సభ్యులు అన్నం రెడ్డి ఆదీప్‌రాజు పాల్గొని డ్వాక్రా మహిళల అక్కచెల్లమ్మలకు చెక్కులు పంపిణీ చేశారు. ముందుగా వీరికి పరవాడ మండల ఎంపీపీ పైల వెంకటపద్మ లక్ష్మీ శ్రీనివాసరావు స్వాగతం పలికారు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజు మాట్లాడుతూ మన పెందుర్తి నియోజకవర్గంలో 2614ఎస్‌హెచ్‌జిఎస్‌లో ఉన్న 27,469మంది పెద మహిళలకు గాను 4వ విడతగా 105.81కోట్ల రూపాయలు వైఎస్ఆర్ ఆసరాగా అందించడం జరుగుతుందన అని తెలిపారు. మన పరవాడ మండలంకి సంబంధించి ఎస్‌హెచ్‌జిఎస్ లో ఉన్న 1143మంది పేద మహిళల 12.92కోట్ల రూపాయలు అందించడం జరిగింది అని తెలిపారు. తద్వారా మొత్తం నాలుగు విడతులుగా కలిపి పరవాడ మండలంలో 51.64కోట్ల రూపాయలు జమ చేయ్యడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ పక్షపాత ప్రభుత్వం అన్న విధంగా మహిళ సాధికారతే ధ్యేయంగా స్వయం సహాయక సంఘాలులో ఉన్న పేద మహిళలకు అర్థిక పురోగతి కై ఈ వైఎస్ఆర్ ఆసరా అందించడం జరుగుతుందన్నారు. ప్రజాసంకల్పయాత్రలో డ్వాక్రా మహిళలకు రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన మాట ప్రకారం వైయస్సార్ ఆసరా కింద నాలుగు విడతల్లో పొదుపు మహిళల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిదన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి స్థిరపడాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రడ్డి ధ్యేయం అని ప్రభుత్వ ఏ పథకం అమలుచేసిన మహిలల పేరుతోనే అందిసుతన్నారని రానున్న ఎన్నికల్లో మహిళలు అందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలిచి మరోసారి ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ పైలా సన్యాసిరాజు పరవాడ మండల వైఎస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు బూస అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు డ్వాక్రా ఏపిఎం కనకమ్మ పరవాడ మంలగల సర్పంచ్‌లు ఎంపీటీసీలు నామినేటెడ్ పదవులు ఉన్న నాయకులు, మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపీటీసీలు పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ అధికారులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బొత్స ఝాన్సీను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా శ్రేణులు

ఆరిలోవ, జనవరి 25, ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ సతీమణి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మిను అధిష్ఠానం అభ్యర్థిత్వాన్ని నిర్ణయించి, ప్రకటించిన నేపధ్యంలో ఆమెను వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవత్స వ, రాష్ట్ర మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు పెదాడ రమణి, మాజీ వుడా చైర్మన్ పిఎస్ఎన్ రాజు, కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్ రావు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు, సీనియర్ నాయకులు లింగం శ్రీనివాస్, భవాని శంకర్, నీలకంఠం తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైఎస్‌పాకలు ఆశ్రమపాఠశాల విద్యార్థిని మృతి!

## అనారోగ్యంతో దీర్ఘకాలిక సెలవులో విద్యార్థిని-బాధితులను పరామర్శించిన యాజమాన్యం



కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త

అనారోగ్యంతో దీర్ఘకాలిక సెలవులో ఉన్నటువంటి మండలంలోని వైఎస్‌పాకలు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాలకు చెందిన విద్యార్థిని సెగ్గె వరలక్ష్మి(14) ఎట్టకేలకు గురువారం తన స్వగ్రామమైన బట్టపనుకుల గ్రామంలో మృతిచెందింది. విద్యార్థిని సెగ్గె వరలక్ష్మి రెండు సంవత్సరాల క్రితం పాఠశాలలో ఆరోతరగతిలో జాయిన్ అయినప్పటికీ, అనారోగ్య కారణంలో తరచూ పాఠశాలకు సెలవుపెట్టి స్వగ్రామం వెళ్లేదని పాఠశాల యాజమాన్యం తెలిపారు. అయితే తరచూ శెలవుపై వెళ్లడంపై విద్యార్థిని తల్లిదండ్రులతో లిఖితపూర్వక లేఖ రాయించుకున్నట్టు యాజమాన్యం వివరించారు. అయితే స్వగ్రామంలోనే ఎక్కువగా ఉంటూ చికిత్సపొందుతున్న విద్యార్థిని సెగ్గె వరలక్ష్మి ఎట్టకేలకు గురువారం మృతిచెంతదడంతో విషయం తెలుసుకున్న పాఠశాల హెచ్‌ఎం, డిప్యూటివార్డెన్ తదితర సిబ్బంది గురువారం బట్టపనుకుల గ్రామంవెళ్లి విద్యార్థిని కుటుంబాని పరామర్శించి, ఓదార్చి కొంత ఆర్థికసాయం కూడా అందించారు. ఈ విషయాన్ని సంభంధిత శాఖ ఉన్నతాధికారులకు సమాచారమిచ్చినట్టు పాఠశాల యాజమాన్యం వివరించారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరకృషి!

## కొయ్యూరు సిఐగా బాధ్యతలు స్వీకరించిన పి.వెంకటరమణ



కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త

శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతర కృషిచేస్తూనే ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలతో సత్సంభంధాలు పెంపొందించుకుంటానని కొయ్యూరు నూతనసిఐగా గురువారం బాధ్యతలు స్వీకరించిన పి.వెంకటరమణ తెలిపారు. ఇంతవరకు ఇక్కడ సిఐగా విధులు నిర్వహిస్తున్న బాజీలాల్‌ను ఏలూరురేంజ్‌కు బదిలీ చేయడంతో అల్లూరిజిల్లా, డిటిసిలో సిఐగా పనిచేస్తున్న వెంకటరమణను కొయ్యూరు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కొయ్యూరు నూతన ఎస్ఐ బాలకృష్ణ, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, మంప అదనపు ఎస్ఐ దేముడు, సిబ్బంది తదితరులు నూతన సిఐ వెంకటరమణకు అభినందనలు తెలియజేసారు.



# 'వాలు'గూడెంలో..'నీళ్లు'కు కరవు..!

## తాగునీటికై ఊటగెడ్డలే వారికి ఆధారం

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త

మండలంలోని అతిమారుమూల మఠంభీమరం పంచాయితీ, వాలుగూడెంలో గిరిజనులు తాగునీటికై ఇక్కట్లు ఎదు ర్కొంటున్నారు. సుమారు 70కుటుంబాలుతో రెండువీధులుగల వాలుగూ డెంలో నేటికీ సరైన రక్షతమంచినీటి పథంలేదు. రోడ్డుపాయింట్ గ్రామాల్లో జల్‌జీవన్‌మిషన్ పేరుతో ఇంటింటికి కుళాయిలు అంటూ హడావుడి చేస్తున్న పాలకులకు తమలాంటి మారుమూల గిరిజనుల తాగునీటి కష్టాలు తెలియవా? తాము కేవలం ఎన్నికల సమయంలోనే గుర్తొస్తామా? అంటూ గిరిజనులు వాపోతున్నారు. రక్షితమంచినీరులేక తాము ఊటగెడ్డలపై ఆధారపడి అనారోగ్యంపాలవుతున్నామని, పాలకులు తమ ప్రాణాలతో చెలగాటం ఆడవద్దంటూ గ్రామగిరిజనులు ముఖ్యంగా మహిళలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాన్ని, తమను మనుషులుగా గుర్తించి తమగ్రామంలో రక్షితమంచినీటి పథకం ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

# ఎస్ఈబి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

## గంజాయి, నాటుసారా, మద్యం అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు, చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి, జనవరి 25, ప్రభాతవార్త

సాదారణ ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి జిల్లాకు కొత్తగా వచ్చిన స్పెషల్ ఎనోఫర్స్మెంట్ బ్యూరో అధికారులతో జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సెబ్ స్టేసన్ పరిధిలో కొత్తగా నాటు సారా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తిగా నాటుసారా నిర్మూలనకు కృషి చేయ్యాలని విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను పరివర్తన కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. నాటుసారా తయారీ, రవాణా, అమ్మకందారులపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే పిడి యాక్ట్ నమోదు చేయలని ఆదేశించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఇతర ప్రాంతాలనుండి వచ్చే అక్రమ మద్యం రవాణా అరికట్టేందుకు జిల్లాలో అక్రమ మద్యం అమ్మకం దారులపై నిఘా ఉంచాలని ఇతర శాఖల సమన్వయంతో పనిచేసి అక్రమ మద్యం పూర్తిగా నివారించాలన్నారు. గంజాయి రవాణా మార్గాలను నిఘా కొనసాగించి తరుచూ నేరాలు పాల్పడుతన్న నిందితులను బైండోవర్ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సెబ్ బి విజయభాస్కర్ పాల్గొన్నారు.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా భగవంత్ కేసరి



ఆరిలోవ, జనవరి 25, ప్రభాతవార్త

ధియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని ఈ సందర్భంగా జీ తెలుగు బనావో బేటీకో షేర్ కాంటెస్ట్ని నిర్వహించనుందని, ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్ని పొందుతారని మీడియా ప్రతినిధి తెలిపారు. అంతేకాకుండా తెలుగు ప్రేక్షకులను బుల్లితెర పై అలరిస్తున్న తారలు తమ జోడీతో కలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను అందిస్తోందన్నారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిధిగా సూపర్ జోడి ప్రారంభమవుతుందని, ఇది ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారమవుతుందని యాంకర్ ఉదయబాను సూపర్ జోడి షోతో ఇవ్వనున్నారని ఈ షోకి న్యాయ నిర్ణేతలుగా నటి మీనా, కొరియాగ్రాఫర్ రఘుమాస్టర్ , దేవి విజయ్‌కుమార్ వ్యవహరించనున్నారు.


# రోడ్డుప్రమాదంలో కొయ్యూరు ఎంపిపిరమేష్..!

## టైరుపేలి ఆటోను ఢీ-ఎంపిపి క్షేమం,ఆటోలో ఇద్దరికి గాయాలు

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త

మండల పరిషత్ అధ్యక్షులు బడుగురమేష్ ప్రయాణిస్తున్న కారు రోడ్డుప్రమాదానికి గురైంది. గురువారం మధ్యాహ్నం కొయ్యూరు నుండి తన కారులో నర్సీపట్నం వెళ్తున్న ఎంపిపి రమేష్ కారు యొక్క ఫ్రంట్‌టైరు పప్పుశెట్టిపాలెం జంక్షన్‌వద్దకు వెళ్లేసరికి అకస్మాత్తుగా పేలిపోవడంతో అదుపుతప్పిన కారు ఆ సమయంలో ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎంపిపి రమేష్‌కు ఎటువంటి గాయాలవకపోయినప్పటికీ కారు ధ్వంసమైంది. కాగా ఆటోలో ప్రయాణిస్తున్న మాడుగుల దగ్గరలోని రేవళ్ల గ్రామానికి చెందిన ఇరువురు గాయాల పాలై, అందులో ఒకరికి కాలు, ఒకరికి చేయి విరిగినట్టు తెలుస్తోంది. కాగా క్షతగాత్రులను వెంటనే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. కాగా ఎంపిపి రమేష్‌ను మండలానికి వైసిపినేతలు జల్లి బాబులు, బండిసుధాకర్, పెట్లగాంధీ, పాటిశేఖర్,బకులూరు సర్పంచ్ పొట్టికశ్రీను, నీలాపుసూరిబాబు, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ రాజు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

# వేడుకగా శ్రీరామజ్యోతి ఉత్సవం



జగదాంబ, జనవరి 25,ప్రభాతవార్త

ద్వారకానగర్ శంకరమఠం ఎదురుగా గల శ్రీభక్తమార్కండేయ ట్రస్ట్‌వారి ఆధ్వర్యంలో శ్రీరామప్రాణప్రతిష్ట సందర్భంగా పద్మశాలి భవనంలో వేడుకగా శ్రీరామజ్యోతి కార్యక్రమాన్ని ట్రస్టుసభ్యులు నిర్వహించారు. ప్రముఖ సంగీత కళాకారిణి మనోరంజని సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకురాలు జి.శారద శిష్యబృందం భక్తరామదాసు కీర్తనలు ఆలపించారు. ప్రముఖ ఆధ్యాత్మకవేత్త ఎంవి.రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యహరించగా శ్రీభక్తమార్కొండేయ ట్రస్టు సభ్యులు నటరాజ పరమేశ్వరన్ పాల్గొన్నారు.

# రంజింపచేసిన 'మను మెలోడీస్' సినీ గీతాలు

జగదాంబ, జనవరి 25, ప్రభాతవార్త

మను మెలోడీస్ సంగీత సంస్థ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం హాల్లో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం రంజింపచేసింది. ముందుగా జర్నలిస్టు చింతాప్రభాకర్, వెంకటేష్‌మాష్టార్,గాయకుడు శ్యామ్‌సుందర్ ప్రభృతులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
ROSAR బ్రాంచ్, విశాఖపట్నం-530003 (ఆం.ప్ర)

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSAR బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీతల వివరములు : శ్రీమతి సింహాద్రి పద్మావతి,** భర్త : శ్రీ సింహాద్రి పెంటయ్య, డి.నెం.55-1-19, ఫ్లాట్ నెం.6, తరుణి అపార్ట్‌మెంట్స్, జెఆర్ నగర్, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం - 530022. **సహ- ఋణగ్రహీత: శ్రీ సింహాద్రి గోవిందరావు,** తండ్రి : పెంటయ్య, డి.నెం. 55-1-19, ఫ్లాట్ నెం.6, తరుణి అపార్ట్‌మెంట్స్, జెఆర్ నగర్, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం - 530022. **హామీదారు : శ్రీ టంగుడు శ్రీనివాసరావు,** తండ్రి: టి. నరసింగ మూర్తి, డి.నెం.55-1-18, హరి అపార్ట్‌మెంట్, జెఆర్ నగర్, పాత వెంకోజీపాలెం, విశాఖపట్నం - 530022. **(హౌసింగ్ లోన్ ఖాతా నెం.26170600022980)**

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 28-08-2023 దినపత్రికలో ప్రచురించిన తేది: 09-09-2023 | 14-11-2023 | 18-11-2023 | 06-01-2024 |

చెల్లించవలసిన మొత్తం: రూ.36,26,291.72 పై (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల తొంభై ఒక్క రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) + తేది.27-08-2023 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

**స్థిరాస్తి వివరములు:**
విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు జివిఎంసి ఏరియా పరిధి, మద్దిలపాలెం గ్రామం (జివిఎంసి విశాఖపట్నం, టౌన్ సర్వేయర్ గారు జారీ చేసిన ఎండోర్స్‌మెంట్ సి.ఎ.నెం.02767002267/19/CCP, తేది.11.01.2019 ప్రకారం) కొత్త సర్వే నెం.22/5బి, వెంకోజీపాలెం గ్రామం, మద్దిలపాలెం శివారు, పాత సర్వే నెం.22, జగన్నాధరాజు నగర్, అసెస్మెంట్ నెం.1086085184, డి.నెం.55-1-19/7 లోని 666 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 32.23 చ॥గ॥లు లేదా 26.948 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలో తరుణి అపార్ట్‌మెంట్స్, మొదటి అంతస్తు నందు 890 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా), సెల్లార్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ మరియు ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.1124189M025111792తో గల ఫ్లాట్ నెం.6 ఆస్తి. **హద్దులు: తూర్పు:** 50 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ఫ్లాట్ నెం.26, **పడమర:** ఫ్లాట్ నెం.23, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.24. **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.6 హద్దులు: తూర్పు:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కామన్ కారిడార్ మరియు మెట్లు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.5.

తేది : 25-01-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
బీచ్ రోడ్డు బ్రాంచ్ (15101), విశాఖపట్నం. ఫోన్ : 9010220111

**బంగారు నగల వేలము ప్రకటన**

ఈ దిగువన ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై బ్యాంకు నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ రిజిష్టర్ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున వారు బ్యాంకునకు తాకట్టు పెట్టిన బంగారు నగలు **తేది.15-02-2024 అనగా గురువారం మధ్యాహ్నం గం.3-00 లకు** బ్యాంకు నందు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వేలములో పాల్గొనదలచిన వారు **రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు)** ధరావత్తు సొమ్మును **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా", బీచ్‌రోడ్డు బ్రాంచి, విశాఖపట్నం** పేరున డిడి/బ్యాంకర్స్ చెక్ ద్వారా బ్యాంకు పనిచేయు వేళలలో జమచేసి వేలములో పాల్గొనవలెను. వేలములో వస్తువులు పాడుకొనిన వారు మిగతా సొమ్మును **అదే రోజు** బ్యాంకు నందు చెల్లించి వస్తువులను పొందవచ్చును. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి కలిగిన వ్యక్తులు సదరు బహిరంగ వేలములో బంగారు నగలు కొనుగోలు చేయవచ్చును. వేలమునకు సంబంధించిన వివరములు ఇతర విషయములు బ్యాంకు పనిచేయు వేళల యందు బ్యాంకు యొక్క కార్యనిర్వహణాధికారి వారిని సంప్రదించగలరు.

ఎట్టి కారణములు చూపకుండా వేలము తేదీలలో మార్పులు చేయుటగాని, రద్దు చేయుటకు గాని, వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని బ్యాంకునకు సర్వహక్కులు కలిగియున్నవి.

| క్ర.సం | ఖాతా నెం. | ఋణగ్రస్తుని పేరు | ఆభరణముల వివరములు | గ్రాస్ బరువు గ్రా.లలో |
|---|---|---|---|---|
| 1 | 41254041566 | ప్రహరాజు వసంత, 14-41-4/4, ఎఫ్ఎఫ్-1, 1వ ఫ్లోర్, జానకి రెసిడెన్సీ, గోఖలే రోడ్డు, విశాఖపట్నం. | గాజులు-2 | 14.55 |
| 2 | 41625112531 | ప్రహరాజు వసంత, 14-41-4/4, ఎఫ్ఎఫ్-1, 1వ ఫ్లోర్, జానకి రెసిడెన్సీ, గోఖలే రోడ్డు, విశాఖపట్నం. | చైన్ - 1 | 11.63 |

తేది: 25-01-2024, ప్రదేశం : విశాఖపట్నం సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బీచ్‌రోడ్డు బ్రాంచ్



**ఇండియన్ బ్యాంక్** (इंडियन बैंक)
**విశాఖపట్నం శాఖ**
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.15-02-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు** బకాయి మొత్తం **ది.24-01-2024 నాటికి రూ.53,39,348/- (అక్షరాల యాభై మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత: శ్రీ పెంటకోట వేధ,** తండ్రి : అప్పారావు, డి.నెం.53-23-26, చైతన్య నగర్, ఆర్‌టిసి డిపో దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం. **హామీదారు: శ్రీమతి ఎమ్.అమలెందు,** భర్త : జె. రమేష్, ఎమ్ఐజి - 161, నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు** గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 800 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా మరియు 200 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1000 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.201 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై. ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG40 | రూ. 11.69 లక్షలు (అక్షరాల పదకొండు లక్షల అరవై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.17 లక్షలు (అక్షరాల ఒక లక్షా పదిహేడు వేల రూపాయలు మాత్రమే) | 15-02-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు** గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 875 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా మరియు 218.75 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1093.75 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై. ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG41 | రూ. 12.41 లక్షలు (అక్షరాల పన్నెండు లక్షల నలభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.24 లక్షలు (అక్షరాల ఒక లక్షా ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | 15-02-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.14.02.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి,
తేది : 25-01-2024 ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం



**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్
1-68-1, ప్లాట్ నెం.86, సెక్టార్-2, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం - 530017, ఆంధ్రప్రదేశ్. Mail: mvpvis@bankofbaroda.com

**డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత: శ్రీమతి వద్దమని సంధ్య ప్రియ దర్శిని,** డి.నెం. 22-1-20, చెంగలరావు పేట, టౌన్ కొత్త రోడ్డు, అగ్రహారం, విశాఖపట్నం - 530001. **హామీదారు : శ్రీ కోరుగంటి గోవింద్,** డి.నెం. 22-1-20, చెంగలరావు పేట, టౌన్ కొత్త రోడ్డు, అగ్రహారం, విశాఖపట్నం - 530001. **(హోమ్ లోన్(టెర్మ్‌లోన్) 26170600022991), టెర్మ్‌లోన్ (26170600022869).**

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్ , మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - లోను ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.17-01-2024**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.29-12-2023** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **రూ.22,95,112.03/- + అన్ సర్వీడ్ వడ్డీ రూ.52,403/- + తేది.29.12.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**
విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ పరిధిలో, జివిఎమ్‌సి, చినముషిడివాడ గ్రామం, సర్వే నెం.177/1, పట్టా నెం.250, గోపాలకృష్ణ నగర్ వద్ద ప్లాట్ నెం.లు 9&10 లోని 1000 చ॥గ॥లు లేదా 836.127 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 42.25 చ॥గ॥లు లేదా 35.326 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలో డివిఆర్ రాజు ఎన్‌క్లేవ్ నాల్గవ అంతస్తు (తూర్పు ముఖం) నందు 1025 చ॥అ॥లు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల పునాది స్థాయి వరకు ఉన్న నివాస ఫ్లాట్ నెం.ఇ-4 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.11, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** దేవబత్తుల శ్రీనివాసరావు గారికి చెందిన ప్లాట్ నెం.8బి లోని ఆస్తి, **ఉత్తరం :** డా॥ లావణ్య ముఖర్జీ గారు అమ్మిన ఆస్తి. **ఇప్పటికే ఉన్న కొలతలు : తూర్పు భాగం :** 90'.00" అ॥లు లేదా 27.43 మీ॥లు, **దక్షిణ భాగం :** 99'.99" అ॥లు లేదా 30.47 మీ॥లు., **పడమర భాగం :** 90'.00" అ॥లు లేదా 27.43 మీ॥లు., **ఉత్తర భాగం:** 99'.99" అ॥లు లేదా 30.47 మీ॥లు., **నాల్గవ అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం. ఇ4 హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** మెట్లు మరియు కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ డక్ట్.

తేది : 25-01-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

శుక్రవారం, 26 జనవరి, 2024



# ఏయూ ఉపకులపతి పీవీజీడి ప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయల






విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా సమర్ధవంతమైన సేలనకు గాను రాష్ట్ర భ్రుత్వం రెండోవ సారి ఉపకులపతిగా నియమించిన ఆచార్య పీవీజీడీ ప్రసాద్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర మ్రన్ కాయల వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మిగతా 8లో

# రానున్నది టీడీపీ జనసేన ప్రభుత్వమే



### సీఎం జగన్ స్వరం మారింది -ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

ఏపీలో రానున్నది టీడీపీ జనసేన ప్రభుత్వమే నని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈసందేశమే ప్రస్తుతం రాష్ట్ర వ్యాప _ంగా వినిపిస్తోందని ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత కనబడుతోందని సీఎం జగన్‌కు భవిష్యత్తు అర్ధమైందని తన ఓటమి తనకి వినబడిందని అందుకే జగనన్న స్వరం మారిందన్నారు. 2021లో జగన్ నా వెంట్రుక కూడా ఎవరూ పీకలేరనేవారని 2022లో నన్నే నమ్మండి అనే వారని, మిగతా 8లో

# ఎన్నికల సమరానికి సిద్ధం

### ఎన్నికల శంఖరావం సిద్ధం టైటిల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి బొత్స, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి సుబ్బారెడ్డి -27న ఉత్తరాంధ్రలో పార్టీ కేడర్‌ను సమయాత్తం చేస్తున్నాం ..మంత్రి బొత్స -అయిదేళ్లపాలన నచ్చితినే ఓటు వేయమని అడిగే సీఎం జగన్ -పక్క రాష్ట్రాల నుంచి వచ్చిన దుష్ట శక్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం : వైవీ సుబ్బారెడ్డి


8లో

# దిక్కులు చూస్తున్న వైకాపా?!.....జోష్ మీదున్న తెదేపా..జనసేన..?!

జనసేన

### గాజువాక బరిలో తెదేపా...జనసేన నేతలు పోటాపోట -పవన్ మళ్ళీ పోటీ చేసే అవకాశం...?-గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న తెదేపా...జనసేనా...? -వైకాపా అనిశ్చతే కారణమా...? -వైకాపా కేడర్‌లో సన్నగిల్లుతున్న ధీమా...?

గాజువాక జనవరి25,ప్రభాతవార్త

మరికొద్ది నెలలలో 2024సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపధ్యంలో.....గాజువాక వైకాపాలో అనిశ్చత ఇంకా కొనసాగుతునేఉంది. ఇంచార్జ్ మార్పుతో మొదలైన అనిశ్చిత, కేడర్‌లో అయోమయానికి దారితీసింది. దిశ దశ నిర్ధేసించే నేత కరువవడంతో కేడర్ చెట్టుకొకరు పుట్టకొకరయ్యారు. అంతటితో ఆగని కొంతమంది ముఖ్యనేతలు పక్కపార్టీలవైపు క్యూ కడుతున్నారు. దీంతో మిగతా 8లో

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్


5లో

# జీవీఎల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

విశాఖలో బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహా రావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. మూడు సంవత్స రాలుగా విశాఖలో ఉన్న అనేక సమస్యలపై పని చేస్తున్నాను స్థానిక ఎంపీ కంటే విశాఖలో ఎక్కువగా పనిచేస్తున్నాని తెలిపారు. దేశ ప్రధాని మోదీకి ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారు. అని 100సంవత్స రాల్లో సాధ్యం కానివి తన హాయాంలో చేసి చూపించారు. వచ్చే ఎన్నికల్లో మాదే గెలుపు అని రాహుల్ గాంధీ ప్రజల మూడ్‌తో సంబంధం లేకుండా ఉన్నారుఅన్నారు. కాంగ్రెస్‌కి 35ఎంపీ స్థానాలకే పరిమితం అవుతుందని జ్యోశ్యం చెప్పారు.

# ఓటు హక్కు సద్వినియోగంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ


8లో

### ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి



# రాజకీయ కేంద్రాలుగా మారుతున్న యూనివర్సిటీలు

### పిఎవిఎన్ మాధవ్



8లో

# ఎన్నికలకు వైఎస్ఆర్సీపీ పార్టీ సిద్ధం పేరుతో రెడీ...

### ఇక నుంచి ఎన్నికలకు సిద్ధం అని పిలుపు -రాష్ట్ర వ్యాప్తంగా మూడు సిద్ధం పేరుతో మూడు సభలు -ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు



8లో

# సంపూర్ణ మహిళా సాధికారత దిశగా జగనన్న అడుగులు : ముత్తంశెట్టి


8లో

# ఎంవివి పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు

### 27వ రోజుకి 11కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్ర -ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి


8లో

# ఆంధ్రప్రదేశ్‌లో బ్రిటిష్, సామంత రాజుల పాలన కొనసాగుతుంది

### బీసీల ద్రోహి సైకో జగన్‌రెడ్డి-చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే జగన్ మళ్ళీ జైలుకే-బీసీ కులానికి వెన్నుదన్నుగా టీడీపీ-జయహో బీసీ కార్యక్రమంలో బుద్ధ, పప్పల, ప్రగడ


8లో



విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు వద్దు అని తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ముళ్లు గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలను గణబాబు ఫ్లెక్సీలను చింపుతూ గణబాబు ఎమ్మెల్యేగా మాకు వద్దు ఆయనకు టీడీపీ అభ్యర్ధిగా మరల సీటు ఇవ్వద్దు అని నినాదాలు చేస్తు కుమ్ములాట మొదలుపెట్టారు

-విశాఖపట్నం, ప్రభాతవార్త

# ప్రతి పేదింటిలోనూ సీఎం జగన్ పెద్ద కొడుకై వెలిశాడు..

### డిప్యూటి సీఎం ముత్యాలనాయుడు


4లో

## ఏయూ ఉపకులపతి పీవీజీడీ ప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయల

7వ పేజీ తరువాయి..

ఆంధ్ర యూనివర్సిటీ గడిచిన నాలుగు సంవత్సరాలలో ఏయూ రూపురేఖలు మార్చి ఈ నాలుగు సంవత్సరాలలో దేశంలో ఏయూ ర్యాంకింగ్ ఎంత అన్నది చూస్తే 99శాతం అభివృద్ధి చెందిన విషయం తెలిసిందే అలాగే రాబోయే మూడు సంవత్సరాలలో ప్రసాద్‌రెడ్డి శక్తిని మించి కష్టపడి దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టబోతున్నారు కృషి చేస్తారని డా.సీఆర్‌రెడ్డి నుంచి ఈ రోజు ప్రసాద్‌రెడ్డి వరకు అంతర్జాతీయ స్థాయిలో ఏయూ నిఅభివృద్ధి చెందడం దేశ విదేశాల నుంచి విద్య కోసం రావడం ఎంతో మందిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన ఆంధ్రయూనివర్సిటీకి మరల రెండవసారి ఉపకులపతిగా నియమితులైన ప్రసాద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపకులపతిగా నియించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు వెంకటరెడ్డి తెలిపారు.

## ఎన్నికలకు వైఎస్ఆర్సీపీ పార్టీ సిద్ధం పేరుతో రెడీ..

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికలకు వైఎస్ఆర్సీపీ పార్టీ సిద్ధం పేరుతో రెడీ గా వుందని, ఇక నుంచి ఎన్నికలకు సిద్ధం అని పిలుపు ఇవ్వనున్నా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మూడు సిద్ధం పేరతో మూడు సభలు నిర్వహించనున్నామని ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో ప్రతిపక్షాల పొత్తులు ఆరోపణల దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 27నుంచి ఎన్నికల సమరానికి తొలి అడుగు వేస్తున్నట్లు తెలుస్తోందని పార్టీ నాయకులు తెలియజేశారు. ఈనెల 27న భీమిలి లో జరగబోయే సభ నుంచి ఎన్నికలకు మేము సిద్ధం అనే సౌలను ప్రతిపక్ష పార్టీలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇవ్వనున్నారని అలాగే రాష్ట్ర ప్రజలు, కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి రాబోయే కాలంలో వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాచరణ గురించి చెప్పనున్నారు. ఉత్తరాంధ్రలోని 34నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు ఎంపీలు నాయకులు, కార్యకర్తలు అభిమానులుసుమారు 4లక్షల మంది ఈ భీమిలి సభలో పాల్గొంటారని వై వి సుబ్బారెడ్డి తెలిపారు.

## ఓటు హక్కు సద్వినియోగంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృధ్వీతేజ ఇమ్మడి పిలుపునిచ్చారు. ఏపీ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. భారతదేశ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను నిలబెడతామనీ ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఉద్యోగులందరి చేత సీఎండి పృధ్వీతేజ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి చంద్రం ఏ వి వి సూర్యప్రతాప్ సీజీఎంలు ఎం రామకృష్ణ వి విజయలలిత, జె శ్రీనివాసరావు, బి రామచంద్రప్రసాద్ సుమన్ కళ్యాణి అప్పి రవికుమార్, పి శ్రీనివాస్, ఎస్ హరిబాబు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమరానికి సిద్ధం


**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి**



సార్వత్రిక ఎన్నికల సమరానికి వైఎస్ఆర్ సిద్ధమైంది. ఈనెల 27 నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ సందర్భంగా భీమిలిలో తొలిక్యాడర్ సమావేశం గురువారం నిర్వహించారు. ఎన్నికల శంఖారావం సభను సిద్ధం టైటిల్‌తో అభివర్ణించారు. సిద్ధం టైటిల్ పోస్టర్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డిలు ఆవిష్కరించారు. దీంతోపాటు సిద్ధం థీమ్ పాటను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న భీమిలిలో సీఎం జగన్‌తో తొలిక్యాడర్ సమావేశం జరగబోతోందన్నారు.ఎన్నికల వేళ మొదట ఉత్తరాంధ్రలో ఉన్న పార్టీ కేడర్‌ను సమాయత్తం చేస్తున్నామన్నారు. సీఎం జగన్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. రాష్ట్రంలో ఉన్న దుష్ట శక్తులను ఎలా ఎదుర్కోవాలో ఈ సభలో సీఎం చెబుతారన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ఎంత అభివృద్ధి చేశామో, సంక్షేమ కార్యక్రమాలు చేశామో తెలిపారని ఆయన తెలిపారు. సీఎం మాట చెబుతున్నారని, మేము చేసిన మంచిని చూసే మళ్లీ మాకు అవకాశం ఇవ్వండి అని చెప్పారన్నారు. ఏ రాజకీయ నాయకుడు ఇలా చెప్పడం చూడలేదన్నారు. ఓటు లేని వ్యక్తులు ఈ రాష్ట్రంలోకి వచ్చి రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ రాష్ట్రానికి సంబంధంలేని వాళ్లు ఎలా ఉద్ధరిస్తారని చెబితే ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జిల్లా ఎన్నికలలో భాగంగా 34 నియోజకవర్గాల కార్యకర్తలు, గృహ సారథులు పాల్గొంటారని పార్టీ సమన్వయకర్త వైవీ .సుబ్బారెడ్డి చెప్పారు. 27న జరిగే సభలో ఈనాలుగున్నర ఏళ్లల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేసిన పాలనను కార్యకర్తలకు తెలియజేస్తామన్నారు. ఎన్నికల తరుణంలో సీఎం జగన్ పై, ప్రభుత్వంపై పక్క రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చేస్తున్న కుట్రలను కార్యకర్తలకు తెలియజేయడానికి ఈ సభలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదట సభను ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారని బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సభకు రెండున్నర లక్షల నుంచి మూడు లక్షల వరకు కార్యకర్తలు హాజరవుతారని అంచనా వేస్తున్నామని ఆయన చెప్పారు. వైస్సార్ చనిపోయినప్పుడు ఉన్న పరిస్థితులు అందరికీ తెలుసన్నారు. అలాంటి పార్టీలో పర్సులు ఉండని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాంటి కాంగ్రెస్‌లో ఉండి విమర్శలు చేయడం సరైనది కాదని ఆయన హితవు పలికారు. కుటుంబ విషయాలను ఇలా సమావేశాల్లో పెట్టడం ఆమెకే తెలియాలని, చంద్రబాబు స్క్రిప్ట్ చదవి అబద్ధాలు చెబుతున్నారని ఆయన విమర్శించారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జగదాంబ, జనవరి 25,ప్రభాతవార్త**



ఈనెల 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలోసంబంధిత ఏర్పాట్లను జిల్లాకలెక్టర్ సంబంధితజిల్లా అధికారులు పరిశీలించారు. భీమిలి మండలం సంగివలస గ్రామంలోఏర్పాటు చేస్తున్న సభా స్థలిని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, నగర పోలీస్ కమిషనర్ డా.ఎ.రవి శంకర్ అయ్యన్నార్, జీవిఎంసి కమిషనర్ సాయి కాంత్ వర్మలతో కలిసిగురువారం సంయుక్తంగా సందర్శించారు. సభా వేదికను, అక్కడ జరుగుతున్నబ్యారికేడింగ్ ఏర్పాట్లను, హెలిప్యాడ్ వద్దజరుగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేసారు. పటిష్టచర్యలు చేపట్టాలని చెప్పారు. ఆయనవెంట విశాఖపట్నం ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణ మహిళా సాధికారత దిశగా జగనన్న అడుగులు అంటున్న ముత్తంశెట్టి

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా వార్డు సమన్వయకర్త పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో 5వ విడత ఆసరా కార్యక్రమం 6వ వార్డులో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు సాదర స్వాగతం పలకడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాలనలో ఈ నాలుగున్నర ఏళ్లలో 5వ వార్డులో అందించిన సంక్షేమ చేసిన అభివృద్ధి ని ప్రజలకు పోతిన హనుమంతురావు వివరించడం జరిగింది. నాలుగో విడత ఆసరా పథకం ద్వారా 46కోట్ల 25లోలు రూ. లబ్ది చెక్కును ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా మహిళలకు అందివ్వడం జరిగింది. అనంతరం ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో అక్కాచెల్లెళ్ళు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై జగన్ జై ముత్తంశెట్టి అంటూ నినాదాలతో హోరెత్తించిన మళ్ళీ జగనన్నే రావాలి మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో పేదవారు ఏదైన్న జగనన్న పాలనలో ఉన్నోడు ఏదున్నున్నాడు అని, ఇప్పుడు జరుగుతున్నది పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం అని, పేదలకు పెత్తందారులకుమధ్య యుద్ధం అని పేదల పక్షాన నిలబడి జగన్ భీమిలిలో సంక్షేమం ద్వారా వెలుగులు నింపిన గొప్ప నాయకుడు జగనన్న అని, ప్రజలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని పాలనలో నూతన ఒరవడులతో నాడు గాని నేడు గాని నేడు జగనన్న ముఖ్యమంత్రి కి చేయని పాలన చేసి రాజన్న పాలన మళ్ళీ జగనన్నతోనే సాధ్యం అనేలా చేసి ప్రతి పేద మధ్య తరగతి ప్రజల గుండెల్లో నిలిచారని బూటకపు మాటలు చెప్పి పబ్బం గడుపుకునే విధానం గత నాయకులదిలా జగనన్నకు తెలియదు అని, జగనన్నకు చేతలతోనే పాలన చేసి చూపడం తెలుసుకని అలాంటి నాయకుడు మళ్ళీ వస్తేనే మీ బ్రతుకులు మరింత బాగుపడతాయి కనుక ఆయన చేసిన మేలు మరవకుండా రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని నేను ఇక్కడ నిలబడితేనే అక్కడ జగనన్న ముఖ్యమంత్రి అవుతారని ముఖ్యంగా మీ మహిళలకే ఆయన అన్నిటా పెద్ద పీట వేసారు కనుక మీరు మరల జగనన్నను బాధ్యతతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, 5వ వార్డ్ వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది టీడీపీ జనసేన ప్రభుత్వమే

7వ పేజీ తరువాయి..

2023లో మిమ్మల్నే నమ్ముకున్నా అన్నారని 2024లో మాత్రం హ్యాపీగా దిగిపోతానంటున్నారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో అధికారంలో ఉన్న నాయకుడి నోట్లోంచి ఈ మేకపోతు గాంభీర్యం పలుకులు వచ్చాయింటే తమ ఓటమి అనివార్యమని తేలిపోయిందన్నారు 56నెలలుగా అధికారంలో ఉన్నా నేను బెటుర్ గానే చేశానని అనుకుంటున్నా..ఇప్పటికిప్పుడైనా దిగిపోతా అంటూ సీఎం జగన్ కొత్త ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే కూల్చడం విపక్ష నేతల్ని కేసుల్లో ఇరికించడమే లక్ష్యంగా అడుగులు వేశారు. తప్ప ఏ రోజూ రాష్ట్రాభివృద్ధి ఉద్యోగ కల్పన గురించి పాటుపడిందే లేదని సీఎం జగన్ ఉద్దేశించి గంటా పేర్కొన్నారు.

### ఇది మరో నాటకం

మాకుటుంబాన్ని విభజించారంటూ మరో జగన్నాటకానికి సీఎం జగన్ తెర లేపుతున్నది కేవలం జనాల్లో సింపతీ కోసమేనని గంటా పేర్కొన్నారు. ఏపీ రాజకీయాల్లో జగనన్న వదిలిన బాణాన్నంటూ మీ కోసం రాష్ట్రమంతా తిరిగిన మీ చెల్లిని. మీ తల్లిని నిర్ధాక్షిణ్యంగా బయట కు పంపిన మీరు ఈరోజు మా కుటుంబంలో చిచ్చు పెడుతున్నారంటుంటే మొసలి కన్నీరు సమేత గుర్తోస్తుందని జగన్ అంటూ సీఎం నుద్దేశించి గంటా తెలిపారు. మీ సొంత బాబాయిని హత్య కేసులో నిందితుల్ని శిక్షించాలని మరో చెల్లి ఢిల్లీకి కాళ్ళరిగేలా తిరుగుతున్నా ఆమెను మీ నుంచి ఎవరు విభజించారని ప్రశ్నించారు. తల్లిదండ్రులు కటుంబాన్ని పెద్దల్ని గౌరవించలేని వారు రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఎలా గౌరవిస్తారని ప్రజలు ఇప్పటికే అర్థం చేసుకున్నారన్నారు. విలువలు, విశ్వసనీయత లేని రాజకీయ నాయుడుగా మీరు చరిత్రలో నిలిచిపోయారని జగన్ కు తెలిపారు. ఇక మీకు మిగిలింది 3నెలల సమయం మాత్రమేనని ఇక మీ క్యాడర్ ను మానసికంగా సంసిద్ధుల్ని చేసుకోండంటూ సీఎం జగన్‌కు గంటా సూచించారు. మీరు ఊహించినట్టు మీ ఆరాచక ప్రభుత్వ దమనకాండపై ప్రజలు దండెత్తే సమయం అసన్నమైంది జగన్మోహన్‌రెడ్డి అంటూ గంటా సంభోదించారు.

## ఎంవివి పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

సంక్షేమం అభివృద్ధి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు 27వ రోజు గురువారం స్థానిక జీవీఎంసీ 17వ వార్డు 102, 104 వ సచివాలయం పరిధి వెంకోజీ పాలెం ఇందిరనగర్ ప్రాంతాలో పాదయాత్ర వార్డు కార్పొరేటర్ గెదెల లావణ్య నాగరాజుతో కలసి నిర్వహించామని ప్రతి గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ తూర్పు నియోజకవర్గంలో గత 27రోజుల నుంచి చేస్తున్న పాదయాత్రలకు జ్రల నుంచి విశేష స్పందన లభిస్తుందని ప్రజలు నిరాజనాలు పలుకుటున్నారని ఎంవివి సత్యనారాయణ తెలిపారు. సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతుందని ప్రజలు రానున్న ఎన్నికల్లో మరల ఆయనకే మద్దతు అందజేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, రాష్ట్ర మత్స్యకార చైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర ఎస్ సి జోనల్ ఇంచార్జి అల్లంపల్లి రాజబాబు, మైనార్టీ నాయకులు ఫరూకి డైరెక్టర్లు జోషిలా కారే శ్రీలక్ష్మి, బోని శివరామకృష్ణ చొక్కర శేఖర్ బొండా శ్రీను, సాగరిక వెంకట్ శిరీష, సకీన, వెంకటలక్ష్మి, జెసిఎస్ ఇంచార్జి పీలా ప్రేమ్ కిరణ్, మండల యూత్ కన్వీనర్ నమ్మి లవన్‌కుమార్, నందూరి సబ్రహ్మణ్యం నీలా రెడ్డి, కాళ్ళ వరహాలు, కాళ్ళ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో బ్రిటిష్, సామంత రాజుల పాలన కొనసాగుతుంది

**మునగపాక, జనవరి 25, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో బ్రిటిష్ సామంత రాజుల పాలన కొనసాగుతుందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ అన్నారు, మండల కేంద్రమైన మునగపాక రాధాకృష్ణ కళ్యాణ మండపంలో గురువారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాల సహకారంతోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లను తీరని అన్యాయం చేశారని బీసీలను అడుగడునా అనగదొక్కి రాక్షస పాలన చేపట్టారని బీసీలంతా రాబోవు సార్వత్రా ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించడం ఖాయమని జోష్యం చెప్పారు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీలకు ఎంతో న్యాయం జరిగిందని ఆదరణ పథకంతో అనేకమంది బీసీలకు టీడీపీ ప్రభుత్వం పనిముట్లు అందజేసిందిని మరలా టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా బీసీలకు తగు న్యాయం జరుగుతుందని పప్పల భరోసా పలికారు. యలమంచిలి నియోజవర్గం టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలతో సిద్ధంగా ఉన్నారని రాబోవు మూడు నెలలపాటు టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులంతా అంకితభావంతో పనిచేసి పార్టీ అధికారంలో తసీఉకురావడానికి అహర్నిశలు శ్రమించాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో యలమంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, జాల్లి తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మణరావు, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్, జయహో బీసీ సదస్సు జిల్లా కన్వీనర్ బత్తల లక్ష్మి పాల్గొన్నారు.

## దిక్కులు చూస్తున్న వైకాపా?!.....జోష్ మీదున్న తేదేపా..జనసేన..?!

7వ పేజీ తరువాయి..

ప్రతిపక్షపార్టీలు తేదేపా...జనసేనా ఫుల్ జోష్‌మీద ఉంటే....వైకాపా మాత్రం దిక్కులు చూసే పరిస్థితికి చేరింది. దింతో తేదేపా...జనసేనా నుంచి పోటాపోటీగా గాజువాక బరిలో నిలిచేందుకు నేతలు తాకిడి ఎక్కువైంది. స్థానికేతరులు సైతం తేదేపా...జనసేనా తరపున పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో వైకాపా తరుపును పోటీ చేసిన తిప్పల నాగిరెడ్డి జనసేనా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్. తేదేపా అభ్యర్థి పల్లా శ్రీనివాసరావులు పై సుమారు 75వేల పైచిలుకు ఓట్లుతో గెలిచి చరిత్ర సృష్టించారు.అప్పట్లో తిప్పల గెలుపు రాష్ట్రంలో సంచలనమైంది. అయితే 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో గెలుపు గుర్రం అయిన తిప్పలనాగిరెడ్డికి వైకాపా మొండి చెయ్యి చూపడంతో ఇక్కడ పార్టీ పూర్తిగా పలచబడిందని, కేడరంతా ఢీలా పడిందని ఆపార్టీలోనే గుసగుసలు వినబడుతున్నాయి. ప్రత్యర్థులకు బలమైన పోటీ ఇచ్చే అభ్యర్థి తిప్పల కుటుంబంనుంచే ఉండడంతో ప్రత్యర్థులు పోటీ చేసేందుకు ఒకింత ఆలోచించి బరిలోకి దిగే పరిస్థితి ఉండేది నేటివరకు. అయితే తిప్పల కుటుంబం రేసులో లేదని ప్రత్యర్థులు గుర్తించడంతో ఇక్కడ తేదేపా..జనసేనా ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు క్రింది స్థాయి నాయకులు సైతం పోటాపోటీగా సిద్ధపడుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పల్లా పేరు గట్టిగా వినబడుతున్నా..మళ్లీ పవన్ కళ్యాణ్ బరిలో దిగే అవకాశం లేకపోలేదని జనసేవా వర్గాలు అంటున్నాయి. గాజువాకను ఎట్టిపరిస్థితిలో వదులుకోమన్నవాదనతో ముందుకు వెళుతున్న జనసేనా పార్టీ నుంచి కోనతాతారావు,సుందరపు సతీష్,పంచకర్ల రమేష్‌బాబు, రవిశంకర్ తదితర నేతలు బరిలో నిలిచేందుకు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. దీనికంతటికి కారణం వైకాపాలో బలమైన అభ్యర్థిలేకపోవడమేనని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. నియోజకవర్గం పునర్విభజనలో భాగంగా 2009లో ఏర్పడిన గాజువాక నియోజకవర్గం నుంచి అప్పటి ఎన్నికలలో తిప్పల నాగిరెడ్డి ఇండిపెండెంట్ బరిలోకి దిగి సుమారు 33వేల87 ఓట్లు సాధించి సత్తా చాటారు. 2014సార్వత్రిక ఎన్నికలలో వైకాపా తరపున బరిలో దిగి సుమారు 75వేల397 ఓట్లు సాధించి ప్రత్యర్థులకు తన సత్తా ఏమిటో చూపించారు. 2019ఎన్నికలలో సుమారు 75వేల 292 ఓట్లు సాధించి ఏకంగా జనసేనా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌నే మట్టి కరిపించి అసెంబ్లీలో అడుగుపెట్టి రియల్ హీరో అని గాజువాక ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. అటువంటి చరిష్మాగల గెలుపు గుర్రాన్ని వైకాపా అధిష్ఠానం ఎందుకు దూరం చేసుకుందో తెలియని మిలియన్‌డాలర్ల ప్రశ్న. నియోజకవర్గంలో అధికంగా ఉన్న కాపు, యాదవ సామాజిక వర్గం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన తిప్పల కుటుంబానికే ఎక్కువ మద్దతు ఉందనేది గతల ఎన్నికల సమీకరణాలు సూచిస్తున్నాయి. తేదేపా..జనసేనా ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బరిలో దిగితే తిప్పల కుటుంబంనుంచి కాక మరో అభ్యర్థిని వైకాపా సూచిస్తే వార్ ఒన్ సైడ్ అన్నది ఇప్పటికే గాజువాక ఓటర్లు ఒక అంచనాకి వచ్చినట్లు తెలుస్తుంది. పల్లా ను,లేదా పవన్ కళ్యాణ్‌ను ఢీకోట్టే అభ్యర్థి తిప్పల కుటుంబమేనన్నది ప్రస్తుతం గాజువాకలో నడుస్తున్న టాక్. దీనిని వైకాపా అధిష్ఠానం గుర్తించి మార్పుకు శ్రీకారం చుడతారో లేక వైనాట్ 175లో ఒకటి చేజార్చుకుంటారో వేచి చూడాల్సిందే.

## రాజకీయ కేంద్రాలుగా మారుతున్న యూనివర్సిటీలు : పిఎన్ మాధవ్

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని విశ్వవిద్యాలయాలు రాజకీయ కేంద్రాలుగా మారుతున్నాయని మాజీ శాసనమండలి సభ్యులు పిఎన్ మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 25వ తేదీ ఉదయం విశాఖలోని పౌర గ్రంధాలయంలో గాడి తప్పిన విద్యావ్యవస్థ పై జరిగిన చర్చ గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. పివిఎన్ మాధవ్ ప్రసంగిస్తూ మాతృభాషలో అత్యున్నత విద్యాసంస్థలు ను ఏర్పాటు చేసి ఆదరించాలన్నారు. వివిధ రాజకీయ భావ జాలలుగా ఉన్నప్పటికీ కేరళ, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలు విద్యారంగంలో అగ్ర బాగాన ఉన్నాయని తెలియజేశారు. ప్రధాన వక్తగా విచ్చేసిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వఇంచార్జి చైర్మన్ ప్రొ.కె ఎస్ చలం ప్రసంగిస్తూ ప్రపంచంలో భారత దేశంలో తప్ప మిగిలిన అన్ని దేశాలలో ప్రాథమిక విద్యను ఆయా ప్రభుత్వాలే అందిస్తున్నాయన్నారు. విద్యారంగంలో ఉన్న అసమానతలే వర్గ సమాజాన్ని ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. జన చైతన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఏపీలో గత ఐదు సంవత్సరాలు గా ఒక్క టీచర్ను గాని ఒక అధ్యాపకుని గాని నియమించలేక పోవడం వలన విద్యాప్రమాణాలు ఘోరం గా పడిపోయాయి అని అన్నారు. సరైన ప్రణాళిక లేకుండా ప్రాథమిక విద్యలో పలు మార్పులు చేయడం వలన 7లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం పాఠశాలల నుంచి మానుకున్నారనితెలిపారు. ఏయూ పూర్వ రిజిస్ట్రర్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రవేటు విద్యా సంస్థలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అవకాశం రద్దు చేయడం వలన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారని వివరించారు.బోగస్ విద్యాసంస్థలుగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏయూ దూర విద్య కేంద్రం పూర్వ సంచాలకులు ప్రొ.పిహిరప్రకాష్ ప్రసంగిస్తూ బోర్డు ఆఫ్ స్టడీస్ పాలకమండలి సెనేట్ నిర్ణయాలు లేకుండానే విశ్వవిద్యాలయాలు లేకుండానే విశ్వవిద్యాలయాలు ఉపకులపతులు బోధన, సిలబస్ లు, కోర్సులకు సంబందించిన నిర్ణయాలు తీసుకోవడం వలన విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని తెలిపారు. కృష్ణ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి సుంకర రామకృష్ణ ప్రసంగిస్తూ రాజకీయ నేతల కబంధహస్తాలలో విద్యాసంస్థలు కొనసాగుతున్నాయని అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాలు మానవ వనరుల మేనేజ్‌మెంట్ విభాగ పూర్వ ఆచార్యులు కె జాన్ ప్రసంగిస్తూ దళిత గిరిజన వెనుకబడిన వర్గాల మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వమే స్టడీ సర్కిళ్ల ను ఏర్పాటు చేసి నైపుణ్యాలను అందించి ఉద్యోగ కల్పనకు కృషి చేయాలన్నారు. సామర్థ్యాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా రాజకీయ కోణంలోనే విశ్వవిద్యాలయాలలో నియమకాలు జరుగుతున్నాయిని వివరించారు.

## ప్రసాద్‌రెడ్డి సేవలు ప్రశంసనీయం

### సింహాద్రినాధుడి జ్ఞాపిక బహుకరించిన గంట్ల



**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

ఆంధ్రయూనివర్సిటీ ని అత్యుత్తమంగా తీర్చిదిద్దడంలో వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి సేవలు ఎంతో ప్రశంసనీయమని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కొనియాడారు ఇటీవలే ఏయూ వీసీగా ప్రసాద్‌రెడ్డి రెండోసారి ప్రభుత్వం నియమించడం పట్ల శ్రీనుబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం ప్రసాద్‌రెడ్డి ని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలుసుకొని సింహాద్రినాధుడి జ్ఞాపికను బహుకరించారు. వీసీగా తన పలుకుబడి పరపతి మొత్తం అంతా వర్సిటీ ప్రగతికే ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు అత్యుత్తమ తరగతి గదులు హాస్టల్ సదుపాయాలు పరిశోధక విద్యార్థులకు అవసరమైన ల్యాబ్ లుతో పాటు సమారు 17నూతన భవనాలను అందుబాటులోకి తెచ్చారన్నారు. పరిపాలనా భవనాన్ని కార్పొరేట్ లుక్‌తో ఆధునీకరిచడంతో పాటు ప్రత్యేకంగా లిస్ట్ సదుపాయాన్ని కల్పించారని దీనిని పలువురు ఆచార్యులు వినియోగించుకుంటున్నారన్నారు. ఆరుబయట రంగస్థలం అందుబాటులోకి తెచ్చారని అక్రమిత భూములను స్వాధీనం చేసుకొని వాటిని మైదానాలుగా తీర్చిదిద్ది బూర్జాగా నామకరణం చేయించిన ప్రసాద్ రెడ్డి ఎంతో మంది ఆచార్యులకు ఆదర్శనీయంగా నిలిచారన్నారు. అంతేకాకుండా నాక ర్యాంకింగ్ లో 3.74స్కోర్ సాధించడం వెనుక ప్రసాద్‌రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. దేశంలోనే ఆంధ్రాయూనివర్సిటీ ని అత్యుత్తమ వర్సిటీలకు దీటుగా నిలిపారన్నారు. విమర్శకులు సైతం ప్రసాద్‌రెడ్డి ని అభినందించడం ఎంతో సంతోషదాయకమన్నారు.

## తొర్రేడులో బెస్ట్ ఆగ్రో లైఫ్ రైతుల సమావేశం

**అల్లిపురం, జనవరి 25, ప్రభాతవార్త**

వ్యవసాయ రసాయన పరిశ్రమలో అగ్రగామి సంస్థ బెస్ట్ ఆగ్రోలైఫ్ ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లాలోని తొర్రేడు గ్రామంలో విజయవంతమైన మెగా ఫార్మర్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 200మంది ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు. ఈ మెగా ఫార్మర్ మీట్ బెస ్ట ఆగ్రోలైఫ్ విస్తృతమైన ఆగ్రో కెమికల్స్ పోర్ట్ఫోలియో గురించి రైతులకు అవగాహన కలి ్పంచింది. వరి సాగు కోసం రూపొందించిన ఉత్తత్తులపై ప్రత్యేక థృష్టి సారించింది. దవిస్తారా, సిటీజెన్, యాక్సెమాన్ , ట్రైకలర్‌లతో సహా కీలక ఉత్పత్తుల ప్రత్యేకతను తెలిపింది. హాజరైన రైతుల నుంచి సానుకాల స్పందనను అందుకుంది. ఈమెగా ఫార్మర్ మీట్ విజ్ఞాన్ మార్పిడికి వేదికగా పనిచేసింది. బెస్ట్ ఆగ్రోలైఫ్, వ్యవసాయ సమాజం మధ్య బలమైన సంబంధాన్ని పెంపొందించింది. సుసంపన్నమైన భవిష్యత్తు కోసం స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నిర్ధారిస్తూ వినూతన్న పరిష్కారాలతో రైతులకు మద్దతు ఇవ్వడానికి కంపెనీ కట్టుబడి ఉందనిబెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ సారా నర్సయ్య చెప్పారు.

## నియోజకవర్గం అభివృద్ధి కోసం కార్పొరేటర్లతో కలిసి జీవీఎంసీ కమిషనర్‌ని కలిసిన కె కె రాజు

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**



విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల కార్పొరేటర్లతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ని కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం లో జరగవలసిన పలు అభివృద్ధి పనులపై,ముఖ్యంగా కమ్యూనిటీ హాళ్ల రోడ్ల డ్రైన్లు కల్వర్టులు స్ట్రీట్ లైట్లు కొండవాలు ప్రాంతాల్లో మెట్లు రక్షణ గోడలు నిర్మాణాలపై చర్చించారు. డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్, మండల పార్టీ అధ్యక్షులు ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు పార్టీ అధ్యక్షులు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు స్టాండింగ కమిటీ సభ్యులు చల్లా రజిని కంటిపాము కామేశ్వరి కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రాజు, ప్రసాద్‌రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలి, సేనపతి అప్పారావు తదిదతరులు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రభుత్వ కాలేజీ లో ఘనంగా ఓటర్ల దినోత్సవం



**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

స్థానిక డాక్టర ్ విఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర ఐ.విజయబాబు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేయడం మానొద్దు మీ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు వృథా చేసుకోవద్దు అని సూచించారు. యువతియువకులు ఓటు హక్కు వినియోగంచుకోవాలని డిప్యూటీ కలెక్ ్టర్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు జేవి ఎస్ ఎస్ రామ్మోహన్‌రావు అన్నారు. అంతేకాకుండా మీకు తెలిసిన 18సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు కోసం నయోదు చేసుకొని రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని వైస్ ప్రిన్సిపల్ డాక్టర జయ అన్నారు. జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు విద్యార్థులందరిచేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారిని డా. బి లక్ష్మీ, డిప్యూట ఈతాసిల్దార్ సుధాకర్ శ్రీనివాస్, ఉన్నత్ భారత్ అభయాన్ కోఆర్డినేటర్ డా. ఎస్ వి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వాసుపల్లికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి : మత్స్యకార సంఘాల డిమాండ్

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**



మత ్స్యకార వెనుకబడి వర్గాల అభివృద్ధి కోసం వాసుపల్లి గణేష్‌కుమార్ కి దక్షిణ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని వైసీపీ అధిష్టానికి మత్స్యకార సహకార సంఘం నాయకుడు చొడిపల్లి రాజు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు గురువారం డాబా గార్డెన్స్ వీజేఎఫ్ ప్లెస్ క్లబ్ నుందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కోరారు.వాసుపల్లి తన నియోజకవర్గంలో కుల మంత వర్గ రాజకీయలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రికార్డు స్థాయిలో అమలు చేస్తూ అత్యధిక ప్రజాదరణ పొందారని ఆయనకు మరోసారి టికెట్ ఇస్తే ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఇటీవల కాలంలో కొంతమంది వైకాపా నాయకులు అయనతో కటీల రాజకీయాలు నడుపుతూ ఆయనపై దుష్ప్రచారం సాగిస్తూ పార్టీని వాసుపల్లి గణేష్‌కుమార్‌ను కించపరుస్తూ అనేక కార్యక్రమాలు చేస్తున్నారని మండి పడ్డారు. సొంత వైసీపీలోనే ఉన్న నాయకులు గ్రూపులుగా విడిపోయి అనవసరమైన బురద జల్లుతున్నారని విమర్శించారు. గంగవరం మత ్స్యకారులకు న్యాయం జరగాలంటే ఆ సామాజిక వర్గానికి తప్పనిసరిగా సీట్లు కేటాయించాలని కోరారు. సమావేశంలో వాసుపల్లి సత్తిబాబు, కె దివ్య బి సీత, నూకరాజు, అప్పారావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

**సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం సిటీలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న రిపోర్టర్లకు సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

జీవీఎంసీ, విఎంఆర్‌డిఎ, కలెక్టర్ ఆఫీస్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016

# గాత్ర విద్వాంసురాలు జలజాక్షికి సంగీత కళాభారతి బిరుదు

## త్యాగరాజ స్వామి ఉత్సవాల్లో ప్రదానం : వింరిడీఏ ప్రధాన కార్యదర్శి రాంబాబు

విశాఖసిటీ, జనవరి 25 ప్రభాతవార్త



త్యాగరాజస్వామి వారి సంగీత కృతులను పాడుకుంటూ ఎంతో మంది సంగీతకళాకారులు జీవనం కొనసాగిస్తున్నారు త్యాగరాజస్వామి భక్తిని కూడా భావిస్తూ ఉంటారు. త్యాగరాజ స్వామి వారు సాక్షాత్తు శ్రీరామ దర్శించుకొని ఆయన లోనే ఐక్యం అయ్యారు అలాంటి మహనీయుని 176 వర్ధంతి ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని త్యాగరాజ ఆరాధన ఉత్సవాల ట్రస్ట్ అధ్యక్షుడు మంతెన సత్యనారాయణ రాజు ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్ములూరి రాంబాబు తెలిపారు. మద్దిలపాలెం దరి పితాపురం కాలనీ లో గల కళాభారతిలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రెండవ తిరువయారుగా పేరు గాంచిన విశాఖలోని త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ గత 28 సంవత్సరాలుగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది 29 న ఏడాది ఉత్సవాలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది జనవరి 29 నుంచి ఫిబ్రవరి 3వ తేదీన 6 రోజులపాటు ఉత్సవాలు జరుగనున్నాయన్నారు. త్యాగరాజ ఆరాధన ట్రస్ట్‌చేస్తున్న ఉత్సవాలకు వీఎండిఏ కొస్పాన్సర్‌గా సంపూర్ణ సహకారం అందిస్తోంది. ఈ నెల 29 సోమవారం సాయంత్రం జరిగే ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా ప్రఖ్యాత విద్వాంసులు సంగీత కళానిధి డాక్టర్ వైజేవీ నంతన గోపాలని నిర్వేస్తున్నారు ఆదిరోజు ప్రముఖ స్థానిక గాత్ర విద్వాంసురాలు మూమ్మూరి జలజాక్షికి సంగీత కళాభారతి బిరుదు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక కార్యదర్శి ఉవిఎల్ శాస్త్రీ , కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ గోపాలరావు పాల్గొన్నారు.

# స్వరూపానంద సరస్వతి వైఎస్ జగన్ మధ్య క్విడ్ ప్రోకో

## జగన్ హిందువే అని స్వరూపానంద తప్పుడు ప్రకటన చేశారు -ఆ తప్పుడు ప్రకటనతో హిందువుల ఓట్లను పొందేందుకు భారీ కుట్ర -ఈ క్రమంలోనే శారదా పీఠానికి భీమిలిలో 15ఎకరాల భూమి నజరానా : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖసిటీ, జనవరి 25 ప్రభాతవార్త



శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మధ్య పరస్పర లాభం (క్విడ్ ప్రోకో) కొనసాగిందని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సంచలన ఆరోపణలు చేశారు. భీమిలిలో గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ శారదా పీఠానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమిలిలో 15 ఎకరాల భూమిని అతి తక్కువ ధరకే అప్పగించారన్నారు. కనీసం 100 కోట్ల రూపాయల విలువచేసే భూమిని అతి చౌకగా ధరకే కట్టబెట్టారని 15 ఎకరాలను శారదా పీఠాధిపతికి దారదత్తం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి హిందువు కాదని క్రిస్టియన్ అని ఈ విషయాన్ని తాను చెప్పడం లేదని కాదని స్వయానా వైఎస్ జగన్‌సోదరి షర్మిల స్పష్టం చేశారని రామ్ పేర్కొన్నారు. అయినప్పటికి ఓటుబ్యాంకు రాజకీయాలకోసం ప్రజలకు తాను హిందువుని అని జగన్ నమ్మించే ప్రయత్నంచేశారన్నారు. ఇది క్రమంలో కొవ్వూరులో గోదావరి నదిలో స్నానం చేయిస్తూ శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి ప్రకటించ చేసుకున్నారన్నారు. ఈ విధంగా అబద్ధపు ప్రకటన చేసినందుకుగాను స్వరూపానంద సరస్వతికి 15 ఎకరాలభూమిని ముఖ్యమంత్రి నజరానాగా ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ వరల్డ్ ట్రస్ట్ చైర్మన్ ఆడారి ఉమాశంకరరావు, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, టీడీసెల్ నాయకులుదువ్వి పరమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌రాడ్ టైర్ల రెండు వేరియంట్‌లు విడుదల చేసిన సియట్

జగదాంబ, జనవరి 25, ప్రభాతవార్త

ప్రముఖ టైర్ల తయారీదారు అయిన సియట్, కొత్తశ్రేణి స్టీల్ రేడియేటర్లు, స్పోర్ట్ రాడ్, క్రాస్‌రాడ్‌తో తమ ద్విచక్రవాహనాల టైర్‌శ్రేణి పనితీరును ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళింది. ఈ ప్రీమియం శ్రేణి స్టీలరేడియల్ టైర్లు అధిక పనితీరు మోటార్ సైకిళ్ళ పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసేందుకు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. స్పోర్ట్ రాడ్ సిరీస్ అధిక వేగం, కార్నరింగ్‌కోసం రూపొందించబడింది.అయితే క్రాస్ రాడ్ అనేది విభిన్నభూభాగాలపై సైతం అధిక గ్రిప్‌ను అందించే టైర్. స్టీల్-బెల్టెడ్ రేడియల్ నిర్మాణాన్ని స్టీల్‌రాడ్‌టైర్లు కలిగి ఉంటాయి.అధిక వేగంతో ఉన్నప్పుడు కూడా అత్యుత్తమ నియంత్రణను అందిస్తాయి.క్రాస్‌రాడ్ సిరీస్ యమహా ఎఫ్‌జెడ్‌సిరీస్, సుజుకి జిక్సెల్ సిరీస్ వంటి మోటార్ సైకిళ్లకు అనుకూలంగా ఉంటుంది.టైర్లసైజ్ ధర నాలుగువేల మూడు వందలు, స్పోర్ట్ రాడ్సిరీస్ కెటిఎం ఆర్‌సి 390,డ్యూక్ 390, బజాజ్ డిమినర్400, టివిఎస్ అపాచి ఆర్ ఆర్ 310 వంటి పనితీరుగల మోటార్‌సైకిళ్లకు అనుకూలంగా ఉంటుంది.

# అవినీతి తోటలో విరబోసిన రోజా

విశాఖసిటీ, జనవరి 25 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలో అవినీతి తోటలో విరబోసిన రోజా అని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సాక్షాత్తు నగరి ప్రజలే ఈనాడు బయటకు వచ్చి రోజాను వీకిపడారు ప్రెస్‌మీట్లు పెడుతున్నారని చెప్పారు. దళిత మహిళ కౌన్సిలర్‌కు మున్సిపల్ చైర్మన్ చైర్మన్‌గిరి చేస్తానని చెప్పి నమ్మబలికి అదిచ్చ వద్ద నుండి 70 లక్షలు డిమాండ్ చేశారని ఆమె ఆరోపించారు. 40 లక్షలు తీసుకొని మున్సిపల్ చైర్మన్ పదవిని కూడా వేరే వారికి పెట్టించి అని అన్నారు. ప్యాకేజీకి ఆశపడి వైఎస్‌ఆర్ సీపీలోకి రోజా జాయిన్ అయిందని తప్పా ప్రజా సేవ చేద్దామని కాదు అని ఆమె అన్నారు. తొమ్మిది నెలల కాలంలో కొన్ని వందల కోట్లను అధిపతి అయిందని ఐదు మండలాలకి ఒక్కో బినామీ పెట్టుకుని దందాలు చేస్తున్నారన్నారు ఆమె తెలిపారు. స్టేజ్ షోలు పెట్టుకుంటే వాని పొట్టకూడా కొట్టారని ఆవిడ పర్యటించాల్సిన స్థానిక గురించి మాట్లాడుతుంటే నగం అనుకున్న ఏంటో తెలియదని కానీ పర్యాటక శాఖకు ఎంత మొత్తం కేటాయించేమో రోజా చెప్పలేరని పరిస్థితి లో ఉంది అన్నారు.

# ఓటు వేయండి లేదంటే మృతి చెందినవారితో సమానం

## జనజాగరణ సమితి ఓటరు చైతన్య ర్యాలీ

విశాఖసిటీ, జనవరి 25 ప్రభాతవార్త




జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జనజాగరణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటరు చైతన్య ర్యాలీని జీవిఎంసీ గాంధీ విగ్రహం నుండి దాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టడం జరిగిందని జనజాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వినియోగించుకోకపోవడం అన్నింటికంటే పెద్ద సామాజిక నేరంగా జనజాగరణ సమితి భావిస్తుందని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసే వారు కూడా సృంచిందే విధంగా ఓటు వేయండి లేదంటే మృతి చెందినవారితో సమానం అనే నినాదంతో ఈ కార్యక్రమంలో జనజాగరణ సమితి నగర కన్వీనర్ చింతపడి సునీల్ కుమార్, సామాజిక కార్యకర్త శ్రీహరి కృష్ణ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా -ఓటర్లకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున

విశాఖసిటీ, జనవరి 25 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఈ ఏడాది జాతీయ ఓటరు దినోత్సవ నినాదం కూడా అదేనని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఓటర్లకు పిలుపునిచ్చారు. ఓటు హక్కు విని యోగంలో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటును సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం ఉడా చిల్డ్రన్ ఎరీనాలో 14వ జాతీయ దినోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వ నాథన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ ఆనందరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లాలో 67.8 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఈసారి 80శాతానికి తమ ఓటుహక్కును వినియోగించుకునేలా అధికార యంత్రాం గం కృషిచ చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్లు నమోదుపై అవగాహన పెంపొందించడం కొత్తగా ఓటర్లైన వారికి అవగాహన పెంపొందించి తద్వారా ప్రజాస్వామ్య న్యాయతను మెరుగుపరచడం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని ఇది 14వ జాతీయ ఓటర్ల దినోత్సవమని పేర్కొన్నారు. సంపూర్ణ ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రధానమని ఓటుహక్కు వినియోగంతోనే అది సాధ్యమని కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న యువతను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. జిల్లాలో ఓటరు నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఇందుకు సహకరించిన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

### యువ ఓటర్లతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 2024జనవరి 1 నాటికి 18 ఏళ్ళు నిండి ఓటరు నమోదైన యువ ఓటర్లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున ముచ్చటించారు. ఓటు హక్కు రావడం పట్ల యువత స్పందనను అడిగి తెలుసుకున్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు విలువ పై అవగాహన ఓటర్లకు తల్లోగుడుదా నిర్భయంగా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తొలిసారిగా ఓటు వేయనున్న యువత కోసం ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈ వీఎంలను ఉంచి అవగాహన కల్పిస్తున్నట్లు యువ ఓటర్లకు తెలిపారు.

# శోభయమానంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన : ఈఓ ఎస్ శ్రీనివాసమూర్తి

విశాఖసిటీ, జనవరి 25 ప్రభాతవార్త



ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగల తో శోభాయ మానంగా స్వర్ణపుష్పర్చన జరిపించినట్లు ఈవో శ్రీనివాసమూర్తి తెలియజేశారు. పుష్పార్చన వైభవంగా నిర్వహించిన అర్చకులు వేకుజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగసుందరంగా అలంకరించి ఆలయ కళ్యాణ మండపములో వేదిక పై ఆధిష్టిపచేసి వేద మంత్రాలు నాదస్వర మంగళవాయిద్యాల నడుమ పుష్పర్చన సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా భక్తులు శ్రీస్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# పిసిసి నేత షర్మిల వ్యాఖ్యలను తిప్పికొట్టిన సనపల

జగదాంబ, జనవరి 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ , ఐఎస్సార్సీపి జెసిఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి సనపల రవీంద్రభరత్ ఘాటైన విమర్శలుచేసారు. ఆయన కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపైనా, ప్రభుత్వం పైనా షర్మిల చేసిన విమర్శలకు దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి అభిమానులుగా తామెంతో భాధపడుతున్నామని, ఆమె విమర్శలను వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ తరుపున ఖండిస్తున్నామన్నారు.షర్మిలది నిలకడలేని రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా అభివర్ణించారు. నేను 'ఆడిపిల్లను అంటూ తెంగాణలో అన్ని నియోజకవర్గాల్లో పోటీఏస్తమని తాను పాలేరు నియోజకవర్గం నుచిపోటీచేస్తానని వెల్లడించిన ఆమె భయతో అక్కడ పోటీ చేయకపోగా హఠాత్తుగా నోటాతో పోటీపడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీలో చేరి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడంకోసం పార్టీలో చేరుతున్నట్టు ఆమె చెప్పిన మాటలు హస్యాస్పదంగా ఉన్నాయని ఎవరిడైరెక్షన్లో, ఎవరికి మేలు చేయడానికి మీరు ఈ నిర్ణయం తీసుకున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని నేటి నుండి వైయస్ షర్మిలగా కాకుండా మోరిసుపల్లి షర్మిలగా భావిస్తున్నట్టు చెపారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తు ప్రజలకు మేలు చేస్తున్న సిఎం జగన్మోహనరెడ్డిని ఎవరు విమర్శలుచేసినా తిప్పికొడతామని సనపలరవీంద్రభరత్ హెచ్చరించారు.

# డీజిల్ లోకోషెడ్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం

జగదాంబ, జనవరి 25,ప్రభాతవార్త



డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్‌ప్రసాద్ గురువారం విశాఖపట్నంలోని డీజిల్‌లోకో షెడ్‌ని తనిఖీచేసారు. లోకోషెడ్‌లో జరుగుతున్న వివిధ కార్యకలాపాలను, మార్పు లను డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ పరిశీలించారు. ఆయ నతోపాటు సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ (డీజిల్) ఆర్ ఆర్ మిశ్రా, ఛీఫ్ ఎలక్ట్రకల్ లోకో ఇంజనీర్ ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్‌కుమార్ సాహు, ఛీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ వై.మస్తానియా, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కోఆర్డినేషన్) ఎకె మహారాణా, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు. విశాఖపట్నంలోని డీజిల్ లోకో షెడ్‌లో సీమెన్స్ కంపెనీ 300లోకోల నిర్వహణ ప్రాజెక్టుల పనుల పురోగతిని డిఆర్ఎం సమీక్షించారు. ఈప్రాజెక్ట్ వాల్తేరు డివిజన్‌గతి శక్తి విభాగంచే నిర్వహించబడుతుంది. భవిష్యత్‌లో సరుకురవాణాను కూడా మెరుగుపరుస్తుంది. ఇది పెరిగిన లోడింగ్‌కు దోహదపడుతుంది. ఇంకా, డీజిల్ లోకో షెడ్ తయారుచేస్తున్న స్టీమ్ లోకోమోటివ్ యొక్క ప్రతిరూపాన్ని డిఆర్ఎం తనిఖీ చేసారు. ఈ లోకో మోటివ్‌ని వారసత్వ సంపదగా భద్రపరచడానికి ఉద్దేశించబడిందని డిఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ తెలిపారు.

# టీడీపీలో వెనుకబడిన కులాలకు పెద్దపీట

విశాఖసిటీ, జనవరి 25 ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే ఎస్టీలకు అన్ని విధాలా న్యాయం జరిగిందని రాష్ట్ర మైనారిటీ ఎస్సీ,ఎస్టీ,సాంస్కృతిక విభాగ అనుబంధ సంఘాల ఇంచార్జ్, టిడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ అన్నారు. గురువారం తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర ఎస్టీసెల్ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌పాలనలో రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలు అన్ని విధాలుగా మోసపోయారన్నారు. ఎస్టీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు చంద్రబాబు ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను అకారణంగా తొలగించారని నజీర్ మండిపడ్డారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించే జీవో నెంబర్ త్రీ రద్దుకు పరోక్షంగా కారణమయ్యారని విమార్శించారు. అనుభవజ్ఞుడు చంద్రబాబు నాయుడు యువనేత నాయకత్వంలో పార్టీని అధికారంలోకి తీసుకురావాడానికి పార్టీలోని ఎస్టీనాయకులందరూ కృషిచేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కమిటీలు వెంటనే ఏర్పాటుచేయాలని ఎస్టీ విభాగం అధ్యక్షుడు ఎమ్‌ధారు నాయక్ కు సూచించారు.

# రూ.80 కోట్లు డ్వాక్రా రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి : ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్

## పాదయాత్రలో హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రి : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో 44 వేల మంది డ్వాక్రా మహిళలకు రూ.80 కోట్లు రుణమాఫీని చేసిన ఏకైక ముఖ్యంత్రివైయస్ జగన్మోహన్‌రెడ్డి అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్ అన్నారు. గురువారం సాయంత్రం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైయస్ఆర్ ఆసరా నాలుగో విడత రుణ మాఫీ కార్యక్రమం జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ఆద్వ ర్యంలో యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి జ్యోతి ప్రజల్వన చేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ గతంలో డ్వాక్రా రుణమాఫీలు చేస్తామని గద్దె నెక్కిన చంద్రబాబుకు 2019సం. మహిళలు ఓటమిని చూపించారన్నారు. ఇప్పుడు మరలా అమ్మకు వందనం అంటూ ఎన్నికలకు సిద్ధమవుతున్న చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్ మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి విద్య, వైద్యం, సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల మనస్సుల్లో సుస్థిరస్థానాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రూ.25 లక్షలు వరకూ ఆరోగ్యశ్రీ వైద్యసేవలను పొందే అవకాశం కల్పించిన ప్రాణదాత జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. గత ప్రభుత్వంలో మరుగుదొడ్లు కూడా నిర్మించకుండా నిధులను దోచేసారని అనంతబాబు అన్నారు. పింఛను కోసం జన్మభూమి కమిటీలను ఆశ్రయించే దుస్థితి ఈప్రభుత్వంలో లేదన్నారు. అనంతరం సియం రిలీఫ్‌పండ్ ద్వారా వచ్చిన ప్రభుత్వ సహాయ చెక్కులను ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి లబ్ధిదారులకు అందించారు. మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచులు సమక్షంలో జెడ్డంగి గ్రామానికి చెందిన ముంగారి కిషన్ (20)సం.కేన్సర్‌తో చనిపోతే రూ.2లక్షలు చెక్కును తల్లి బుల్లమ్మకు ఇచ్చారు. లాగరాయి గ్రామానికి చెందిన గొర్లె లక్ష్మి అనే మహిళ కనీసం నడవలేని స్థితిలో ఉంటే రూ.1లక్ష, అదే గ్రామంలో అప్పారావు అనే నిరుపేదకు చెందిన ఇల్లు కాలిపోయి రూ.50వేలు, చెరుకుంపాలెం పంచాయతీ ఫీల్డ్‌అసిస్టెంట్ కోటం రాంబాబు చనిపోతే అతని బార్యకు రూ.5లక్షలు ప్రభుత్వ సహాయాన్ని అందించారు. సియం రిలీఫ్‌పండ్ ద్వారా 2కోట్లు సహాయం అందించడానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కృషి చేసారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి ఆద్వర్యంలో మహిళలు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. మండలంలో రూ.2కోట్ల 70 లక్షలు రుణమాఫీ చెక్కును ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మహిళలకు అందించారు. సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వెలుగు ఏపిడి శ్రీనివాసరావు, యంపిడిఓ విజయరంగారావు, ఏపియం ఆదినారాయణ, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, యంపిటిసిలు ఆవుగడ్డ నిర్మలాదేవి, కనిగిరి గంగదుర్గ, సర్పంచులు కించు వెంకటలక్ష్మి, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, ఆగూరి సుబ్బలక్ష్మి, లోతా రాజ్యలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, చీడి శివ, వైసిపి నేతలు శింగిరెడ్డి రవి, పెద్దాడ సూరిబాబు, జుర్రా జాన్‌బాబు, అదికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, కనిగిరి దుర్గాప్రసాద్, నెల్లిపూడి ప్రసాద్, బూసరి దేవుడు, రాళ్ళగడ్డ అర్జున్, అనుపోజు రాజా సిసిలు నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, సూర్యనారాయణ, సింహాచలం, మహిళలు బారీఎత్తున పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ స్వామినాయుడు ఆద్వర్యంలో జెడ్డంగి ఎస్ఐ టి.రఘనాధరావు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.

# 28న ఖాదియాని జమాత్ సమావేశాన్ని రద్దు చేయాలి

## -కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లకు విన్నవించిన ముస్లింనేతలు

జగదాంబ,జనవరి 25,ప్రభాతవార్త



ఈనెల 28న గ్రీన్‌పార్క్ హోటల్‌లోఖాదియాని జమాత్ నిర్వహించనున్న సమావేశాన్ని రదుదచేయాలని విశాఖ జిల్లా ఆల్ మస్జిద్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు జగదాంబ మక్కా మసీదు నుండి ముస్లిం సోదరులందరు ర్యాలీగా వెళ్ళి జిల్లా కలెక్టర్, పోలీస్‌కమిషనర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రంను అందచేసారు. అంతకు ముందు మసీదు వద్ద ఏర్పఉ చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ మాస్క్ అధ్యక్షులు అహ్మదుల్లా ఖాన్ మాట్లాడుతూ అమాయక ముస్లింలనుమోసం చేసే ఉద్దశ్యతో ఖాదియని జమాత్ ఇటువంటిసమావేశాలు నిర్వహిస్తుందన్నారు. వీరునిజమైన ముస్లింలు కాదన, ఈ ఖాదియని జాత్‌కు ఇస్లాంతో ఎటువంటి సంబంధాలు లేవని, ఈ వర్గాన్ని భారత దేశంలోనుపలుదేశాలలో నిషేధించారని తెలియచేసారు. మక్కా మసీద్ అధ్యక్షులు అబ్దుల్ మున్నీర్ మాట్లాడుతూ గతంలో వీరు విజయవాడ, గంటూరు, హైదరాబాదుఓ సమావేశం ఏర్పాటు చేసారని, అక్కడ నుంచి వీరిని తరిమి కొట్టారని తెలిపారు. వీర వల్ల ఒక ముస్లింలేకాదు హిందూ, క్రైస్తవుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఈ సమావేశాన్ని రద్దు చేయాలని కలెక్టర్, పోలీస్‌కమిషనర్‌లకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నరవ మదర్స ప్రిన్సిపాల్ ముతియురెహమాన్, ఎక్యూజెఫరూఖీ, హైదర్ ఆలీ సింకా తదితరులు పాల్గొన్నారు.

# సీయం సభను విజయవంతం చేయ్యండి

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్న జిల్లా అధ్యక్షులు కోలా గురువులు

విశాఖసిటీ, జనవరి 25 ప్రభాతవార్త



ఈ నెల 27వ తేదీ శనివారం జరగబోయే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర కార్యకర్తల సమావేశంకు సర్వం సిద్ధం అని సభనువిజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్న జిల్లా అధ్యక్షులు డిసీసీబి చైర్మన్ కోలా గురువులు కార్యకర్తలకు, జిల్లానాయకులకు ఆయన పిలుపు నిచ్చారు, తరగపువలస దరి అనిల్ నీరుకొండ మెడికల్ కాలేజీ వద్ద ఉన్న సంఘీవలస గ్రామంలో శనివారం జరగనున్న ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న పార్లమెంటు సభ్యులు రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు నియోజకవర్గ సమన్వయకార్యకర్తలు జిల్లా పరిషత్ చైర్మన్లు నగర మేయర్ వివిధకార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొంటారని తెలిపారు. పార్టీ అనుభంధ విభాగాలు జోనల్ సమన్వయకర్తలు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా కమిటీ అధ్యక్షులు వివిధ హోదాలలో ఉన్నటువంటి నాయకులు సభ్యులు వివిధ వార్డు కమిటీ సభ్యులు జగనన్న సచివాలయ కమిటీ మండల అధ్యక్షులుకన్వీనర్లు గృహసారధులు పాల్గోనాలని కోలాగురువులు కోరారు.

# పెదార్కూర్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి...!

కూనవరం, జనవరి 25, ప్రభాతవార్త



కూనవరం మండలం పెదార్కూర్ పంచాయతీ పరిధిలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని, అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ నాగమణి చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పంచాయతీ పరిధిలోని గండికొత్తగూడెం బ్రిడ్జి పెండింగ్ పనులు పూర్తి చేయాలని, గ్రామంలో నున్న ఓవర్ హెడ్ ట్యాంక్ మరమ్మతు పనులు చేపట్టాలని, అలాగే కొండరెడ్లకు మంజూరు అయిన ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. గ్రామంలోని మధ్య గుంపు వాసుల సౌకర్యార్థం మంచినీటి పైప్‌లైన్ వేయాలని కోరడం జరిగింది. సమస్యలు విన్న ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య సానుకూలంగా స్పందించారని ఆమె అన్నారు.

# ఓటుహక్కు..ప్రతీపౌరుని ప్రాధమికహక్కు!

## 'జాతీయ ఓటరు దినోత్సవం'లో తహశీల్దార్ -సీనియర్ సిటిజన్లకు సన్మానం

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త



భారతదేశంలో ఓటుహక్కు ప్రతీపౌరునికి రాజ్యాంగం కల్పించిన ప్రాధమికహక్కుఅని, దీనిని ప్రతీఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని తహశీల్దార్ తిరుమలరావు కోరారు. గురువారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 14వ జాతీయ ఓటరుదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కెజిబివిలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలను తహశీల్దార్ తిరుమలరావు అభినందించారు.పలుసీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ-ప్రతీఒక్కరూ ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగపర్చుకునే తల్లిదండ్రులకు అవగాహన కల్పించే బాధ్యత విద్యార్థులకు ఉందన్నారు. అనంతర విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం కెజిబివి ప్రత్యేకాధికారిణి పరిమిళ, ఆర్ఐ బాలరాజుదొర, వీఆర్వోలు సత్యనారాయణ, మరియమ్మ, పలువురు ఉపాధ్యాయులు, సచివాలయసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సికెల్‌సెల్‌ఎనీమియా పట్ల అప్రమత్తంగా ఉండాలి : డా.సుష్మ, డా.ఉషశ్రీ

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో సికెల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై ఉపాధ్యాయులు, ఐసిడియస్ శాఖలు అవగాహన కార్యక్రమాన్ని గురువారం పిహెచ్‌సిల వైద్యాధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా రాజవొమ్మంగి పిహెచ్‌సిడా .సుష్మ మాట్లాడుతూ సికిల్‌సెల్ ఎనీమియా అంటువ్యాధి కాదని, వారసత్వపు వ్యాధి అని అన్నారు. ఈవ్యాధి సికితే రక్త హీనత,. ఆయాసం, కీళ్ళునొప్పులు, జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయన్నారు. డా.ఉషశ్రీ మాట్లాడుతూ ఈవ్యాదిని గుర్తించడానికి ముందుగా పాఠశాలలో విద్యార్థులు వైద్యపరీక్షలను చేయడం జరుగుతుందన్నారు. 0 నుండి 14 సం.లోపు వారికి పరీక్షలను చేస్తామన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు వారు ఈవైద్యపరీక్షలకు సహకారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, తహశీల్థారు వై.వి.సుబ్రమణ్యాచారి, యంపిడిఓ విజయరంగారావు, యంఇఓ..2 తూము సూరయ్యరెడ్డి, సిడిపిఓ యల్.దేవమణి, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, పద్మావతి, దైవకృపాచార్యులు, విద్యాశాఖ సిఆర్పీలు మంగరాజు; విష్ణువర్ధన్, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్, సతీష్,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన మాన్యసూక్తహోమం

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త



పుష్యపౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం మెయిన్‌రోడ్డు నందు వేంచేసిన శ్రీ ఆంజనేయ స్వామివారి దేవాలయం ఘనంగా మాన్యసూక్త హోమం నిర్వహించారు. రుసుము 516రూపాయాలుగా ఈ హోమం ఫలితం నరగోషా శత్రుగోషా, ఋణ బాధ, గ్రహదోషానివారణ, కార్యసిద్ధి కలుగునని, ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ మాన్యసూక్తహోమం ఘనంగా నిర్వహించారని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు వివరించారు.


इंडियन बैंक ఇండియన్ బ్యాంక్ | లంకవానిపాలెం బ్రాంచ్

మెయిన్ రోడ్డు, లంకవానిపాలెం గ్రామం, పింద్రంగి పోస్ట్, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 535183

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

**టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1.** మెస్సర్స్ నాయుడు కన్‌స్ట్రక్షన్స్, చంద్రయ్యపేట, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 531034. **2. శ్రీమతి సబ్బవరపు పుష్పవతి,** భర్త : ఎస్. రాము నాయుడు, చంద్రయ్యపేట, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 531034. **3. శ్రీ సబ్బవరపు వాసుదేవన్,** తండ్రి : ఎస్. రాము నాయుడు, చంద్రయ్యపేట, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 531034. **4. శ్రీ సబ్బవరపు రాము నాయుడు,** తండ్రి : శ్రీరామ్ మూర్తి, చంద్రయ్యపేట, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 531034.

**డియర్ సర్ / మేడమ్**

**విషయం :** మీ యొక్క **OD M/S** నాయుడు కన్‌స్ట్రక్షన్స్ **(1. MICRO-SMALL-ENT-SOD-REPO** లోన్ అకౌంట్ నెం. **No 6398693939, 2. MSME-IND GECLS COVID -REPO** లోన్ అకౌంట్ నెం. **6889041420 )** ఇండియన్ బ్యాంక్, లంకవానిపాలెం బ్రాంచ్- గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అకౌంట్ నెం. | పరిమితి (రూ.లక్షలలో) | తేది:13-12-2023 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | MICRO-SMALL- ENT-SOD-REPO | 6398693939 | రూ. 25,00,000/- | రూ. 29,14,068/- |
| 2 | MSME-IND GECLS COVID -REPO | 6889041420 | రూ. 5,28,000/- | |

మీలో చెల్లించవలసిన బకాయి **తేది:13-12-2023 నాటికి రూ.29,14,068/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పద్నాలుగు వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు సదరు సొమ్ము పై **తేది:14-12-2023** నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా **తేది:13-12-2023** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది:13-12-2023 నాటికి రూ.29,14,068/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పద్నాలుగు వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు **తేది.15.12.2023**న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది. **తేది:14.12.2023** నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో **తేది.13.12.2023** నాటికి చెల్లించవలసిన **రూ.29,14,068/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పద్నాలుగు వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులలోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**తనఖా ఆస్తులు :** అనకాపల్లి జిల్లా, కె. కోటపాడు మండలం, చంద్రయ్యపేట గ్రామం, బ్లాక్ నెం.8, వార్డు నెం.8, ఎస్.నెం.80/1, జి.మెట్టు, డోర్ నెం.4-70 వద్ద 614 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇల్లు(G+1) ఆర్‌సిసి భవనంతో గల స్థలం యావత్తు ఆస్తి. **మొత్తం ఆర్‌సిసి భవనం హద్దులు: ఉత్తరం :** పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** సబ్బవరపు శ్రీరామమూర్తి గారి మిగిలిన స్థలం, **తూర్పు :** సబ్బవరపు సత్యనారాయణ గారి ఆర్‌సిసి భవనం మరియు లేన్, **పడమర :** పంచాయితీ రోడ్డు.

తేది : 25-01-2024 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం — ఇండియన్ బ్యాంక్

## మండలాభివృద్ధి ప్రజలు భాగస్వామ్యం కావాలి : ఎంపిపి



**శృంగవరపుకోట, జనవరి 25 ప్రభాతవార్త**

మండలాభివృద్ధిలో ప్రజలు బాగస్వామ్యం కావాలని ఎంపిపి ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి తెలిపారు. గురువారం ఎస్.కోటలోని ఎంపిడివో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి, వైస్ ఎంపిపిలు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రజలు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి అధికారులు కృసి చేయాలని తెలిపారు. దారపర్తి గిరిజన పంచాయతీలో గూనపాడు, వల్లపుదుంగాడ గ్రామాల్లో ఉన్న పాఠశాలకు ఉపాధ్యాయులు సక్రమంగా రావడం లేదని పలువురు ఏంఈఓ నరసింగరావు దృష్టికి తీసుకెళ్ళారు. విద్యుత్ సమస్యలపై ఏఈ రవికుమార్ మాట్లాడారు. ఇలా సమస్యలపై ఏఈ రవికుమార్ మాట్లాడారు. ఇలా పలు సమస్యలను సంబందిత అధికారులు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపిడిఓ శేషుబాబు ఈఓపిఆర్డి లక్ష్మి, పలువురు సర్పంచ్, ఎంపిటిసిలు, పలు శాఖాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్.కోట ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి : సిఐ

**శృంగవరపుకోట, జనవరి 25 ప్రభాతవార్త**



ఎస్కోటలోని ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్.కోట సి.ఐ వై.మురళీరావు తెలిపారు. ఎస్.కోట సిఐగా కొత్తగా బాద్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సిఐ మురళీరావు మాట్లాడుతూ ఎస్.కోటలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని పలువురు మా దృష్టికి తీసుకొచ్చారని అందుకు రోడ్డుకు ఇరువైపులా చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్న వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. అలాగే ట్రాఫిక్ సమస్యలపై ఆటో డ్రైవర్లతో కూడా సమావేశం నిర్వహించామని తెలిపారు. ఎటువంటి సమస్యలు పరిష్కారానికైనా పోలీసులతో ప్రజలు బాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగా బాద్యతలు చేపట్టిన ఎస్.ఐ సి.హెచ్.గంగరాజు, ఎఎస్ఐ మోహనరావులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

**కొత్తవలస, జనవరి 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎస్.కోట రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం కొత్తవలస మండలంలోని క్లస్టర్స్ పొట్నూరు వెంకట రత్నాజీ, మాకిన సీతారామపాత్రుడు సారథ్యంలో వారి క్లస్టర్స్ పరిధిలో ఉన్న యూనిట్స్, బూత్ కన్వీనర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. దీనికి విశాఖపట్నం తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుంచి ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపి యాప్, ఐటీడీపి టెలిగ్రాం చాట్, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ, కెఎస్ఎస్ వంటి అంశాల మీద వినీత్, మహ్మద్, చందు రమేష్, రాజకుమార్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలో ఉన్నా అన్ని యూనిట్, బూత్‌లలో గల ఓటర్లను పరిశీలించి తెలుగుదేశంపార్టీ సానుభూతి పరులను ఓటర్ లిస్టులో ఉండే విధంగా చూడాలని అన్నారు. బూత్ పరిధిలో వాలంటీర్‌కి ధీటుగా కెఎస్ఎస్ ఉంటూ, వారికి ఓటరు లిస్టుపైన క్షేత్రస్థాయిలో పూర్తిగా అవగాహన వస్తుందని అన్నారు. ఎన్నికల్లో పోల్ మేనేజ్‌మెంటుకు ఉపయోగం ఉండేలా, ప్రతీ 60 మంది ఓటర్లకు ఒకరిని కెఎస్ఎస్‌గా నియమించుకోవాలని ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన క్లస్టర్స్ యూనిట్స్ బూత్ కన్వీనర్లకు తెలిజేయడం జరిగింది. ఈ క్యాక్రమంలో క్లస్టర్స్ పొట్నూరు వెంకట రత్నాజీ, మాకిన సీతారామపాత్రుడు, రాష్ట్రటీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రేష్ విశాఖ టీడీపీ పార్లమంఎటు వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

**బాడంగి, జనవరి 25 ప్రభావార్త**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జాతీయ ఓటర్స్‌దినోత్సం గురువారం ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకూడదని ప్రిన్సిపాల్ వి.శంకరరావు ఉద్బోదించారు. ఇందులో అద్యాపకులు ఎస్.ఎస్.ఎస్ పి.వో సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా పోటీలు



**రామభద్రపురం, జనవరి 25 ప్రభాతవార్త**

నియోజకవర్గస్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర పోటీలలో రామభద్రపురం మండలానికి చెందిక కొట్టక్కి సచివాలయం చెందిన మహిళల కబడ్డీ టీం బాడంగి, బొబ్బిలి మంలాల జట్లను ఓడించి మన నియోజకవర్గంలో ప్రధమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా కొట్టక్కి గ్రామ సచివాలయానికి చెందిన మహిళల ఖోఖో జట్టు, బొబ్బిలి ఖోకో జట్లు మీద విజయం సాధించి జిల్లాస్థాయిలో జరగబోవు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు అర్హత సాధించడం జరిగింది.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ పెన్షనర్ల దర్నా

**గరివిడి, జనవరి 25 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించటంలో వైఫల్యం చెందిందని నిరసిస్తూ గరివిడి మండల పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం దర్నా నిరసన కార్యక్రమం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదురుగా జరిగింది. దర్నాలో రిటైర్ట్ ఉద్యోగులైన పెన్షనర్లు ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. సాధించిన అడిషనల్ క్వాంటం 11 పిఆర్‌సిలో తగ్గించడంపై వారు మడ్డిపడ్డారు. 2016 డిఆర్ ఏరియర్స్ చెల్లింపు జరగక పోవడం దారుణమన్నారు. 2022 జనవరి 1 ఏడాదికి సంబందించి 11వ పిఆర్‌సి ఏరియర్స్ చెల్లింపు జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంప్లాయిస్ ఆరోగ్య కార్ట్స్ ద్వారా వైద్యం అందని స్థితి, తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం మొత్తుకున్నా మొండివైఖరి అవలంబించడం దారుణమనానంఉ. ఈ నెల 29న జిల్లా కేంద్రాల్లో దర్నా చేపట్టనున్నట్లు వారు స్పష్టం చేశారు. కాగా దర్నా పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలకు పెద్దపీట : ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య

**గజపతినగరం, జనవరి 25 ప్రభాతవార్త**



దేశంలో ఎక్కడ లేని విధంగా తమ ప్రభుత్వ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, పెద్దపీట వేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. గురువారం గజపతినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నామని ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. తొలిత క్రికెట్ ఆడుతూ పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాలను, సామర్థ్యాలను వెలికి తీయాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు కల్పించని ప్రాధాన్యత జగన్మోహన్‌రెడ్డి కల్పిస్తుందన్నారు. ఇది రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయనమనానరు. ఈ అవకాశాలను క్రీడాకారులు అందిపుచ్చుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనతరం షటిల్ బాడ్మంటన్ జాతీయ స్థాయి క్రీడాకారులు రామ్‌చరణ్, జాహ్నవిలను దుశ్శాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిపిలు బెల్లాన జ్ఞాన దీపిక, చల్లచల్లంనాయుడు, జడ్పీటీసీ గార తవుడు, ఎంపిడివో కె.కిశోర్‌కుమార్, వాణిశ్రీ ఎంఈఓలు, ఎస్.విమలమ్మ, సాయి చక్రధర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్వీ ప్రభాకరరావు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్వి రమణ, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, ఉప సర్పంచ్‌లు, మండల సురేష్, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, పలువురు నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం

**గరుగుబిల్లి, జనవరి 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీ అనగాదేవి సహిత జైగురుదత్త హోమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదదేవిధంగా శ్రీషిరిడీసాయిబాబాకు విశేష పూజలు, అర్చనలు అబిషేకాలు తదతర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ సహాయ సహకారాలతో శ్రీ అనగాదేవి సహిత జై గురుదత్తహోమాలను నిర్వహించారు. అదేవిధంగా ఈ హోమాలు చేయించుకోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనుసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఈ హోమం కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రాలను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికంగా భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పౌష్టికాహారం సరుకులు పంపిణీ



**దత్తిరాజేరు, జనవరి 25 ప్రభాతవార్త**

మండలంలోని పాచలవలస అంగన్వాడీ 2 కేంద్రం నుంచి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వైఎస్సార్ పౌష్టికాహార కిట్లను ఎంపిటిసి సభ్యురాలు పాలూరి హైమావతి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ పౌష్టికాహార సరుకులు వల్ల గర్భిణీలు బలింతలకు రక్తహీనత నివారించడానికి పిల్లల్లో పోషణ స్థితి మెరుగుపరచడానికి ఈ సరుకులు ఉపయోగపడతాయన్నారు. బియ్యం, కందిపప్పు, గుడ్లు, పాలు నెలకు సరిపడా సరుకులు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సరుకులను లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. 42 రోజులు తరువాత యధావిధిగా అంగన్వాడీ కేంద్రం తెరచి సరుకులు అందుకోవడం సంతృప్తి కరంగా ఉందని లబ్ధిదారులు అన్నారు.

## మెగా వైద్య శిబిరం



**లక్కవరపుకోట, జనవరి 25 ప్రభాతవార్త**

జంతు సంక్షేమ పక్షోత్స వాలలో భాగంగా గురువారం మార్లాపల్లి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య, గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం ఎస్‌కోట ప్రభుత్వ పశువైద్యురాలు కోరాడ గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు చూలు తనిఖీలు, కృత్రిమ గర్భదారణ ఇంజక్షన్లు ఎదకి రాని పశువులను, తిరగపోర్లుతున్న పశువులకు, గర్భకోశ వ్యాధులకు వైద్యం అందించడంతో పాటు సాధారణ వ్యాధులకు చికిత్స అందించారు. అలాగే ఈ శిబిరంలో రైతులకు జంతు సంక్షేమంపై ఆడ పెయ్యిల ఉత్పత్తి పథకం, పశుగ్రాస పెంపకం ప్రాముఖ్యత, ఉపాధిహామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకం చలి కాలంలో పశుపోషణపై అవగాహన కల్పించారు. ఈ నెల 14 నుంచి మొదలయ్యాయని జనవరి 31తో ముగుస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరికీ సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## కోడి కాలువలసలో ఉచిత వైద్య శిబిరం



**పాచిపెంట, జనవరి 25 ప్రభాతవార్త**

మండలంలోని గిరిజన గ్రామమైన కోడి కాళ్లవలసలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో రోగులు హాజరయ్యారు. ఈ వైద్య శిబిరానికి వివిధ రోగాలకు చెందిన రోగగ్రస్తులు తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరానికి పాచిపెంట పిహెచ్‌సి వైద్యాధికారి రవీంద్ర ఆధ్వర్యంలో జరిగింది. జగన్ సీఎం జగన్మోహన్‌రెడ్డి కుటుంబ సంచార వైద్య శిబిరాలు మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన గ్రామాలకు ప్రజలకు ఎంతో బాధపడతాయని ఆయన అన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యానికి అత్యధికంగా నిధులు కేటాయించి అదిక ప్రాధాన్యత ఇచ్చిన ఘన సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. ప్రత్యేకంగా ప్రతి రోజు కుటుంబ సంచార వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీలలితా కన్‌స్ట్రక్షన్ ప్రోడెక్టు ఫర్మ్ స్థలం వేలం

**బొబ్బిలి, జనవరి25ప్రభాతవార్త**

బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో ఉన్న శ్రీలలితా కన్‌స్ట్రక్షన్ ఫ్రోడెక్టన్ ఫర్మ్ స్థలం వేలంపాట జరిగిందని సహాయ జిఎస్‌టీ కమీషనర్ కింజరాపు వెంకటరమణ తెలియజేసారు. గురువారం గ్రోత్ సెంటర్లో విలేకర్లతో మాట్లాడుతూ దీనియొక్క యాజమాన్యం రూ 1కోటీ 80లక్షలు సొమ్ము జిఎస్‌టి బకాయు ఉన్నారు. అందుచేత ప్రభుత్వ అనుమతితోదీని ఆస్తులను వేలంకు 27-12-23న ఒకసారి వేసామని అప్పుడు గజం ధర12వేలరూపాయులు నిర్ణయించామని అన్నారు. అప్పుడు ఒక క్కరుకూడా రాలేదని అన్నారు. 4000 చదరుపు గజాలు వేలం వేసామని అన్నారు. నేడు10వేలరూపాయులు తో వేలం వేసిన ఒక్కరుకూడా ముందుకు రాలేదని అన్నారు. తరువాత మళ్ళీవేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో డెప్యూటీ కమీషనర్ ఉమాశంకర్, జిఎస్‌టి రమేష్ ఇతరసహాయ సిబ్బంది ఉన్నారు.

## 18సంవత్సరాలు నిండినవ్యక్తి ఓటు హక్కుకలిగి ఉండాలి

### బొబ్బిలి ఆర్‌డిఓ ఆదిమూలపు సాయిశ్రీ

**బొబ్బిలి, జనవరి25ప్రభాతవార్త**

ప్రతీ భారతీయుడు 18నిండినవారు ఓటు హక్కు కలిగి ఉండాలని బొబ్బిలి రెవిన్యూ డివిజనల్ అధికారి సాయిశ్రీ అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్లుదినోత్సవం తాహశీల్దార్ కార్యాయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ ఓటర్లు దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. మానవ హారం నిర్వహించి అనంతరం వృద్ద ఓటర్లుకు సన్మానంచేసి విద్యార్దులు తో సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత విలువ సంతరిం చు కొందని అన్నారు. ఎలాంటి ప్రోలాభాలకు లొంగకుండా నిస్వార్ధంగా ఓటు మాక్కు వినియోగించుకొంటే దానికి సార్ధకత చేకూరుతుందని అన్నారు. భావిభారత పౌరులుగా యువతే శతశాతం ఓటుహక్కు వినియోగించుకొని ఆదర్శంగా నిలవాలి అన్నార అర్హులంతా ఓటు హక్కు నమోదు చేసుకొవాడానికి అవకాశం ఉందని అన్నారు. పోలింగ్ శాతం తగ్గిపోవడానికి నిరలక్ష్యమే కారణం అన్నారు. దాన్ని వాడాలన్నారు. తాహశీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ రవికుమార్ , డిటిలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు : సంధ్యారాణి

**సాలూరు, జనవరి 25 ప్రభాతవార్త**



సాలూరు మండల నెలిపత్తి గ్రామంలో గురువారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామస్తులు సంధ్యారాణికి ఘనస్వాగతం పలికి పూలదండలు వేసి ఊరంతా మేళతాళాలతో ఊరేగించారు. ఈ సందర్భంగా సుమారు 400 కుటుంబాలు తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారని ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టీడీపీ మ్యానోఫెస్టోలో ఉన్న సూపర్‌సిక్స్ పథకాలు ప్రజలకు వివరించారు. పరమేష్, వేణు, జి.టి.నాయుడు, గణపతి, సురేష్, తవుడు, రామకృష్ణ, అప్పలనాయుడు, తిరుపతి, కసిబోయిన వెంకటరమణ, ఎంపిటిసి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవంలో పాల్గొన్న విరేశ్ దేవ్



**కురుపాం, జనవరి 25 ప్రభాతవార్త**

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కురుపాంలోని శ్రీ కిశోరచంద్రదేవ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విరేశ్‌చంద్రదేవ్ విద్యార్థులకు ఓటు, ఓటరు గురించి ఓటు హక్కు దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు పొందిన విద్యార్థులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల పక్షపాతి సీఎం జగన్ : ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

**గుమ్మలక్ష్మీపురం, జనవరి 25 ప్రభాతవార్త**



మహిళల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్‌జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర మాజీ మంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. ఆమె స్థానిక బి.ఎస్.ఆర్ కల్యాణ మండపంలో గురువారం వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో మండలంలోగల డ్వా క్రా సంఘాలకు నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మండలంలో గల అర్హత కలిగిన 565 డ్వాక్రా సంఘాలకు రెండు కోట్ల 15 లోల 23 వేల 881 రూపాయల చెక్కును, అలాగే డ్వాక్రా సంఘాలకు సున్న వడ్డీ సంబందించిన రెండుకోట్ల 25 లోల 50- వేల రూపాయల రెండవ చెక్కును కూడా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి చేతుల మీదుగా విడుద చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేవంలో ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో డ్వాక్రా మహిళలకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేస్తానని సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్నారని హామీలు ఇచ్చి నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దేనని హర్షం వ్యక్తం చేశారు. గత ఎనర్నికల ముందు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే ఈ నాలుగున్న ఏళ్ళ పాలనలో అమలు చేయడం దేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే ఈ ఘతన దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.దీనమయ్య, జడ్పీటీసీ ఎం.రాధిక, వైస్ ఎంపిపిలు నిమ్మక శేఖర్, లక్ష్మణరావు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి నిమ్మక గోపాల్, ఏపీ బీసీ కార్పొరేషన్ రజక సంఘ డైరెక్టర్ గిరిబాబు, గుమ్మలక్ష్మీపురం, సర్పంచ్ బి.గౌరి శంకరరావు, ఎంపిడివో సల్మాన్‌రాజు, వెలుగు ఏపీఎం ఆదయ్య అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అన్ని గ్రామాల నుంచి మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## చప్పబుచ్చంపేటలో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

**మక్కువ, జనవరి 25 ప్రభాతవార్త**



మండలంలోని చప్పబుచ్చంపేటలో సాలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకురాలు తేజోవతి బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తేజోవతి మాట్లాడుతూ మ్యాన్‌ఫెస్టోలోని సూపర్ సిక్స్ అంశాలను వివరిస్తూ ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్ళీ చంద్రబాబు నాయుడు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడేనని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలన సక్రమార్గంలో ఉండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మళ్ళీ రావాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చప్ప తిరుపతినాయుడు, బొత్స సతీష్‌కుమార్, మాజీ ఎంపిటిసి బొత్స అప్పలనాయుడు, కృష్ణమూర్తి, చింతల శంకరరావు, వెన్నల శ్రీనివాసరావు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్



**గరివిడి, జనవరి 25 ప్రభాతవార్త**

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్ అని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. మండలంలో దువ్వాం గ్రామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రాష్ట్ర ఉజ్వల భవిష్యత్‌కి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్ళిన కిమిడి టీడీపీ మ్యానోఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేశం మాజీ ఎంపిపి పైలబలరాం, మండల టీడీపీ అద్యక్షుడు సారేపాక సురేష్‌బాబు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు యజ్జిపురపు సత్యం, దేశం నాయకులు, పిన్నింటి అప్పారావు, కలిశెట్టి జోగినాయుడు, బొంతు రామునాయుడు మహంతి రమణరమూర్తి, శనపతి ఆదినారాయణ, యలకల చిన్నంనాయుడు, గొట్టిముక్కల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐ రామకృష్ణకు ప్రశంసా పత్రం

**పార్వతీపురం, జనవరి 26 ప్రభాతవార్త**



విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్యం జల్లా పరిధిలో పార్వతీపురం తహశీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న వి.రామకృష్ణ విధులను సక్రమంగా నిర్వర్తించిన నేపథ్యంలో జిల్లా పరంగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర ఆర్.గోవిందరావు చేతులమీదుగా గురువారం అందజేశారు. 14వ ఓటరు దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశం అనంతరం ఆర్.ఐ.రామకృష్ణ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. దీంతో సహోద్యోగులు ఉన్నతాధికారులు రామకృష్ణకు అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు అందరూ సహకరించడం వల్లే ఇది సాధ్యమైందనర్నారు. ఈనకు కృతజ్ఞులు చెప్పిన అందరికీ దన్యవాదాలు తెలియజేశారు.

## క్రీడలు శారీర దార్యుడంతో పాటు మానసిక ఉత్తేజం



**విజయనగరం అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త**

క్రీడలు శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. గురువారం రాజీవ్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. విజేతలకు మెమోంటోలు, పతకాలను బహూకరించారు. క్రికెట్ పోటీలో ప్రధమ విజేతగా పూల్‌బాగ్ కాలనీ, రెండవ విజేతగా బొబ్బాదిపేట, మూడో విజేతగా నారాయణపురం నిలవగా, బాడ్మంటన్ పోటీలో మొదటి విజేతగా పూల్‌బాగ్ కాలనీ, రెండో విజేతగా నారాయణపురం, మూడో విజేతగా ప్రదీప్‌నగర్ నిలిచారు. కబడ్డీ పోటీలో పేర్లవారి జంక్షన్ ప్రధమ, దర్మపురి ద్వితీయ, జొన్నవల తృతీయ గెలచుకున్నారు. ఖోఖోలో బాబామెట్ట ప్రధమ, రెండు, మూడు వజేతలు జొన్నవలస నిలిచారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు, కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, సహాయక కమిషనర్ ప్రసాదరావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి కాళ్ళ సూరిబాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడులకు సర్వం సిద్దం

**విజయనగరం, జనవరి 25 ప్రభాతవార్త**



గణతంత్ర దినోత్సవ వేడుకలకు పోలీస్ పేరేడ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జాతీయ పతకాన్ని ఆవిష్కరించిజిల్లా ప్రగతిని వివరిస్తారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిని కనపరిచేలా 13 శాల నుంచి శకటలా ప్రదర్శన, 13 శాఖలకు చెంది స్టాళ్ళను ప్రదర్శించను న్నారు. పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ ఉంటుంది. ఏర్పాట్లను గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, పోలీపేరేడ్ గ్రౌండ్స్‌లో అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం




**విజయనగరం అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త**

నగరంలోని 3వ డివిజన్ పూల్‌బాగ్ నాల్గవ బిట్‌లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పథకాల వివరాలను వెల్లడించారు. లబ్ధిదారుల వివరాలతో కూడిన బకెట్లను అందజేశారు. స్థానిక సమస్యలపై ఆరా తీసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అక్కడున్నఏ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ ఇన్‌చార్జి వేముల రాంప్రసాద్, మెండా రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు తీరు ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా తమ డివిజన్లో ఇంటింటికి వెళుతుంటే ప్రజల స్పందన అనుహ్యంగా లభిస్తుందన్నారు. దీంతో ప్రజలకు మంచి పాలన చేరువైందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్మంలో స్థాపిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయండి

**బలిజిపేట, జనవరి 25 ప్రభాతవార్త**



త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ గెలిపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జిలు పని చేయాలని ఇంటిగ్రేటెడ్ సెంట్రల్ టీం శిక్షకుడు సత్తిబాబు అన్నారు. మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాల్ నాయుడు అధ్యక్షతన ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఆకర్యక్రమం జరిగింది. ఈ శిక్షణ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జిలకు క్షేత్రస్థాయిలో ఆయన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సూచన మేరకు ఓటు ఫర్ టీడీపీ, బాబు ష్యూరిటీ భవిష్యత్‌గ్యారంటీ, ఓటర్ల జాబితా పరిశీలన, సాధికారిక సభ్యుల ఎంపిక వంటి వాటిని క్షేత్రస్థాయిలోలోకి తీసుకెళ్ళాలని ఆయన సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికులు పని చేసి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలన్నారు.

## డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం

అరసవిల్లి, జనవరి 25 ప్రభాతవార్త

థియేటర్‌లో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఈ ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని ఈ సందర్భంగా జీ తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్ నిర్వహించనుందని, ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్‌ప్రైజ్ గిఫ్ట్ పొందుతారని మీడియా ప్రతినిధి తెలిపారు. అంతే కాకుండా తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతో కలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీ వేదికను అందిస్తుందన్నారు. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ముఖ్యఅతిథిగా సూపర్‌జోడీ ప్రారంభమవుతుందని, ఇది ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారమవుతుందని యాంకర్ ఉదయభాను సూపర్‌జోడి షోతో రీ ఎంట్రీ ఇవ్వనున్నారని ఈ షోకి న్యాయ నిర్ణేతలుగా నటి మీనా, కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, దేవి విజయ్‌కుమార్ వ్యవహరించనున్నారన్నారు.

## ఉల్లాసంగా... ఉత్సాహంగా

### ఆమదాలవలస నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు

ఆముదాలవలస, జనవరి 25 ప్రభాతవార్త



ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆమదాలవలస నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. గురువారం ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో మట్టిలో మాణిక్యాలు పడుతున్నట్లు, గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యం బయట పడుతుందనాన్రు. ఈ పోటీల్లో ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో బూర్జ, ఆమదాలవలస, సరుబుజ్జిలి, పొందూరు మండలాల నాలుగు జట్లు తలపడనున్నాయని, ఇందులో బాగా రాణించిన జట్లు జిల్లాస్థాయికి చేరుకుంటాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, బూర్జ ఎంపీడీఓ రవీంద్రబాబు, ఆమదాలవలస ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, సరుబుజ్జిలి ఎంపీడీఓ మోహన్‌కుమార్, పొందూరు ఎంపీడీఓ హరిహరరావు, ఈ పోటీల నియోజకవర్గస్థాయి ఇన్‌చార్జ్ బొడ్డేపల్లి సురేష్, బూర్జ ఎంఎస్ఓ నెల్లి వెంకటరమణ, సరుబుజ్జిలి ఎంఎస్ఓ బి.అప్పయ్య, పొందూరు ఎంఎస్ఓ ఉదయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రమణదొర, బి.చంద్రశేఖర్, పి.బాబూరావు, బి.పాపినాయుడు, ఎ.తవిటమ్మ, బి.ముఖలింగం, బూర్జ పరపతి సంఘం మాజీ అధ్యక్షులు ఎస్.కోటేశ్వరరావు, ఎస్.ఉదయ్‌కుమార్, వెంకటరమణమూర్తి, సురేష్, వెంకటేష్, పలువురు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇల్లు రిజిస్ట్రేషన్‌లో నిబంధన పాటించండి

ఆముదాలవలస, జనవరి 25 ప్రభాతవార్త



సచివాలయంలో పేదల ఇల్లు రిజిస్ట్రేషన్ సమయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సీనియర్ అసిస్టెంట్ కంచరాపు వెంకట్ రాజేష్‌బాబు సూచించారు. గురువారం సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో గల సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస, ఎల్.ఎన్.పేట సచివాలయ సిబ్బందికి సూచనలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ సచివాలయం నుంచి శ్రీకారం చుట్టిందన్నారు. అవగాహన సదస్సులో సబ్ రిజిస్టర్ బి.అరుణ, జూనియర్ అసిస్టెంట్ సీపాన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ఆముదాలవలస, జనవరి 25 ప్రభాతవార్త



14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం తహశీల్దార్ కార్యాలయం నుంచి వన్‌వే జంక్షన్ వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి, విద్యార్థినిలతో ర్యాలీగా వెళ్లి అక్కడ వున్న గాంధీ విగ్రహంకు తహశీల్దార్ పూలమాల వేసి మానవహారంగా ఏర్పడి ఓటర్లు ప్రతిజ్ఞ చేయడమైంది. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఓటు ఎలా నమోదు చేసుకోవాలి, ఓటు వేసే విధానం, ఇవిఎం ద్వారా అవగాహన కల్పించడం మరియు ఓటు యొక్క ప్రాధాన్యత గూర్చి తహశీల్దార్ ఎస్.గణపతిరావు వివరించారు. అనంతరం యువ ఓటర్లకు వయో వృద్ధ ఓటర్లకు, అంగవైకల్యం ఓటర్లకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ (ఎన్నికలు) మురళీధర్ నాయక్, ప్రిన్సిపాల్ శ్యామసుందర్, అధ్యాపకులు రవిబాబు, తిరుపతిరావు, కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

## నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

పాతపట్నం, జనవరి 25 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్‌కమార్‌తో కలిసి మండలంలోని కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటలపోటీలు ప్రారంభించారు. అలాగే అదే పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూష్ కంటెంట్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

## 'సిద్ధం' సన్నాహక సమావేశం పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జనవరి 25 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 27వ తేదీన భీమిలిలో నిర్వహించనున్న 'సిద్ధం' సభను విజయవంతం చేయు విషయమై శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ పెద్దలు వై.వి.సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ బొత్స సత్యన్నారాయణ, ఇతర శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం

పాతపట్నం, జనవరి 25 ప్రభాతవార్త



ఓటుహక్కు ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి ఆర్.వెంకటరామన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా పాతపట్నంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పాతపట్నం ప్రధాన రహదారిలో ర్యాలీ చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరి సమక్షంలో ఓటు హక్కు ఆవశ్యకతను తెలియజేసేలా అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.రవిచంద్ర, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ జగన్మోహన్, ఇతర రెవెన్యూ సిబ్బంది, పాతపట్నం ఎస్సై మహమ్మద్ యాసిన్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం

సంతబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం డీజీపురం జెడ్పీ హైస్కూల్‌లో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పోత చైతన్య మాట్లాడుతూ విద్యార్థులందరూ మీ తల్లిదండ్రులకు ఓటు విలువ తెలియజెప్పాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్టపర్చాలని కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కును వినియోగిందాము-దేశభక్తిని చాటుదాం అంటూ నినాదాలు చేశారు.

## రేపు కొల్లివలస పరిధిలో విద్యుత్‌కి అంతరాయం

బూర్జ, జనవరి 25 ప్రభాతవార్త

బూర్జ మండలం కొల్లివలస 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ అప్పన్న ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు గుత్తావల్లి, లాభాం, నారాయణపురం, చిన్నలంక, చీడివలస, గంగంపేట, కొల్లివలస, ఉప్పినివలస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరిస్తారని కోరారు.

## ప్రైవేటు వాహనాలకు అడ్డాగా మారిన ఆర్టీసీ కాంప్లెక్స్

కంచిలి, జనవరి 25 ప్రభాతవార్త



ప్రయాణీకులకు సౌకర్యం కోసం నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్ నిరుపయోగంగా ఉండడంతో ప్రైవేటు వాహనాలకు అడ్డాగా మారింది. నిత్యం ఆర్టీసీ బస్సులతో కళకళలాడే కంచిలి ఆర్టీసీ కాంప్లెక్స గత కొద్ది సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్‌లోనికి రాకపోవడంతో ప్రైవేట్ వాహనదారులకు తమ వాహనాలు నిలుపుకునేందుకు ఉపయోగపడుతుంది. ప్రతిరోజు కాంప్లెక్స్ వద్దకు వందలాది మంది ప్రయాణీకులు బస్సుల కోసం ఈ కాంప్లెక్స్ వద్దకు వచ్చి కాంప్లెక్స్ పరిస్థితి చూసి చెడు వాసన రావడంతో ముక్కు మూసుకుంటున్నారు. వందలాది మంది ప్రయాణీకులు కాంప్లెక్స్ పరిస్థితి బాగోలేకపోవడంతో రోడ్డుపై నిల్చుని ప్రైవేట్ వాహనాలకు ఆశ్రయిస్తున్నారు. గతంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రాబడి వస్తుండేది. కాని కాంప్లెక్స్ పరిస్థితి మారడంతో రాబడి తగ్గిపోయింది. కాంప్లెక్స్‌కు ఆర్టీసీ బస్సులు కూడా రాకపోవడంతో ప్రయాణీకులు ప్రైవేటు బస్సులు, ఆటోలకు ఎగబడుతున్నారు. ఆదాయం సమృద్ధిగా వస్తున్న ఆర్టీసీ కాంప్లెక్స్‌ను అధికారులు పట్టించుకోకపోవడం వలన పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంప్లెక్స వాడకపోవడం వల్ల అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేకపోతే కాంప్లెక్స వద్ద ప్రయాణీకులు ఆందోళన చేపట్టే పరిస్థితి ఏర్పడుతుంది.

## ఎన్నికలపై మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన

బూర్జ, జనవరి 25 ప్రభాతవార్త



మండలంలోని ఓవిపేట ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం విద్యార్థులకు ఎన్నికలపై ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఓటు హక్కును ఏ విధంగా వినియోగించాలి అనే అంశంపై ప్రాక్టికల్‌గా వారికి అర్థమయ్యే రీతిలో తెలిపారు. ఏ విధంగా వేస్తే ఓటు సద్వినియోగం అవుతుంది. ఓటు రద్దు కాకుండా ఏ విధంగా వేయాలి అనేది చర్చించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ కంచిలి మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

కంచిలి, జనవరి 25 ప్రభాతవార్త



ఏపీటీఎఫ్ 257 కంచిలి మండల శాఖ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బాగ గిరిధరరావు, అధ్యక్షులుగా ఆర్.కామరాజు, ఉపాధ్యక్షులుగా టి.ఈశ్వరరావు, బి.పుణ్యావతి, బి.కామేశ్వరరావు, జె.తాతయ్య, ఎ.త్రినాధ్, ప్రధాన కార్యదర్శిగా కె.షన్ముఖరావు, కార్యదర్శులుగా పి.ముకుందరావు, జె.స్వప్న, టి.కృష్ణారావు, జె.బాలకృష్ణ, ఎన్.హరికృష్ణ, జిల్లా కౌన్సిలర్లుగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు నయన్‌కుమార్ పండా, జనార్ధన పాణిగ్రాహి, సంతోష్ కుమార్ పండా, ఎ.అప్పలస్వామి, కోశాధికారిగా జి.సోమేశ్వరరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి.కాంతారావు, ఐటీ సెల్ కన్వీనర్‌గా వి.జగదీష్, కార్యవర్గ సభ్యులుగా బి.కేశవరావు, బి.బాబూరావు, ఎం.రవి, కె.కిరణ్, పి.శ్రీనివాసరావు, కె.లక్ష్మణ్, ఉమారావు, పి.వెంకటేష్, డి.కృష్ణ సూర్య, మహిళా కార్యవర్గ సభ్యులుగా ప్రమీల కుమారి పాణిగ్రాహి, జె.సుజాత, రోజా, నవ్యత, పి.కృష్ణవేణి, చాందిని, కె.సంగీతకుమారి, ఎం.కావ్య తదితరులు ఎన్నికయ్యారు.

## కొత్తూరులో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ

కొత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త



మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి నాలుగురోడ్ల కూడలిలో గల ఆర్టీసీ సముదాయం వరకు కొత్తూరు తహశీల్దార్ ఎం.చక్రవర్తి ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులో గురువారం 14వ జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ ఘనంగా చేపట్టారు. ఈ మేరకు దారి పొడవునా ఓటు ప్రాధాన్యతను తెలిపారు. ప్రధానంగా ప్రతి తమ ఓటును సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ బసవ రాంబాబు, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గేదెల కృష్ణారావు, ఉప తహశీల్దార్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొండములగాంలో జయహో బీసీ కార్యక్రమం

రణస్థలం, జనవరి 25 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కొండములగాం గ్రామంలో జరుగుతున్న జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కమిడి కళా వెంకటరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల అభివృద్ధి చంద్రబాబుతో సాధ్యమవుతుందన్నారు. మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండలంలో గల బీసీ నాయకులు, మండల ముఖ్య నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, ఇతర నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సిఎం నమ్మకాన్ని నిలబెట్టండి

### మహిళలకు మేలు చేకూర్చిన జగన్మోహన్‌రెడ్డికి ఓటేసి గెలిపించండి-నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్

జలుమూరు, జనవరి 25 ప్రభాతవార్త



మహిళల అభ్యున్నతి కోసం, మహిళలను లక్షాధికారులను చేయడం కోసం, మహిళలపై ఎంతో నమ్మకంతో అన్ని పథకాలు వారి పేరిట ఇవ్వడం జరిగిందని, సిఎం జగన్మోహన్‌రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ కోరారు. గురువారం జలుమూరు మండలం చల్లవానిపేట వంశధార కళాశాల ఆవరణలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం చంద్రబాబునాయుడు పాలన కాలంలో మమిళలను మోసం చేసిన ఘనత ఆయనదైతే మహిళలకు అన్నింటా పెద్దపీట వేయడం ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనని ఆయన పేర్కొన్నారు. మహిళలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని మహిళలందరూ అండగా నిలబడి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ మేలు చేస్తేనే ఓటు వేయండని చెప్పిన దమ్మున్న నాయకుడు అని అన్నారు. మాయమాటలు చెప్పి మహిళలను మోసం చేసిన చంద్రబాబునాయుడుకు విలువైన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా 4వ విడత చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జలుమూరు ఎమ్మార్వో బి.సత్యం, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల ప్రేత్యక ఆహ్వానితులు పైడి విఠల్, పిఎసిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, జలుమూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

రేగిడి, జనవరి 25 ప్రభాతవార్త



మండలం ఉంగరాడ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఏఎస్సై రాజారావు తెలిపారు. వివరాల్లోకి వెళితే పేకాట ఆడుతున్నట్లుగా సమాచారం రావడంతో పేకాట ఆడుతున్న స్థలానికి చేరుకుని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. పేకాట ఆడుతున్న ఈ ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు వారి వద్ద నుంచి 5860 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏఎస్సై రాజారావుతో పాటు కానిస్టేబుల్ శివ, సిబ్బంది ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## జాడుపల్లి పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



మెళియాపుట్టి, జనవరి 25 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం జాడుపల్లి పంచాయతీలో గల అన్ని వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిపి చేస్తున్న కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టోలో ఆరు అంశాలను వివరించారు. పాతపట్నం తెదేపా ఇన్‌చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి భవిష్యతు తరాలకు యువతకు, మహిళలకు, రైతులకు ఇస్తున్న హామీలను ప్రతి వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి తెలియపర్చి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునిక పోకడలతోనే వ్యవసాయాభివృద్ధి

వీరఘట్టం, జనవరి 25 ప్రభాతవార్త



ఆధునిక పోకడలతోనే వ్యవసాయాభివృద్ధి జరుగుతుందని, ఈ దిశలోనే రైతులందరూ పయనించాలని జిల్లా రిసోర్సు సెంటర్ ఏడిఏ ఆర్.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తెట్టంగి గ్రామంలో గురువారం శకుంబారి ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు. పాత పద్ధతులు కాకుండా ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అత్యధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌పిఓ కార్యక్రమాల వివరాలను రైతులకు తెలిపారు. అంతే కాకుండా వివిధ రకాలకు చెందిన యాజమాన్య పద్ధతులను వివరించారు. భూసార పరీక్షలుపై అవగాహన కల్పించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఎటువంటి లాభాలు ఉంటాయో పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శారద, రత్నకుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి జె.సౌజన్య, ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నంనాయుడు, సర్పంచ్ ప్రతినిధి ఏలియా, ఎఫ్‌పిఓ వైకుంఠరావు, ఆర్ట్స్ సంస్థ నుంచి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకాసురులపై ప్రత్యేక నిఘా

రేగిడి, జనవరి 25 ప్రభాతవార్త



రేగిడి మండల తహశీల్దార్ సుదర్శనరావు అక్రమంగా తరలిస్తున్న ఇసుకాసురులపై ప్రత్యేక నిఘా పెట్టారు. బుధవారం రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనపర్చుకుని వారి నుంచి ట్రాక్టర్‌కు 3వేలు చొప్పున రెండు ట్రాక్టర్లుకు 6వేలు రూపాయలు ప్రభుత్వ చలానా కట్టించారు. ఈ మేరకు తహశీల్దార్ సుదర్శన్‌రావు మాట్లాడుతూ రేగిడి, నాగావళి నుంచి తరలిస్తున్నట్లు తమకు సమాచారం రావడంతో ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని బుధవారం రెండు ట్రాక్టర్లు స్వాధీనపర్చుకుని వారి వద్ద నుంచి ప్రభుత్వ చలానా 6వేలు కట్టించడం జరిగిందని, అలాగే గురువారం మరోరెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనపర్చుకుని వారి వద్ద నుంచి కూడా 6వేలు రూపాయలు ప్రభుత్వ చలానా కట్టించడం జరిగిందని తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇసుకాసురులకు హెచ్చరించారు. ఎక్కడ నుంచి తరలింపు జరుగుతుందో ఆ ప్రదేశానికి వెళ్లి ట్రెంచ్ ఏర్పాటు చేయాలని ప్రత్యేక నిఘా పెట్టాలని, ఎప్పటికప్పుడు తమకు సమాచారం అందించాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.రేవతి, రేగిడి విఆర్వో సుశీలకు ఆదేశించారు.

## కొలతలు ప్రకారం పనులు చేయాలి

రేగిడి, జనవరి 25 ప్రభాతవార్త



మండలం రేగిడి పంచాయతీలో ఛాయన్న ఛానల్ ఉప కాలువ పనులను ఏపీఓ సంకాబత్తుల హరినాథ్ పరిశీలించారు. ఛానల్‌లో 21 మంది వేతనదారులు మస్టర్లు తనిఖీ చేశారు. ఏపీఓ హరినాథ్ వేతనదారులతో మాట్లాడుతూ రెండు పూటలా పని చేయాలని కొలతలు ప్రకారం పని చేసినట్లయితే 272 రూపాయలు వస్తుందని తెలిపారు. అలాగే మేట్లు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు రెండు పూటలా పంపించాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణరావు, మేట్లు, వేతనదారులు పాల్గొన్నారు.


इंडियन बैंक Indian Bank ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD

**ఇండియన్ బ్యాంక్**
నరసన్నపేట బ్రాంచ్, LIC ఆఫీసు క్రింద, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా, ఎ.పి-532421

అనుబంధం-IV {రూల్-8(1)}

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలనువినియోగిస్తూ **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న లోను బకాయి **రూ. 10,08,405/- (పది లక్షల ఎనిమిది వేల నాలుగు వందల ఐదు రూపాయలు)** + తేది. 10.11.2023 నుండి పూర్తి చెల్లింపు తేది వరకు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో సహా కలిపి, ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత:** M/s. MKAR **గోట్ అండ్ అసీల్ బృందావనం, ప్రొప్రయిటర్: మెట్ట కూర్మారావు,** సర్వే నెం.56/3, గొల్లలపాలెం గ్రామం, భీమునిపట్నం పోస్టు మరియు మండలం, విశాఖపట్నం-531163 మరియు **తనఖాదారు: శ్రీ మెట్ట కూర్మారావు (MKAR గోట్ అండ్ అసీల్ బృందావనం యొక్క ప్రొప్రయిటర్), తండ్రి: మెట్ట చిన్నవాడు,** డి.నెం: 4-163, పొడుగుపాడు గ్రామం, శ్రీ జగన్నాధపురం పంచాయితీ, జరజంగి, కోటబొమ్మాళి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ -532195 వారిని కోరుతూ **09.11.2023 తేదీన డిమాండ్ నోటీసును జారీ చేసినారు మరియు దినపత్రికలలో 23.11.2023** న ప్రచురించడమైనది.

ఋణగ్రహీత/హామీదారు సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని తేది **24-01-2024న స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **ఇండియన్ బ్యాంక్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 10,08,405/- (పది లక్షల ఎనిమిది వేల నాలుగు వందల ఐదు రూపాయలు)** + తేది. 10.11.2023 నుండి పూర్తి చెల్లింపు తేది వరకు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు కలిపి కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలపై మరియు సెక్యూరిటీలపై మీ విముక్తి హక్కులతో వ్యవహరించే అక్కడ రూపొందించబడిన నియమాలపై మేము దృష్టి సారిస్తాము.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**తనఖా వుంచిన స్థలం/షెడ్/బిల్డింగ్ ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:**
**శ్రీ మెట్ట కూర్మారావుకు చెందిన తనఖాపెట్టిన ఆస్తి వివరములు:** ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి సబ్-రిజిస్ట్రార్, కోటబొమ్మాళి మండలం, శ్రీ జగన్నాధపురం పంచాయితీ, పొడుగుపాడు గ్రామం, డి.నెం:4-163, సర్వే నెం: 175-16, కొలతలు: తూర్పు నుండి పడమర 25 అ॥ లేదా 7.62 మీ॥ వెడల్పు, ఉత్తరం నుండి దక్షిణం 55 అ॥ లేదా 16.77 మీ॥ పొడవు కలిపి మొత్తం 152.77 చ॥గ॥ లేదా 128.33 చ॥మీ॥ స్థలం మరియు రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో తూర్పు నుండి పడమర 25 అ॥ లేదా 7.62 మీ॥ వెడల్పు, ఉత్తరం నుండి దక్షిణం 55 అ॥ లేదా 16.77 మీ॥ పొడవు కలిపి మొత్తం 1375 చ॥అ॥ లేదా 128.33 చ॥మీ॥ ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ లేదా శ్లాబ్ ఇల్లు. హద్దులు: తూర్పు: మెట్ట చిన్నవాడు మిగతా ఖాళీ స్థలం, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: మెట్ట మల్లయ్య ఖాళీ భూమి, ఉత్తరం: మెట్ట మల్లయ్య ఖాళీ భూమి.

తేది : 24.01.2024, ప్రదేశం: శ్రీకాకుళం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

26-1Pg10:Layout 1 1/1/02 6:08 AM Page 1





# తొలిరోజు ఆటలో జైస్వాల్ దూకుడు!

## ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించినయువబ్యాటర్

## ఆటముగిసే సరికి భారత్ 126 పరుగుల వెనుకబాటు

**ఉప్పల్(హైదరాబాద్):** ఇంగ్లాండ్‌కు భారత బ్యాటర్ యశస్విజైస్వాల్ బజ్‌బాల్ ఆటేంటో చూపించాడు. ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో మొదటిరోజు ఇంగ్లండ్‌పై భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. పర్యాటక జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌట్‌చేసిన టీమిండియా ఆటముగిసే సమయానికి తన మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 23 ఓవర్లలో 119 పరుగులుచేసింది. క్రీజులో యశస్విజైస్వాల్ 76 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 70 బంతుల్లోనే తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లుసాధించాడు. శుభ్‌మన్‌గిల్ 14 పరుగులతో క్రీజులో కొనసాగారు. ఓపెనర్ భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 24 పర్వాలేదనిపించాడు. తొలి బంతినుంచేయశస్వి దూకుడుగా బ్యాటింగ్‌చేసాడు. చాతడిని కట్టడిచేయడం ఇంగ్లండ్ బౌలర్ల వల్లకాలేదు. రోహిత్‌ను జాక్‌లీచ్ ఔట్‌చేసాడు. భారత్ ఇంకా 127 పరుగులు మాత్రమే వెనకబడి ఉంది. ఇప్పటికే ఇంగ్లండ్ మూడు డిఆర్‌ఎస్‌లను వినియోగించుకోవడంగమనార్హం. అవన్నీ వృధా కావడంతో ఆజట్టు ఆటగాళ్లు నిరాశకు గురయ్యారు. యువబ్యాటర్ ఆపై ఇంగ్లండ్‌వంటిక ఠినమైన ప్రత్యర్థి అయినా సరే తన టి20 ఫారునమలాతో పర్యాటక జట్టు బజ్‌బాల్‌క్రికెట్‌కు సవాల్ విసిరాడు. తొలి రెండు ఓవర్లలో ఒక్క బంతినికూడా భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ ఎదుర్కోనీయకుండా యశస్వినే ఆడేశాడు. రెండో ఓవర్‌లోనే రెండు సిక్స్‌లు కొట్టి తన ఉద్దేశ్యం ఏమిటో చెప్పేసాడు. అదేదూకుడు ఆటముగిసేవరకూ కొనసాగింది. జట్టుస్కోరు 80కి చేరుకుంటే అందులో యశస్వివే 53 పరుగులు కావడం విశేషం. రోహిత్ ఔట్ అయిన తర్వాత కఠినమైన బంతులను వదిలేసూనత అడపాదడపా బౌండరీలతో ఇన్నింగ్స్‌ను నడిపించాడు. రెండోరోజు తొలిసెషన్‌లో కాసేపు క్రీజ్‌లో ఉంటే సెంచరీ కొంట్టడం ఆతడికి పెద్ద కష్టమేం కాదు. ఇక హైదరాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని పేరు. రెండోరోఎజు లేదా మూడోరెఓజునుంచి స్పిన్‌కు అనుకూలంగా మారుతుందని అంతా భావించారు. కానీ తొలిసెషన్‌నుంచేస్పిన్నర్ల ప్రభావంచూపించారు. అశ్విన్ 68 పరుగులిచ్చి మూడు, జడేజా 88 పరుగులతో మూడు వికెట్లు, అక్షర్‌పటేల్ 33 పరుగులిచ్చి రెండు వికెట్లు మొత్తంఎనిమిది వికెట్లు పడేసారు. ఇంగ్లండ్ఓపెనర్లు డకెట్ 35, జాక్‌నరకాలే 20, తొలివికెట్‌కు 55పరుగులుజోడించారు. దీనితో రంగంలోకి స్పిన్నర్లను దించిన రోహిత్‌మంచి ఫలితంసాధించాడు. అశ్విన్, జడేజా స్వల్ప వ్యవధుల్లో వికెట్లు తీసి భారత్‌కు బ్రేక్ అందించారు. బెయిర్‌స్టో 37, రూట్ 29 కుదురుకుని పరుగులుచేయడంతో ఒకదశలో ఇంగ్లండ్ 120/3 స్కోరుతో ఉంది. మళ్లీ స్పిన్నర్లు విజృంబించి వికెట్లుతీసారు. ఒక పక్క క్రీజులో పాతుకుపోయిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ 70 పరుగులచేసి అర్ధశతకం అధిగమించాడు. దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాడు. చివరికి బుమ్రా 28 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసి అద్భుతమైన బంతితో స్టోక్స్‌ను బౌల్డ్‌చేసి ఇన్నింగ్స్ముగించాడు.

# ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడు కోహ్లీ







**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ టీమ్ మాజీ సారధి, రన్నింగ్ మిషన్ విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. ఇప్పటికే లెక్కలేనన్ని రికార్డులను తన పేరిట కైవసం చేసుకున్నాడు. సుమారు దశాబ్దంన్నర కాలంగా భారత క్రికెట్ బ్యాటింగ్‌కు వెన్నుముకగా ఉండి రికార్డుల సునామీ సృష్టిస్తున్న కింగ్ కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడుగా అరుదైన గౌవరాన్ని సంపాదించాడు. గత ఏడాదికి గాను కోహ్లీ ఐసీసీ మెన్స్ ఓడీఐ (వన్డే) క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) గురువారం ట్విట్టర్ ద్వారా దీనికి సంబంధించి ఒక ప్రకటన చేసింది. కోహ్లీకి ఈ అవార్డు రావడం ఇది నాలుగోసారి. తద్వారా కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో నాలుగు సార్లు ఈ అవార్డును సొంత చేసుకున్న తొలి క్రికెటర్‌గా నిలిచాడు.

గతంలో కోహ్లీ 2012, 2017, 2018 సంవత్సరాల్లో కూడా ఈ అవార్డును సంపాదించాడు. భారత్ క్రికెటర్లు శుభమన్ గిల్, మహ్మద్ షమీల నుండి గట్టి పోటీ ఎదుర్కొన్నా చివరికి అంతర్జాతీయ క్రికెట్ మండలి కోహ్లీకే ఈ అవార్డుకు ఎంపిక చేసింది. కాగా 2023లో కోహ్లీ వన్డేలో తన విశ్వరూపాన్ని చూపాడు. 27 మ్యాచ్‌లు ఆడిన విరాట్ 24 ఇన్నింగ్స్‌లలో 1,377 పరుగులు చేశాడు. బౌలర్‌గా ఒక వికెట్ తీయడంతో పాటు, ఫీల్డర్‌గా 12 క్యాచ్‌లు అందుకున్నాడు. అక్టోబరు, నవంబరు నెలో భారత్ వేదికగా ముగిసిన వడ్డే వరల్డ్ కప్‌లో అయితే కోహ్లీ ఆట నెక్స్ట్ లెవల్‌కు చేరింది. ఈ టోర్నీలో 11 ఇన్నింగ్స్‌లలో కోహ్లీ ఏకంగా 765 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో కోహ్లీ మూడు సెంచరీలు సాధించాడు. ఈ క్రమంలో అతడి బ్యాటింగ్ సగటు ఏకంగా 95.62గా ఉంది. ఈ టోర్నీలో కోహ్లీ వన్డేలలో సచిన్ ఖాతాలో ఉన్న 49 సెంచరీల రికార్డును అధిగమించి 50 సెంచరీలు పూర్తి చేశాడు.

**కిమిన్స్‌కు క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు**

కాగా కోహ్లీతో పాటు, మిగిలిన అవారులనూ అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించింది. గత ఏడాది ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు రెండు ఐసీసీ ట్రోఫీలు, యాషెస్ ట్రోఫీని అందించడంలో కీలక భూమిక పోషించిన ఆస్ట్రేలియా క్రికెట్ టీమ్ సారధి పాట్ కమిన్స్‌కు ఐసీసీ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు దక్కింది. ఈ రేసులో కోహ్లీ కూడా నిలిచినా కమిన్స్‌కే వరించింది. ఆసిస్‌కే చెందిన టెస్ట్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాకు ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు వరించింది. 2023లో ఖవాజా 13 మ్యాచ్‌లలో 1,210 పరుగులు సాధించాడు. రవిచంద్రన్ అశ్విన్, జో రూట్, ట్రావిస్ హెడ్ వంటి క్రికెటర్ల నుండి పోటీని తట్టుకుని ఖవాజా ఈ వార్డును సొంతం చేసుకోవడ విశేషం.

# డోప్ పరీక్షల్లో క్రికెటర్లపై నిషేధం విధించిన జింబాబ్వే

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** డోప్ పరీక్షలో దొరికిన ఇద్దరు ఆటగాళ్లపై జింబాబ్వే క్రికెట్ బోర్డు నిషేధం విధించింది. డోప్ పరీక్షలో పట్టుపడిన ఆల్ రౌండర్‌లు వెస్లీ మధేవెరె, బ్రాండన్ మవుతాపై నాలుగు నెలల పాటు నిషేధం విధస్తూ జింబాబ్వే క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాకుండా వీళ్ల మూడు నెలల జీతంలో సగం కోత వేయనున్నట్లు తెలిపింది. ఈ నెల నుండి నిషేధం అమల్లోకి వస్తుందని క్రికెట్ బోర్డు వెల్లడించింది. డోప్ పరీక్షలో దొరికపోయిన మరో ఆటగాడు కెవిన్ కసుంజాను ఇప్పటికే అన్న క్రికెట్ కార్యకలాపాల నుండి తప్పించింది. అతడు త్వరలోనే క్రమ శిక్షణ కమిటీ ముందు హాజరుకానున్నాడు. ఆ తర్వాతే అతడిపై నిషేధం విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం వెస్లీ, మవుతా లు రిహాబిలిటేషన్‌లో ఉన్నారు. అక్కడ ఈ ఇద్దరినీ జింబాబ్వే క్రికెట్ వైద్య సిబ్బది పర్యవేక్షించనున్నారు. అక్కడ ఈ ఇద్దరు క్రికెటర్లు కఠినమైన శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వీళ్లు ఆ నిషేధిత డ్రగ్ వాడడం మానేశారు. అందుకని వాళ్లపై కొన్ని నెలల మాత్రమే నిషేధ విధించామని ఈ సందర్భంగా జింబాబ్వే క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. వెస్లీ జింబాబ్వే తరపున అన్ని ఫార్మట్లలో కలిపి 98 మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఆల్ రౌండర్ స్వదేశంలో డిసెంబరు నెల 10వ తేదీన ఐర్లాండ్‌తో చివరి టీ 20 ఆడాడు. ఇక యంగ్‌స్టర్ మవుతా మాత్రం 26 వన్డే మ్యాచ్‌ల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాడంతే.



# నేనెక్కడా రిటైర్మెంట్ ప్రకటించ లేదు

## బాక్సర్ మేరీకోమ్ క్లారిటీ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తాను ఆటకు ఎక్కడా రిటైర్మెంట్ ప్రకటించ లేదని స్టార్ బాక్సర్ మేరీకోమ్ స్పష్టం చేసింది. తాను రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు వస్తున్న వార్తలపై స్పందిస్తూ వాటిలో నిజం లేదని వెల్లడించింది. ఆటకు వీడ్కోలు పలికినట్లు తాను ఎక్కడా చెప్పలేదని పేర్కొంది. "నేను రిటైర్మెంట్ ప్రకటించినట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అవన్నీ అబద్ధం. నేను అటువంటి ప్రకటన ఏదీ చేయలేదు. ఆటకు గుడ్ బై చెప్పాలనుకున్నప్పుడు నేనే మీడియా ముందుకు వచ్చి చెబుతా. రీసెంట్‌గా ఓ స్కూల్ ఈ వెంట్‌లో పాల్గొన్నప్పుడు పిల్లలను ప్రోత్సహిస్తూ నాకు స్పోర్ట్స్‌లో ఇంకా అనేక ఘనతలు సాధించాలని ఉంది. కానీ ఏజ్ లిమిట్ వల్ల నేను ఒలింపిక్స్‌లో పాల్గొనే చాన్స్ లేదు. అయినప్పటికీ నేను నా ఫిట్‌నెస్‌పైనే దృష్టి సారిస్తున్నా అని చెప్పారు. దాన్ని ఈ విధంగా అర్థం చేసుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించాల్సి వచ్చినప్పుడు అందరికీ చెబుతా" అని మేరికోమ్ చెప్పింది. కాగా 41 ఏళ్ల మేరీ కోమ్ రెండు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో కొనసాగుతోంది. 2001లో అరంగేట్రం చేసిన ఈ మణిపూర్ బాక్సర్ తన కెరీర్‌లో పలు అత్యుత్తమ పురస్కారాలు అందుకుంది. 2003లో అర్జునా అవార్డు అందుకున్న మేరీకోమ్ 2009లో భారత ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డుతో సత్కరించింది. దీంతోపాటు 2006లో పద్మ శ్రీ అవార్డు, 2013లో పద్మ భూషణ్, 2020లో పద్మ విభూషన్ అవార్డులు దక్కాయి. మరోపక్క బాక్సింగ్‌లో ఎవరికీ సాధ్యం కాని రీతిలో మేరీకోమ్ విజయాలు సాధించింది. కెరీర్‌లో ఏకంగా ఐదుసార్లు ఆసియా చాంపియన్, ఆరుసార్లు 2005, 2006, 2008, 2010, 2018 సంవత్సరాల్లో ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది. 2014 ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలిసారి పసిడి పతకానిన సాధించి పెట్టింది. 2010 తర్వాత కెరీర్‌లో చినన బ్రేక్ తీసుకున్న మేరీ 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గి సత్తా చాటింది. 2022 కమాన్‌వెల్త్ పోటీల సెలక్షన్ ట్రయల్స్‌లో మేరీకోమ్ గాయపడింది. ప్రాక్టీస్‌లో ఆమె మోకాలికి గాయమైంది. ఇక అప్పటి నుండి మేరీ బరిలోకి దిగ లేదు.

# స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, జనవరి 25:** గడచిన నాలుగు రోజులుగా పసిడి ధరలు దేశంలో క్షీణతను నమోదు చేస్తున్నాయి. దీంతో పసిడి ప్రియులు పెళ్లిళ్ల వంటి శుభకారానయలకు అవసరమైన ఆభరణాలను షాపింగ్ చేసేందుకు ఎగబడుతున్నారు. గురువారం 22క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.50 మేర తగ్గింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,300, ముంబైలో రూ57,700, ఢిల్లీలో రూ.57,850, కోల్‌కతాలో రూ.57,700, కేరళలో రూ.57,700, వడోదరలో రూ.,57,700, జైపూర్‌లో రూ.57,850, కోయం బత్తూరులో రూ.58,300, మంగళూరులో రూ.57,700, నాసిక్‌లో రూ.57,730, బళ్లారలో రూ.57,700,గురుగావ్‌లో రూ.57,850, నోయిడాలో రూ.57,850, అయోధ్యలో రూ.57,850గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.50 మేర తగ్గుదలను నమోదు చేసింది. చెన్నైలో రూ.63,600, ముంబైలో రూ.62,950, ఢిల్లీలో రూ.63,100, కోల్‌కతాలో రూ.62,950, కేరళలో రూ.62,950, వడోదరలో రూ.63వేలు, జైపూర్‌లో రూ.63,100, కోయం బత్తూరులో రూ.63,600, మంగళూరులో రూ.62,950, నాసిక్‌లో రూ.62,980, బళ్లారిలో రూ.62,950, గురుగావ్‌లో రూ.63,100, నోయిడాలో రూ.63,100, అయోధ్యలో రూ.63,100గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌ల లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,700గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర రూ.62,950గా ఉంది. ఇదే క్రమంలో వెండి కేజీ ధర రూ.77,500గా కొనసాగుతోంది.



# సెన్సెక్స్, నిఫ్టీలకు మరోసారి నష్టాలు

**ముంబై, జనవరి 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల ఒత్తిడి పెరిగి మరో సారి నష్టాలు చవిచూసాయి. ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు, అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు సూచీల నష్టాలకు కారణమయ్యాయి. టెక్ మహీంద్రా నిరాశా జనక ఫలితాలు ఇతర ఐటిషేర్ల పైనా ప్రభావంచూపించింది. ఒకదశలో భారీ నష్టాల్లోకి వెళ్లిన సూచీలు చివరిలో కొనుగోళ్ల మద్దతుతో గట్టెక్కాయి. ఉదయం 71,022.10 పాయింట్ల వద్ద ప్రారంభం అయిన సూచీలు సెన్సెక్స్‌పరంగా రోజంతా నష్టాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో 70,319.04 వద్ద కనిష్టం



సూచించిన సూచి చివరిలో కొనుగోళ్ల మద్దతుతో కొంత మెరుగు పడింది. చివరికి 3590.64 పాయింట్ల నష్టంతో 70,700.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 101.35 పాయింట్ల నష్టంతో 21,352.60 వద్ద ముగిసింది. ఇక డాలరుతో రూపాయి విలువ 83.12గా ఉంది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్‌షేర్లు లాభపడ్డాయి. బలహీన ఫలితాలు వెల్లడించిన టెక్ మహీంద్రా షేర్లు ఒక దశలో ఆరు శాతం మేర క్షీణించాయి. ఇతర ఐటి స్టాక్స్ ప్రభావం కూడా ఉంది. మరో వైపు అమెరికా బాండ్ రాబడులు పెరగడం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు కొనసాగడం సూచీలపై ప్రభావం చూపింది. డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు నేటితో ముగుస్తున్నా లాంగ్ వీకెండ్ కారణంగా ట్రేడర్లు పొజిషన్లు తీసుకోడంతో అప్రమత్తంగా వ్యవహరించడం కూడా మరో కారణంగా నిలిచింది. ఆసియా మార్కెట్లు మిశ్రమ ఫలితాలతో ముగిసాయి. యూరోప్ మార్కెట్లలో కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్‌క్రూడ్ 81.13 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ 2018 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# వాణిజ్యం

## 6% పెరిగిన ఎస్‌బిఐ లైఫ్ నికర లాభం

**ముంబయి, జనవరి 25:** ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీమూడో త్రైమాసికంలో నిపుణుల అంచనాలను మిస్ అయింది. కంపెనీ కొత్త బిజినెస్ మార్జిన్ 40 బేసిస్ పాయింట్లు తగ్గింది. ప్రైవేటు బీమా కంపెనీ నికర లాభం ఆరుశాతం పెరిగి 322కోట్లకు చేరింది. మార్కెట్‌నిపుణులు మాత్రం 430 కోట్ల వరకూ రావచ్చని అంచనాలువేసారు. కంపెనీ నికర ప్రీమియం 22,316 కోట్ల రూపాయలు ఆర్జించింది. గత ఏడాది కంటే 16శాతం పెరిగింది. రాబడులు 46శాతం పెరిగి 38,803 కోట్లకు చేరాయి. కొత్త బిజినెస్‌పరంగా చూస్తే భవిష్యత్తు లాభాలు కొత్త వ్యాపారపరంగా ఈ కాలంలో 11శాతంపెరిగి 1680 కోట్లుగా ఉంటుందని అంచనా. విఎన్‌బి మార్జిన్ 27.8 నుంచి 27.4శాతానికి క్షీణించింది. తొమ్మిదినెలల కాలానికిగాను నిర్వహణ వ్యయాల నిష్పత్తి 5.2 శాతం నుంచి 5.1శాతంగా ఉంది. కమిషన్ నిష్పత్తి 4.5శాతం నుంచి 4.8శాతానికి పెరిగింది. మొత్తంగా చూస్తే వ్యయనిష్పత్తి 20 బేసిస్ పాయింట్లుపెరిగి 9.9శాతానికి చేరింది. ఈక్విటీపై రిటర్నులు 10.4శాతం నుంచి 10.5శాతానికి పెరిగింది. ఇక నిర్వహణలో ఉన్న ఆస్తులు కూడా 24శాతం పెరిగి 3.7 లక్షల కోట్లకు చేరాయి. ఎస్‌బిఐ లైఫ్ షేర్లు 3.15శాతం దిగువన అంటే 1366.55 చొప్పున ట్రేడ్ అయ్యాయి.

## హెచ్‌పిసిఎల్ లాభం రూ.529 కోట్లు

**ముంబై, జనవరి 25:** ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు సంస్థ హెచ్‌పిసిఎల్ తాజాగా గురువారం తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదలచేసింది. ఈ క్రమంలో కంపెనీ తన ఇన్వెస్టర్లను పూర్తిగా నిరాశకు గురిచేసింది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ కంపెనీ. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలంలో కంపెనీ నికర లాభం రూ.529కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఇది సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.5,118 కోట్ల కంటే 89.6 శాతం తక్కువ కావడం విశేషం. దీంతో పెట్టుబడిదారులు కంపెనీ పనితీరుపై పూర్తి నిరాశను వ్యక్తం చేస్తున్నారు. అయితే గత యేడాది ఇదే కాలంలో కంపెనీ నికరలాభం రూ.172కోట్లతో పోలిస్తే ప్రస్తుతం 207 శాతం వృద్ధిని నమోదు చేసిందని వెల్లడైంది. 2024 త్రైమాసికంలో హెచ్‌పిసిఎల్ ఇండిపెండెంట్ మొత్తం ఆదాయం 15.5 శాతం పెరిగి రూ.1.02 లక్షల కోట్ల నుంచి రూ.1.18 లక్షలకోట్లకు చేరుకుంది. యేడా ప్రాతిపదికన ఆదాయ వృద్ధి 2శాతం పెరిగి రూ.1.16 లక్షల కోట్లకు చేరుకుంది. త్రైమాసికంలో నిర్వహణ ఆదాయం అంటే వడ్డీ పన్ను లకు ముందు ఆదాయాలు 73.7శాతం క్షీణించి రూ.8,217 కోట్ల నుంచి రూ.2,163కోట్లకు తగ్గింది.

# 3 లక్షల కోట్ల డాలర్ల క్లబ్‌లోకి మైక్రోసాఫ్ట్..

**వాషింగ్టన్, జనవరి 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు దాటింది. ప్రపంచంలో ఈ కీలక మైలురాయిని దాటిన రెండో కంపెనీ ఇది. కంపెనీ షేరు విలువ బుధవారం 1.3 శాతానికిపైగా పెరిగి 404 డాలర్లకు చేరడంతో ఈ రికార్డు నమోదైంది. ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ గతేడాది జూన్‌లో మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువ సాధించిన తొలి కంపెనీగా నిలిచింది. బుధవారం ఓ దశలో ఆపిల్‌ను దాటేసిన మైక్రోసాఫ్ట్, షేర్లు కుంగడంతో తిరిగి దిగొచ్చింది. 2023లో మైక్రోసాఫ్ట్ షేరు ధర 57శాతానికిపైగా పుంజుకుంది. ఆ జోరు ఈ యేడాది కూడా కొనసాగుతోంది. జనవరిలో ఇప్పటి వరకు ఏడు శాతానికిపైగా లాభపడింది. అదే సమయంలో నాస్‌డాక్ 100 సూచీ 4.6శాతం పెరిగింది. కృత్రిమ మేధపై మైక్రోసాఫ్ట్ పెట్టుబడులే స్టాక్ రాణించడానికి కారణమని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఓపెన్ ఏఐతో కలిసి ఇప్పటికే ఈ కంపెనీ కొత్త ఏఐ టూల్స్‌ను తీసుకొచ్చిన విషయం విదితమే. రానున్న రోజుల్లో మరిన్ని అత్యాధునిక ఏఐ ఆవిష్కరణలపైనా పరిశోధనలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కంపెనీ పనితీరుపై బలమైన విశ్వాసంతో ఉన్నారని నిపుణుల అంచనా. త్వరలో మైక్రోసాఫ్ట్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించనుంది.





# మూడు రెట్లు పెరిగిన పిఎన్‌బి నికరలాభం

**ముంబై, జనవరి 25:** పంజాబ్ నేషనల్ బ్యాంకు మూడోత్రైమాసికంలో మంచి లాభాలు ఆర్జించింది. మూడురెట్లు పెరిగి 2223 కోట్ల రూపాయలు ఆర్జించినట్లు బ్యాంకు ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో బ్యాంకు కేవలం 629 కోట్లు మాత్రమే ఆర్జిస్తే ఈఏడాది మూడురెట్లు పెరిగాయి. బ్యాంకు మొత్తం ఆదాయం 29,962 కోట్ల రూపాయలుగా ఉంది. అదేగత ఏడాది ఇదే కాలంలో 25,722 కోట్లరూపాయలకు చేరింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం కూడా 22,384 కోట్లనుంచి 27,289 కోట్ల రూపాయలకు పెరిగినట్లు బ్యాంకు స్టాక్ ఎక్స్చేంజిలకు నివేదిక ఇచ్చింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 6.24శాతంపెరిగి డిసెంబరు త్రైమాసికంలో మంచి పరిపుష్టినిసూచించాయి. అదే గత ఏడాది మూడో త్రైమాసికంలో 9.76 శాతంగా ఉంది. అలాగే నికర నిరర్థక ఆస్తులు లేదా రానిబాకీలు కూడా 3.30 శాతం నుంచి 0.96 శాతానికి దిగివచ్చాయని బ్యాంకు తెలిపింది. బ్యాంకు చేపట్టిన ఆర్థిక క్రమశిక్షణ, హేతుబద్ధీకరణ కార్యాచరణ మంచి ఫలితాల నిచ్చింది.





# రూ.500 కోట్లు విలువైన షేర్లు గిఫ్ట్ విప్రో!

**ముంబై, జనవరి 25:** విప్రో ప్రస్తుతం దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీల్లో ఒకటిగా ఉన్న సంస్థ ఇతర వ్యాపారాలను కూడా కొనసాగిస్తోంది. ఐటి కంపెనీ స్థాపించిన వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ తాజాగా సంచలననిర్ణయం తీసుకున్నారు. రూ.500 కోట్లు విలువైన షేర్లను బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఇది కంపెనీ మొత్తం ఈక్విటీ షేర్లలో దాదాపు 0.2 శాతం మాత్రమే. వీటిని తన ఇద్దరు కుమారులైన రిషద్, తారిఖ్‌లకు అందిస్తున్నట్లు స్టాక్ మార్కెట్లకు వెల్లడించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రేమ్‌జీ తన ఇద్దరు కుమారులకు ఒక్కొక్కరికి 51 లక్షల విప్రో ఈక్విటీ షేర్లను తాజా గిఫ్ట్ రూపంలో అందించినట్లు వెల్లడైంది. ప్రస్తుతం కుమారులు రిషద్ ప్రేమ్‌జీ విప్రోచైర్మన్‌గా కొనసాగుతుండగా, విప్రో ఎంటర్‌ప్రైజెస్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తారిఖ్‌ప్రేమ్‌జీ ఉన్నారు. తాజా బదిలీ తర్వాత అజీమ్‌ప్రేమ్‌జీకి కంపెనీలో 4.3శాతం, రిషద్ అండ్ తారిఖ్‌లకు 0.03శాతం చొప్పునవాటాలున్నాయి. గతవారం విప్రోకంపెనీ తన మూడోత్రైమాసిక ఆర్థికఫలితాలను వెలువరించింది. అంతర్జాతీయం గా కొనసాగుతున్న వ్యాపారమందగమనం నేపథ్యంలో కంపెనీ మార్కెట్లు ఊహించిన అంచనాలను అందుకోలేకపోతున్నాయి. ఈ క్రమంలో గురువారం స్టాక్ ధర ఎన్ఎస్ఇలో స్వల్ప నష్టంతో రూ.473.80 వద్ద ట్రేడింగ్ కొనసాగించింది.

# జెఎస్‌డబ్ల్యు నికరలాభం రూ.2450 కోట్లు

**న్యూఢిల్లీ,జనవరి 25:** ప్రైవేటు రంగంలోని ఉక్కుకర్మాగారం జెఎస్‌డబ్ల్యు నికర లాభాలు మూడో త్రైమాసికంలో ఐదురెట్లు పెరిగాయి. సజ్జన్ జిందాల్ ఆధ్వర్యంలోని కంపెనీ 417శాతం పెరిగి 2450 కోట్లు ఆర్జించినట్లు కంపెనీ ప్రకటించింది. మార్కెట్ నిపుణులు 2170.4 కోట్లకుపైగా రాబడుతుందన్న అంచనాలను అధిగమించి కంపెనీ లాభాలు నమోదుచేసింది. కార్యకలాపాల ద్వారా రాబడులు 7.2శాతం పెరిగి 41,940 కోట్లకు చేరాయి. అదే ప్రైవేటు నిపుణులు 42,774.5 కోట్ల వరకూ రావచ్చని అంచనా వేస్తే రమారమి సమీపంలోకి వచ్చాయి. నిర్వహణ లాభాలు 57.9శాతం పెరిగి 7180 కోట్లకు చేరాయి. వడ్డీ, తరుగుదల ఇతరత్రా తీసివేయక ముందు మార్జిన్ 550బేసిస్ పాయింట్లు పెరిగి 17.11శాతంకు చేరింది. గతఏడాది ఇదేకాలంలో 11.61శాతంగా ఉంది. నికరలాభం 4176శాతం పెరిగి 2450 కోట్లకు చేరింది.





కంపెనీ ఆర్థికఫలితాలు వెల్లడించడంతో బెంచ్‌మార్క్ బిఎస్‌సి షేర్లు జెఎస్‌డబ్ల్యు పరంగాచూసేనత 0.68శాతం పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.